


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 185

మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ సప్తమి మ.2.54, ఉత్తరాషాఢ రా.1.41, వర్జ్యం మ.10.12 నుంచి 11.45 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



- 941 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూలతలు
- బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల జోరు
- 223 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

వివరాలు-5లో

## స్వచ్ఛభారత్ కోసం ఆమె
# సేవలు అమోఘం

- పండ్ల విక్రేత మహిళను కలిసిన మోడీ
- మోహిని గౌడపై ప్రధాని ప్రశంసలు
- ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేస్తున్నారు
- సిరసి పర్యటనలో ప్రధాని మోడీ



6లో

ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తాజాగా ఓ వీధి వ్యాపారితో ముచ్చటించారు. కర్ణాటక లోని సిరసి పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడ స్థానికంగా పండ్లు విక్రయించుకునే మోహిని గౌడ అనే మహిళతో మాట్లాడారు. స్వచ్ఛభారత్ కోసం ఆమె చేస్తున్న పనిని కొనియాడారు. మోహిని స్వస్థలం ఉత్తర కన్నడ జిల్లా అంకోలాకు చెందిన హాలక్కి ప్రాంతం. అంకోలా బస్టాండ్‌లో ఆమె బుట్టలో పండ్లు విక్రయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అందరిలాగా కవర్లలో కాకుండా ఆకుల్లో పండ్లను అమ్ముతున్నారు. కొందరు ప్రయాణికులు పండ్లను కొని తిన్న తర్వాత ఆకులను అక్కడే పడేసి వెళ్లిపోవడం మోహిణి చాలాసార్లు గమనించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు
# అవినీతి పార్టీలు

**అవినీతిపరులను ఎన్డీఏ ప్రభుత్వం వదిలిపెట్టదు**

- యూపీఏ హయాంలో కుంభకోణాలు
- టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుపోయింది
- మూడోసారి ప్రధానిగా మోడీయే
- ట్రిబుల్ తలాఖ్, 370 ఆర్టికల్, అయోధ్య లాంటి సమస్యల పరిష్కారం
- బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణతో పాటు యావత్ దేశం సంకల్పించిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. తెలంగాణలోని కొత్తగూడెం మహబూబాబాద్‌లో పార్టీ నిర్వహించిన బహిరంగ సభలలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పాల్గొన్నారు.



6లో



## మోడీజీ.. మౌనమెందుకు?

- భాజపా-జేడీఎస్ పొత్తుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- కర్ణాటక ప్రచారంలో ప్రియాంక గాంధీ

జేడీఎస్ నేత, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెబుతున్న అసభ్యకర వీడియోల వ్యవహారం కర్ణాటక రాజకీయాల్లో దుమారం రేపుతోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో వెలుగుచూసిన ఈ ఘటనపై సొంత పార్టీనుంచే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్ ప్రభుత్వం స్తంభించింది



6లో

- ఆప్ ప్రభుత్వంపై మరో తీవ్ర విమర్శలు గుప్పించిన న్యాయస్థానం
- ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి 24 గంటలపాటు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య
- ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలకు ఇంకా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ చేరలేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆగ్రహం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బాబుకు ఓటు వేస్తే
# పథకాలు గోవిందా

- పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి
- పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?
- అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో ఎన్నికల ప్రచార సభలో సీఎం వైఎస్ జగన్

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన చోడవరం సిద్ధమేనా.



2లో

## ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీం కీలక ఆదేశాలు



6లో

- ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ
- అక్రమ తవ్వకాలు ఆపేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు
- తదుపరి విచారణ మే 10కి వాయిదా

ఇసుక తవ్వకాల అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఇసుక తవ్వకాలు జరుపుతున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## జగన్ కుట్రలో కళంకిత అధికారులూ
# భాగస్వామ్యం

- ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ఎందుకివ్వడం లేదు?
- పెన్షన్ డబ్బులు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పి ప్రాణాలు తీస్తారా?
- మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా?
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు

వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. కానీ వితండ వాదంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు.



2లో

## అంతా ఇంతే!




మోడీ మాటల మంటల మధ్య ఎండలు ఏపాటి

## వైసిపి నాయకులకు
# తెలిసింది రౌడీయిజమే

- అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం
- మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్

వైసిపి నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారం మాత్రమే, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చుక్కపల్లి వారిపాలెం, పెదపాలెం, శ్రీ ఎంగారవపురం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమానికి ముందు తాడిబోయినవారిపాలెంలో శ్రీకృష్ణ మందిరం, గంగమ్మతల్లి ఆలయాలను సందర్శించారు.



6లో

## వ్యక్తుల ప్రయోజనాల కోసం మా దగ్గరకి వస్తారా?



**సందేశ్ ఖాలీ కేసులో దీదీ ప్రభుత్వానికి సుప్రీం మందలింపు**

సందేశ్ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది.

వివరాలు-6లో

## కెసిఆర్ వ్యాఖ్యలు విడ్డూరం

- అధికార ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధం
- ఏపీలో జగన్ గెలుస్తున్నాడని, కూటమి ఓడుతుందని కేసీఆర్ మాటలు
- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి కీలక వ్యాఖ్యలు
- ఏపీలో ప్రశ్నించే గొంతుకగా షర్మిల : రేవంత్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల వేడి పీక్స్ కు చేరుకుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు మాటల తూటాలను ఎక్కు పెడుతూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. ఇక ఇదే సమయంలో జగన్ గెలుస్తున్నాడు అని, కూటమి ఓటమి పాలవుతుందని పదే పదే టార్గెట్ చేస్తున్నారు.



6లో



# పెన్షన్ పంపిణీలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసే అవకాశమున్నా పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే బ్యాంకుల్లో పెన్షన్‌ను జమ వేస్తామనడం దుర్మార్గమని, జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధీ చేకూరేందుకే సీఎస్ జవహార్ రెడ్డి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు. నాలుగు ఎన్డీఏ ప్రచారా వాహనాలు ధ్వంసం, రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరు దళిత నాయకులు, ఒక బీసీ నాయకుడిపై వైసీపీ నాయకుల దాడిపై కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, దేవినేని ఉమా పాల్గొన్నారు. పెన్షన్‌దారుల ప్రాణాలు తీయడానికి సీఎస్ జవహార్ రెడ్డి కుట్ర పన్నారు. దుర్మార్గపు ప్రభుత్వం వల్ల పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు వృద్ధుల జీవితాలు పడ్డాయి. 65 లక్షల పెన్షన్‌దారులకు 49 లక్షల మందికి బ్యాంకుల్లో పెన్షన్ జమ వేస్తామనడం దుర్మార్గం. ఎంతమంది ప్రాణాలు పోయినా మేము పట్టిన పట్టును వీడము అన్నట్లు పెన్షన్‌లు ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేయాలని మేము ఎన్నిసార్లు కోరినా జగన్ రెడ్డికి రాజకీయ, ఎన్నికల లబ్ధీ చేకూర్చాలనే దుర్మార్గపు ఆలోచనతో సీఎస్ జవహార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు.పోలింగ్ తేది సమీపిస్తున్నా కూడా ఇంకా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి రావాలని ఇద్దరు దళిత యువకులను చావగొట్టి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్ళి చిత్రహింసలు పెట్టారు.

# బాబుకు ఓటు వేస్తే పథకాలు గోవిందా

● పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి ● బాబుకు ఓటు...మీ కుటుంబాలకు చేటు
● పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ? ● అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో ఎన్నికల ప్రచార సభలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన చోడవరం సిద్ధమేనా. ఇంతటి మండుటెండలో కూడా ఇంతటి అభిమానంతో ఈ సభకు వచ్చి ఆత్మీయతలను పంచిపెడుతున్న నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, నా ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి**

కేవలం మరో రెండు వారాల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. ఈ జరగబోతున్న ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. మనం వేసే ఓటుతో రాబోయే 5 ఏళ్లలో మీ ఇంటింటి అభివృద్ధిని, పేద కుటుంబాల భవిష్యత్తును, పేదల తలరాతలను నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అని ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**బాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే**

ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవటమే.

ఇదీ చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం. ఇదే మళ్లీ మోసం చేసేందుకు సాధ్యం కాని హామీలతో ఇప్పుడు చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా చెబుతున్న సత్యం. ఈ విషయం ప్రతి ఒక్కరూ కూడా గుర్తెరగమని కోరుతున్నాను. బాబును నమ్మటం అంటే కొండచిలువ నోట్లో తలకాయపెట్టినట్లే అన్నట్టుగా ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?**

మరి మన చోడవరంలో మీరంతా మీ ఇంటింటి భవిష్యత్తును రక్షించుకునేందుకు, ఆ పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?..

పేదలకు జై కొడుతున్న ఓ అవ్వ, ఓ అక్క, ఓ అన్నా.. మీరంతా చెప్పాలి.. ఓ బిందెడు పన్నీరు తీసుకెళ్లి బూడిదలో పోస్తే ఏమవుతుంది? ఆ బిందెడు పన్నీరు కాస్తా గోవిందా గోవింద.. ఈరోజు మనం మాట్లాడుకోబోయే విషయం కూడా ఆ గోవిందా గోవింద గురించే. ఈ తిరుపతిలో ఏడుకొండలుపై ఉన్న స్వామికి చెప్పే గోవింద నామం కాదు ఈ గోవిందా గోవింద ఏంటో తెలుసా? మన చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు ఏమవుతాయో, గతంలో ప్రజలు ఎలా చెడిపోయారో, ఆయన మోసానికి ప్రజల బతుకులు ఎలా అతలాకుతలం అయ్యాయో చెప్పే గోవిందా గోవింద. మరి చంద్రబాబు ఈ రాష్ట్ర ప్రజల్ని నమ్మించి ఏమేమి గోవిందా గోవింద చేశాడో చూద్దామా? ఒకసారి గుర్తుకు తెచ్చుకుందామా? సిద్ధమేనా? ఇది గుర్తుందా? అక్కా, అన్నా ఇది గుర్తుందా? (పాంప్లెట్ చూపిస్తూ) 2014లో ముఖ్యమైన హామీలంటూ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు తాను స్వయానా సంతకం పెట్టి ఇప్పటి కూటమిలో ఉన్న ఈ ముగ్గురు వ్యక్తులతో వాళ్ల ఫొటోలు పెట్టి ఇదే చంద్రబాబు, ఇదే దత్తపుత్రుడు, ఇదే మోడీగారి ఫొటోతో తాను స్వయంగా సంతకం పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన ఈ పాంప్లెట్ మీ అందరికీ గుర్తుందా? చంద్రబాబు సంతకం కనిపిస్తోందా?

**చంద్రబాబును నమ్మి ఓటేస్తే**

ఇది 2014 ఎన్నికలకు ముందు జాబు రావాలంటే బాబు రావాలన్నాడు. ఇంటికో ఉద్యోగం అన్నాడు. ఈ చంద్రబాబు వచ్చే దాకా.. ఎన్నికలు వచ్చేదాకా... ఎన్నికలు అయిపోయేదాకా ఈ చంద్రబాబు అన్న మాటలేమిటి? జాబు రావాలంటే బాబు రావాలి. ఒకవేళ జాబు ఇవ్వకపోతే ఏమన్నాడు. ఇంటింటికీ రూ. 2వేల నిరుద్యోగభృతి అన్నాడా లేదా? మరి 5 ఏళ్లు, ప్రతి ఇంటికీ నెలనెలా రూ.2 వేలు అంటే 60 నెలల్లో రూ.1.20 లక్షలు ఏమైంది? నమ్మిన ఆ పిల్లలు, ఓటేసిన ఆ తల్లిదండ్రులూ ఏమైంది? చంద్రబాబును నమ్మి ఓటేశారు ఏమైంది? గోవిందా గోవింద. ముఖ్యమైన హామీలంటూ ఇంకా ముందుకు పోదామా ఆయన ఏం చెప్పాడో? రూ. 87,612 కోట్లు రైతు రుణాల మాఫీ అని కూడా మొదటి సంతకంతోనే మాఫీ అన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం రావాలి అంటే బాబు రావాలి అన్నాడు. నా రైతన్నలు 2014లో ఈ మాటలు నమ్మి చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించారు. ఏమైంది అక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా గోవింద. ఇంకా ముందుకు పోదామా.. ముఖ్యమైన హామీలంటూ రూ. 14,205 కోట్లు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు చంద్రబాబు నాయుడుని నమ్మారు. అప్పట్లో ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? గోవిందా గోవింద. అప్పటి దాకా ఇస్తున్న సున్నా వడ్డీ కూడా గోవిందా గోవింద. మళ్లీ ముందుకు పోదామా.. ఇంకా ముఖ్యమైన హామీలు. ఇదే చంద్రబాబు ముఖ్యమైన హామీలు గుర్తున్నాయా అన్నా. ఇంకా ఏం రాశాడో తెలుసా? ఆడబిడ్డ పుడితే మీ బ్యాంకు అకౌంట్లలో రూ. 25 వేలు డిపాజిట్ చేస్తామన్నాడు ఎన్నికలకు ముందు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు వాళ్ల కుటుంబాలన్నీ చంద్రబాబును నమ్మారు. ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? ఒక్క రూపాయి అయినా మీ బ్యాంకు అకౌంట్లలో వేశాడా? మరి ఏమైంది? అన్నా, తమ్ముడూ ఏమైంది? గోవిందా.. గోవింద. మహాలక్ష్మి పథకం కింద దేవతల పేరు పెట్టి కూడా మోసం చేసిన వ్యక్తి ఈ చంద్రబాబు ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు2014లో ముఖ్యమైన హామీలంటూ ఇచ్చిన ఇంకొక హామీ. ప్రతి పేదవాడికీ 3 సెంట్ల స్థలం. కట్టుకునేందుకు పక్కా ఇళ్లు అన్నాడు. నా అక్కచెల్లెమ్మలు, కుటుంబాలు ఈ మాట నమ్మారు. నమ్మి 2014 ఎన్నికల్లో ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారికి ఓటు వేస్తే ఏమైందక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా.. గోవింద. కనీసం ఏ పేదవాడికైనా ఒక్కటంటే ఒక్క సెంటు స్థలమైనాగానీ కట్టుకునేందుకు ఇంటికి ఇచ్చాడా? అని అడుగుతున్నాను. హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సింది బాబు వచ్చాక ఏమైంది? ఓటుకు కోట్లు కేసులో అడ్డగోలుగా దొరికిపోయి మన ఉమ్మడి రాజధాని గోవిందా.. గోవింద. బాబును నమ్మి ఓటు వేసినందుకు ఢిల్లీతో రాజీపడి ప్రత్యేక హోదాను ఏం చేశాడు. దాన్నీ గోవిందా.. గోవింద. గోవిందా.. గోవింద. పైగా ప్రత్యేక హోదా ఏమైనా సంజీవినియా అని చెప్పి బరితెగించి కూడా మాట్లాడాడు ఈ పెద్దమనిషి. ప్రత్యేక ప్యాకేజీ గోవిందా. విభజన హామీలూ గోవిందా. సింగపూర్ కు మించిన రాజధాని అన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. పక్కనే అన్ని హంగులతో కనిపిస్తున్న వైజాగ్ ను వదిలేశాడు. సింగపూర్ కు మించి రాజధాని అన్న ఈ వ్యక్తి మన విశాఖపట్నం అన్ని హంగులతో కనిపిస్తున్నా వదిలేశాడు. పోనీ ఆ గ్రాఫిక్స్ రాజధాని ఏమైంది అంటే అదికూడా గోవిందా.. గోవింద.

**బాబును నమ్మితే కొండ చిలువ నోట్లో తలపెట్టినట్టే.**

ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ అన్నాడు. మరి మీ చోడవరంలో ఏమైనా కనిపిస్తోందా అని అడుగుతున్నాను. అది కూడా గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని అడుగుతున్నాను. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నాను. మరి 2014లో ముఖ్యమైన హామీలంటూ మీ ప్రతి ఇంటికీ ఈయన సంతకం పెట్టి, వీళ్ల ముగ్గురి ఫొటోలతో ప్రతి ఇంటికీ పంపించిన చంద్రబాబు ఇందులో చెప్పినవి ఒక్కటంటే ఒక్క హామీ అయినా నెరవేర్చాడా? మరి ఈ పెద్దమనిషిని నమ్మవచ్చా అని అడుగుతున్నాను. నమ్మవచ్చా అన్నా, తమ్ముడూ, అమ్మా.. నమ్మవచ్చా?

సూపర్ సిక్స్ అంటున్నాడు నమ్మవచ్చా? సూపర్ సెవెన్ అంటున్నాడు నమ్మవచ్చా? ఇంటింటికీ కేజీ బంగారం అంటున్నాడు, బెంజ్ కారు అంటున్నాడు నమ్మవచ్చా? నమ్మితే ఏమవుతుంది? కొండచిలువ నోట్లో తలకాయ పెట్టినట్టే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోండి.

***బాబు అధికారంలోకి వస్తే పథకాలు గోవిందా.. వర్షాలు గోవిందా***

బాబు అధికారంలోకి వస్తే వర్షాలు గోవిందా. బాబు కుర్చీ ఎక్కితే రిజర్వాయర్లలో నీళ్లు గోవిందా. బాబు మాటలు నమ్మితే అంతే గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ అందరితో ఆలోచించండి అని మరొక్కమారు కోరుతున్నాను. మరో ముఖ్యమైన విషయం మీ అందరి దృష్టికీ తీసుకొస్తున్నాను. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశానంటాడు. ఆయన 3 సార్లు సీఎంగా చేశాను అని కూడా చెబుతాడు. మరి ఈ పెద్దమనిషి చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా కూడా ఆయన చేసిన మంచి ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను. ఆయన చేసిన స్కీము ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను.

***దోచుకుని.. పంచుకునే దుష్ట చతుష్టయం***

మరి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఈ వ్యక్తి, ఏ పేదవాడికీ ఏ మంచీ చేయని ఈ వ్యక్తి. తన హయాంలో తాను చేసిందేమిటి అంటే జన్మభూమి కమిటీలతో మొదలు పెడితే చంద్రబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత, ఓ రామోజీ ఈనాడుకు ఇంత, ఆంధ్రజ్యోతికి, టీవీ5కి ఇంత అని వీళ్లంతా కలిసి రాష్ట్రాన్ని దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడం.. ఇదీ చంద్రబాబు గారు తన 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 3 సార్లు సీఎంగా ఉంటూ తాను చేసిన పని ఇదీ. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నా. చంద్రబాబు దగ్గర అలా దోచుకున్న సొమ్ము చాలా ఉంది. అక్కా, అన్నా, తమ్ముడూ నేను చెప్పేది బాగా వినండి.

***చంద్రబాబు దోచుకున్న డబ్బు ఇస్తే వద్దనొద్దు***

మీ బిడ్డ ఈరోజు బటన్ నొక్కితే రూ. 2.70 లక్షల కోట్లు, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా నేరుగా వెళ్లిపోతోంది. కానీ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఆయన చేసిందేమిటి అంటే అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డబ్బు ఇవ్వలేదు. ఆ డబ్బంతా ఆయన దోచుకుని పంచుకున్నారు. ఆ దోచుకుని పంచుకున్న డబ్బుల్లో చాలా డబ్బులు చంద్రబాబు దగ్గర ఉన్నాయి. కాబట్టి ఈసారి ఎన్నికలు వచ్చే సరికే ఏం చేస్తాడు? ఆ డబ్బులోంచి మీలో ప్రతి ఒక్కరికీ ఓటుకు రూ. 2వేలు అంటాడు. ఓటుకు రూ. 3 వేలు అంటాడు. కొన్ని కొన్ని చోట్ల ఓటుకు రూ. 4 వేలు, రూ. 5 వేలు అంటాడు. ఇక్కడే మీ అందరికీ చెబుతున్నాను. చంద్రబాబు డబ్బు ఇస్తే వద్దు అనొద్దండి. డబ్బు తీసుకోండి. ఎందుకంటే ఆ డబ్బు మనదే. మనల్ని దోచేసిన డబ్బే అదంతా. కాబట్టి వద్దు అనకండి. ఆ డబ్బు తీసుకోండి. కానీ తీసుకున్న తర్వాత ఓటు వేసే ముందు



మాత్రం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. ఎవరి వల్ల మనకు మంచి జరిగింది అన్నది ప్రతి ఒక్కరూ కూడా ఆలోచన చేయండి. ఎవరు అధికారంలో ఉంటే మనకు మంచి జరుగుతుంది? కొనసాగుతుంది అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ కూర్చొని, ఆలోచన చేసి నిర్ణయం తీసుకుని ఆ తర్వతనే ఓటు వేయండి అని కోరుతున్నాను.

మీ జగన్ అధికారంలో ఉంటేనే మళ్లీ ఓ పెంచిన అమ్మ ఒడి, మళ్లీ ఓ చేయూత, మళ్లీ ఓ సున్నా వడ్డీ, మళ్లీ ఇళ్ల స్థలాలు, మళ్లీ ఇల్లు కట్టించే కార్యక్రమం. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఓ కావు నేస్తం, ఓ ఈబీసీ నేస్తం, మళ్లీ ఓ వాహనమిత్ర, మళ్లీ ఓ నేతన్న నేస్తం, మళ్లీ ఓ మత్స్యకార భరోసా, మళ్లీ ఓ తోడు, చేదోడు, లా నేస్తం.. ఈ పథకాలన్నీ రావాలి అంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే పూర్తి ఫీజులతో విద్యాదీవెన, వసతి దీవెన, నా అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ ఓ కళ్యాణమస్తు, షాదీ తోఫా, రైతన్నలకు మంచి జరుగుతుంది. రైతన్నలకు సున్నా వడ్డీకే పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఏ సీజన్ లో నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోగానే పంట నష్టపరిహారం చెల్లించే ఇన్ పుట్ సబ్సిడీ, రైతన్నలకు పెంచిన పెట్టుబడి సాయంగా రైతు భరోసా. చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న ఆర్బీకే వ్యవస్థలు. ఇవన్నీ జరగాలంటే, కొనసాగాలంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయి. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఒక విస్తరించిన ఆరోగ్యశ్రీ, ఓ ఆరోగ్య ఆసరా, గ్రామంలోనే విలేజ్ క్లినిక్, గ్రామానికే ఫ్యామిలీ డాక్టర్, ఇంటింటికీ ఆరోగ్య సురక్ష.. ఇవన్నీ కూడా మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని అడుగుతున్నాను. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఇంటికే వచ్చే రూ. 3 వేల పెన్షన్, మళ్లీ పెంచనున్న పెన్షన్, ఇంటి ముంగిటకే రేషన్, పౌర సేవలన్నీ, పథకాలన్నీ ఇంటికే వచ్చే కార్యక్రమం మళ్లీ మీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఇవన్నీ కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా నేను చెప్పిన ప్రతి స్కీమూ, పథకం కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా జరుగుతున్నాయి. ఏ నెలలో ఏ పథకం మీకు వస్తుందన్నది కూడా సంవత్సరం ముందే క్యాలెండర్ ఇచ్చి మరీ ఆ నెల తప్పకుండా ఆ పథకాలన్నీ మీ ఇంటికే, మీ చేతికే, మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. ఏకంగా రూ. 2.70 లక్షల కోట్లు ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నా అక్కచెల్లెమ్మల ఇంటికే ఈరోజు ఈ పథకాలన్నీ వస్తున్నాయంటే ఆలోచన చేయమని అడుగుతున్నాను. గతానికి భిన్నంగా జరుగుతున్న ఈ పాలనను ప్రతి ఒక్కరూ గమనించమని కోరుతున్నాను. మరి మీరంతా కూడా సిద్ధమేనా? అని అడుగుతున్నాను.


***పేదవాడి భవిష్యత్తు మారాలంటే ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించండి***

వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, అవి ఇంటికే రావాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా, మన పిల్లలు, మన బడులు బాగుపడాలన్నా, మనవ్యవసాయం, మన హాస్పిటల్లు మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగాలంటే రెండు బటన్లు ఫ్యాను మీద నొక్కాలి. 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు.



# జగన్ కుట్రలో కళంకిత అధికారులూ భాగస్వామ్యం

● ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ఎందుకివ్వడం లేదు? ● పెన్షన్ డబ్బులు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పి ప్రాణాలు తీస్తారా.? ● మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.? ● ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ● 33 మంది వృద్ధుల మరణాలకు సీఎం జగన్ దే బాధ్యత..వారి ఉసురు ఊరికే పోదు
● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



కోడుమూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నారని, వీళ్లందరితో పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చన్నారు. కర్నూలు జిల్లా, గూడూరులో సోమవారం క్యాంప్ సైట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సీఎంగా జగన్మోహన్ రెడ్డి తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనంతో ఉండాల్సిన సీఎం శవ రాజకీయాలు చేస్తున్నారు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాలి. కానీ స్వార్థ ప్రయోజనాల ఇవ్వడం కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. కానీ వితండ వాదంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. మార్చి 29న వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బుల విడుదల చేయకపోయినా పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయనివ్వలేదని, వృద్ధులను పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. కావాలనే వృద్ధులను వైసీపీ నేతలు ఎండల్లో తిప్పించారు. ఈ రకంగా కుట్రలు, కుతంత్రాలు చేసి 33 మందిని బలితీసుకున్నారు. ఈ హత్యల వివరాలు కూడా వాళ్లే చెప్పారు. ఈ 33 మరణాలు ప్రభుత్వ హత్యలే. వారి ఉసురు ఊరికే పోదు. ఇంటి వద్దే పెన్షన్ అందించాలని సీఎస్ ను కోరితే పట్టించుకోలేదన్నారు.

**జగన్ చేసే కుట్రలో అధికారులూ భాగమయ్యారు**

జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలను ఆయన మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. 33 మంది మరణాల్లో అధికారులు కూడా భాగమయ్యారు. నెల క్రితం నాటి కుట్రలకు ఇప్పుడు మళ్లీ తెరలేపారు. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ కింద పని చేయాలి. పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి విజ్ఞప్తి చేశాం. గత ఘటనలు పునరావృతం కాకుండా పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ కూడా చెప్పింది. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ చెప్పినా వినకుండా ఇవ్వడం కుదరదు. ఇళ్లు తెలీవని మొండికేస్తున్నారు. మొన్నటి దాకా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతా వివరాలు లేవని, ఇప్పుడు బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని చెప్తున్నారు. అప్పుడు లేని అకౌంట్లు ఇప్పుడు ఎలా వచ్చాయి.? ఆధార్ లింక్ ఉన్న లబ్ధిదారులకు అకౌంట్లో, మిగతా వారికి ఇంటి వద్ద ఇస్తామన్నారు. 65,49,000 వేల మంది లబ్ధిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరియాయన్నారు. మిగిలిన వారికి ఇంటికి వెళ్లి ఇస్తామన్నారు. మరి వీళ్ల ఇంటి సమాచారం ఎలా దొరికింది.? రాత్రికిరాత్ర కనుక్కొన్నారా.? 25 లక్షల మంది అనారోగ్యంతో ఉన్నారు. బ్యాంకుల వద్దకు రాలేరు అందుకే నేరుగా ఇస్తామని చెప్తున్నారు. అంతమంది అనారోగ్యంతో ఉన్నారని మీకు ఎలా తెలిసింది. ఎప్పుడు తెలుసుకున్నారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవు అన్నారు. వీరికి అకౌంట్లు లేవు అన్న సంగతి మీకు ఎలా తెలుసు.? భోగస్ రిపోర్టులతో కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

**మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.?**

వృద్ధులకు అకౌంట్లో వేస్తే డబ్బులు పడ్డాయని వారికి ఎలా తెలుస్తుంది...ఎవరు చెప్తారు..వారి వద్ద సెల్ ఫోన్లు ఉంటాయా.? మొన్న సచివాలయాల చుట్టూ తిప్పారు...ఇప్పుడు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పుతారా.? బ్యాంకుకు వెళ్లాలంటే కనీసం 5 కి.మీ వెళ్లి తెచ్చుకోవాలి. బ్యాంకు సిబ్బంది లేకుంటే పడిగాపులుకాయాలి. 46 డిగ్రీల ఎండలు కాస్తున్నాయి. మంచినీళ్లు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ సమయంలో పండుటాకులను మండుటెండల్లో బ్యాంకుల చుట్టు తిప్పడం సమంజసమా.? స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడానికి బీఎల్వోలను వినియోగించుకుంటే ఎన్నికల నాటికి స్లిప్పులు ఇవ్వడం కూడా సులభతరం అవుతుంది. 13వ తేదీ జరిగే ఎన్నికలకు 1వ తేదీ నుండే స్లిప్పులు ఇస్తారా.? జీతాల రూపంలో ప్రజల డబ్బులు తినే అధికారులు ఒక వ్యక్తి, పార్టీ ప్రయోజనం కోసం పనిచేయడం కూడదు. టెయింటెడ్ అధికారులు ప్రజాస్వామ్యానికే పెద్ద ప్రమాదం. ఇంత అసమర్థతతో ఉన్న మీరు ప్రశాంతంగా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు.? ఓటర్లకు ఏం రక్షణ కల్పిస్తారు? పెన్షన్ల విషయంలో ఎవ్వరికి ఏది జరిగినా....చనిపోయినా ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుంది. పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయడం చేతకాకపోతే విధుల నుండి తప్పుకుంటే చేతనైన వాళ్లు పంపిణీ చేస్తారు. సీఎస్ కార్యాలయం ముందు ప్రతిపక్షాలు ఎప్పుడైనా ధర్నాలు చేసిన పరిస్థితి ఉందా.? ఎన్నిసార్లు డిమాండ్ చేయించుకుంటారు?

**వృద్ధుల మరణాలకు జగనే బాధ్యత వహించాలి**

పెన్షన్ల పంపిణీ ఆలస్యానికి జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శశిభూషన్ బాధ్యత వహించాలి. అధికార యంత్రాంగం కూడా కోడ్ తర్వాత సీఎం కింద పని చేయడానికి వీల్లేదు. మొన్న జగన్ మేనిఫెస్టో విడుదల చేసిన రోజు కూడా ఓ అంశంలో కరెక్టేనా ధనుంజయ్ అని అడిగారు. ధనంజయ్ రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లోఏం పని.? ఒకసారి ఎలక్షన్ కోడ్ వచ్చాక సీఎస్, కలెక్టర్ సీఎం ఆదేశాలను పరిగణలోకి తీసుకోకూడదు...అలా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే. గత నెల ఎంతమందికి పెన్షన్ ఇచ్చారో చెప్పకుండా ఎంతమంది చనిపోయారో క్లారిటీగా చెప్పారు. ఇంటింటికి పెన్షన్ ఇవ్వండని మేము అడిగాం...ఎన్నికల కమిషన్ అదే చెప్పింది. కుదరదు అని సీఎస్ ఎలా చెప్తాడు.? క్షేత్రస్థాయిలో ఊర్లో ఉండే వ్యక్తే...ఊర్లో వారికి పెన్షన్ ఇవ్వొచ్చు. తెల్లవారుజామునే పోటీ పడి పెన్షన్ ఇచ్చామని చెప్పిన మీరు ఇప్పుడెందుకు ఇవ్వరు.?

## ప్రజల కోసం సైనికుడిలా పనిచేస్తా



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజల కోసం తాను సైనికుడిలా పనిచేస్తానని, పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి అన్నారు. సుజనా సమక్షంలో విజయవాడ పశ్చిమ సీనియర్ కాంగ్రెస్ నేత పోతిన బేసు కంఠేశ్వరుడు పెద్ద సంఖ్యలో అనుచరులతో బీజేపీలో చేరారు. పశ్చిమలో ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న నగరాలు బీజేపీలో చేరి దేశ భవిష్యత్తు కోసం కలిసి రావడం శుభ పరిణామమని అన్నారు. పాల ఫ్యాక్టరీ కోసం స్థలం ఇచ్చిన మరుపిల్ల చిట్టి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తానని హర్ష ధ్వానాలు మధ్య సుజనా ప్రకటించారు. జగన్ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని ఇపుడు కళ్ళు తెరచిన వారు వైసీపీని సాగనంపేందుకు నిర్ణయానికి వచ్చారని, పశ్చిమలో భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు సైనికుడిలా పనిచేస్తానని సుజనా స్పష్టం చేశారు. బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షత వహించిన ఈ సభలో బేసు కంటేశ్వరుడు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచేందుకు విజన్ ఉన్న సుజనా చౌదరిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామన్నారు. ఆదర్శమైన రాజకీయాలు చేసే సుజానాని గెలిపించుకోవాలని నాగుల మీరా కోరారు. జన సేన కన్వీనర్ బా డిత శంకర్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఉత్తమ భండారీ, పైలా సోమినాయుడు, పోతిన వెంకటేశ్వర రావు. దాడి రత్నాకర్ తదితరులు కూడా ప్రసంగించారు.

## పేదల ప్రభుత్వానికి అండగా నిలవండి



సారవకోట, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న ఎన్నికలు పేదవారికి, పెత్తందారులకు మధ్యన జరుగుతున్న ఎన్నికలని, పేదలంతా పక్షాన నిలబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి, మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. సోమవారం సారవకోట మండలంలోని బైదలావురం, బద్రి, లక్ష్మీపురం (బుడితి) పంచాయతీల్లో మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ను మళ్లీ గెలిపించాలని, ఇలాంటి సమర్థవంతమైన ముఖ్యమంత్రిని ప్రజలందరూ కాపాడుకోవాలని ఆయన పిలువునిచ్చారు. రాష్ట్రంలో స్వర్ణ యుగం లాంటి సంక్షేమ అభివృద్ధి పాలనను అందించిన ముఖ్యమంత్రిని ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ గెలిపించుకోవాలని ఆయన పిలువునిచ్చారు. అలాగే యువ నాయకులు ధర్మాన రామలింగం నాయుడు కూడా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టినప్పుడు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇంటింటా కుంకుమ తిలకాలు ఘన స్వాగతం పలికారు. అలాగే ఉపాధి హామీల వద్దకు వెళ్లి ప్రచారం చేపట్టగా ఉపాధి కూలీలు దాసన్నకు జేజేలు పలికారు. మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని.. చేయి ఎత్తి జై కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్ పిఏసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ ఎంపీపీ గుణువురం రామారావు, పల్లి కృష్ణయ్య, బాడాన క్రిష్ణారావు, నిక్కు రాజశేఖర్ మాస్టారు సర్పంచులు ఎంపీటీసీలు అరియాపల్లి రాము, చెంచెల సింహాచలం, వెలమల సింహాచలం రావాడ భాస్కరరావు స్థానిక సర్పంచ్ మజ్జి అప్పన్న, మెండ బాలచందర్ నాయుడు, గద్దిబోయిన గోవిందరావు, మెండ సుందరరావు, కొండాల బాబురావు, మెండ సూర్యనారాయణ, కత్తరి మోహన్ దాస్, మెండ రామకృష్ణ, పోలాకి కేశవరావు, పారశెల్లి తేజేశ్వరరావు, పోన్నాన ప్రసాద్, కోరుకొండ శంకర్రావు, రాజు డాక్టర్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూములు కొట్టేసేందుకు కుట్రలు



ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై మరోసారి టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ సర్కార్ తీసుకొచ్చిన భూ హక్కు చట్టంపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల భూములు కొట్టేసేందుకు భూ హక్కు చట్టం పేరుతో జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా టైటిల్ పేరిట సర్కార్ వంచన చేస్తోందని విమర్శించారు. హక్కులను హరించడమే కాకుండా న్యాయం కోరే అవకాశం ఉండదన్నారు. ప్రజల వ్యక్తిగత ఆస్తులపై మీ పెత్తనం ఏంటి? అంటూ టీడీపీ నేత మండిపడ్డారు. భూభక్ష పథకంతో వైఎస్ జగన్.. సామాన్యుడిని సర్వం దోచేస్తాడంటూ దేవినేని ఉమా ట్వీట్ చేశారు.

## జనసేన పార్టీ స్థాపించిన తర్వాతే పవన్ ఆస్తులు బాగా కొనుగోలు చేశారు



విజయవాడ పశ్చిమ టికెట్ దక్కకపోవడంతో జనసేన పార్టీకి గుడ్ బై చెప్పి వైసీపీలో చేరిన పోతిన వెంకట మహేశ్ మరోసారి పవన్ కల్యాణ్ పై ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ ఎన్నికల అఫిడవిట్ నిండా పచ్చి అబద్ధాలు, మోసాల చిట్టా ఇచ్చారని అన్నారు.

2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాతే పవన్ కల్యాణ్ ఆస్తులు బాగా కొనుగోలు చేశారని, ఆయనకు సినిమా రంగం కంటే రాజకీయ రంగమే బాగా కలిసొచ్చినట్టుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత బాగా లాభాలు వచ్చాయని, చంద్రబాబు ఇచ్చిన ప్యాకేజితో ఆస్తులు కొనుగోలు చేసినట్టు స్పష్టమవుతోందని పోతిన మహేశ్ వివరించారు. పవన్ కల్యాణ్ నటించిన గత 4 చిత్రాల్లో రెండు ఫెయిల్ అయ్యాయని, రెండు యావరేజిగా ఆడాయని తెలిపారు. అఫిడవిట్ లో ఆస్తుల విలువ రూ. 90 కోట్లు అని చూపించారని, కానీ మార్కెట్ రేటును ఎక్కడా చూపించలేదని ఆరోపించారు. అసలు రేటుకు ఒక లక్ష, రెండు లక్షలు కలిపి చూపించారని... మార్కెట్ రేటు ప్రకారం ఆ ఆస్తుల విలువ రూ. 400 కోట్ల నుంచి రూ. 450 కోట్ల వరకు ఉంటుందని అన్నారు. ఆయన విద్యార్హత టెన్త్ క్లాస్ అనేది కూడా వివాదాస్పదమేనని పోతిన మహేశ్ వెల్లడించారు. ఓ ఆస్తి విషయంలో గిఫ్ట్ ఫ్రమ్ మదర్ అని రాశారని, మరి వారి తల్లి గారు ఇచ్చారా, లేక దత్తత తల్లి ఇచ్చారా అనేది స్పష్టత లేదని తెలిపారు. వారి తల్లి గారికి పెన్షన్ చాలా తక్కువ వస్తుంది... గతంలో జనసేన పార్టీకి ఆమె రూ. 4 లక్షలు ఇచ్చినప్పుడు పెద్ద ఎత్తున చెప్పుకున్నారు. ఇప్పుడు రూ. 4 కోట్ల ఆస్తిని అది కూడా మంగళగిరిలో కొన్నారట... దీనిపై కూడా ఆయన స్పష్టత ఇవ్వాలి. ఆయన ఆదాయం రూ. 114 కోట్లు, కట్టిన పన్ను రూ. 67 కోట్లు, ఇచ్చిన విరాళాలు రూ. 20 కోట్లు పోతే... మిగిలిన రూ. 20 కోట్లతో రూ. 90 కోట్ల విలువైన ఆస్తులు ఎలా కొన్నారో చెప్పాలి. సినిమాలకు తీసుకున్న అడ్వాన్స్ లను కూడా అప్పులుగా చూపించిన అపర మేధావి ఆయన. ఆయన ఆర్థిక మోసాలకు పాల్పడినట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోంది. అందుకే అఫిడవిట్ మొత్తాన్ని ఒకసారి ఆదాయ పన్ను అధికారులు తనిఖీ చేయాలి. తేడా వస్తే శిక్ష కూడా వేయాలి అని పోతిన మహేశ్ వ్యాఖ్యానించారు.

# వైసీపీ మేనిఫెస్టో చిత్తు కాగితం


● జగన్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారు ● కూటమితోనే అభివృద్ధి ● పశ్చిమ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అమరావతిని అణగదొక్కి ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైసీపీకి ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం 38 డివిజన్ లో సుజనా ప్రచారం చేశారు. 38వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పితాని పద్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నాళం ఠాకూర్ తో కలిసి వున్నమిఘాట్ , విద్యాధరపురం, కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంభాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సుజనా పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎన్నికల్లో వైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పాలని సుజనా పిలుపునిచ్చారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా వైసీపీ కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ మేనిఫెస్టో ఒక చిత్తు కాగితం అని సుజనా అభివర్ణించారు. యువతకు ఉద్యోగాలు లేవు పట్టుమని పది పరిశ్రమలు రాలేదు కల్తీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామని హజ్ హౌస్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధికి సహకరిస్తామని వివరించారు ఎన్డీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కూటమితోనే అభివృద్ధి మరింత సాధ్యమన్నారు.



# వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లింది

● ఐదేళ్లు సచివాలయానికి వెళ్లని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా? ● రాష్ట్రంలో జగన్ ఒక ప్రాజెక్టు కట్టాడా? ఒక ఉద్యోగం ఇచ్చాడా? ● ప్రజల డబ్బులతో రంగులు వేసిన జగన్‌కు జనం రంగుపూసి ఇంటికి పంపాలి ● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల భూములు కొట్టేసేయత్నం ● ఆరోగ్య శ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి, ప్రజల ఆరోగ్యం తాకట్టు ● నేనొస్తే కరెంట్ ఛార్జీలు పెరగవు... కోతలుండవ్ ● అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ● ఈ పాలనలో దగాకు గురైన మైనార్టీలను ముందుండి నడిపిస్తా ● పిట్ట కథల మంత్రికి, కట్టు కథల సీఎంకు ఇక రాజకీయ సన్యాసమే ● బుగ్గన డోన్‌లో ఉండరు.. సచివాలయంలో ఉండరు.. అప్పుల కోసం ఢిల్లీలోనే ఉంటారు ● డోన్ ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు



డోన్ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీకి కాలం చెల్లిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లుగా సచివాలయానికి రాని సీఎం దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా, డోన్ లో సోమవారం ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యేగా సూర్యప్రకాశ్ రెడ్డిని, ఎంపీగా శబరిని గెలిపించాలి. డోన్ సభ అదిరిపోయింది...జగన్ ముఠా సీన్ మారిపోయింది. పిట్ట కథల మంత్రి, కట్టు కథల నాయకుడికి రాజకీయ సన్యాసం తప్పదు. ఇక్కడున్న మంత్రి కథలు చెప్పడంలో ధిట్ట. ఆ మంత్రి వల్ల నియోజకవర్గం ఏమైనా బాగుపడిందా అంటే ఏమీ లేదు. ఆర్థిక మంత్రి కాస్త అప్పుల మంత్రిగా మారిపోయాడు. ఈ బుగ్గన అప్పులు తెస్తే.. ప్రజలు తీర్చాలా? మే 13న సీఎంతో పాటు మంత్రి కూడా మాజీ కాబోతున్నాడు. తర్వాత ఎక్కడికి పారిపోతాడో ఎవరికీ తెలియదు. ఈ పిట్టకథల మంత్రి చెప్పే కబుర్లు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

**విజన్‌కు... విధ్వేషానికి మధ్య పోరాటం:** జగన్‌కు ఓటేసి మోసపోయామని ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. ఈ ఎన్నికలు.. విధ్వంస పాలనకు.. అభివృద్ధికి సవాల్ లాంటివి. నీతికి అవినీతికి మధ్య జరిగే పోరాటం. విజన్ కి విధ్వేషానికి మధ్య పోరాటం. ధర్మానికి అధర్మానికి పోరాటం. రాతియుగం రాక్షసులకు.. స్వర్ణయుగం సాధకులకు మధ్య పోరాటం. ఇక్కడున్న బుగ్గనకు, అక్కడ సైకో జగన్ రెడ్డికి ఒళ్లంతా అహంకారం పెరిగిపోయింది. తమ అహంకారంతో వ్యవస్థల్ని నాశనం చేశారు. అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారు. ప్రజల జీవితాలను ఛిద్రం చేసిన దొంగల్ని వదిలి పెట్టకూడదు. జగన్ రెడ్డి ముఠా దోపిడీ ఏ స్థాయికి చేరిందంటే.. చట్టాన్ని వ్యవస్థల్ని చేతల్లోకి తీసుకుని దోచుకుంటున్నారు. శాస్వతంగా ఉండిపోతామనే భ్రమలో ప్రజల ఆస్తుల కబ్జాకు ప్రయత్నాలు చేశారు. పరదాలు కట్టుకుని తిరిగే ఈ సైకో.. ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి మళ్లీ బుగ్గలు నిమురుతున్నాడు. గతంలోనూ ఇలాగే ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దాడు. ముఖ్యమంత్రి సచివాలయానికి పోనివాడికి ఆ పదవిలో ఉండే హక్కుందా? ఐదేళ్లలో ఒక్క రోజు కూడా సచివాలయానిక వెళ్లలేదు. ప్రజలకు చేసింది ఇదీ అని మీడియా ముందు చెప్పలేని సన్నాసి రాష్ట్రానికి అవసరమా? సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు.

**సీమలో ఒక్క ప్రాజెక్టైనా కట్టారా...ఒక్క పరిశ్రమైనా తెచ్చారా?** పరిపాలన అంటే అప్పులు కాదు, హరికథలు చెప్పడం కాదని బుగ్గన తెలుసుకోవాలి. ఆర్థిక వ్యవస్థను పతిష్టపర్చాల్సింది పోయి.. సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారు. ఆస్పత్రులు, రైతు బజార్లు సహా చివరికి మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారంటే వీరిని ఏమనాలి? రాయలసీమకు జగన్ రెడ్డి ఏమైనా చేశాడా? ఒక్క ప్రాజెక్టు కట్టాడా? ఎక్కడైనా రోడ్డేశాడా. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? ఇలాంటి వారికి మరోసారి ఓటు అడిగే హక్కుందా? జగన్ రెడ్డి రంగుల పిచ్చికి రూ.3500 కోట్ల ప్రజల సొమ్ము వృథా చేశాడు. ఇప్పుడు ప్రజలంతా ఏకమై రంగుల పిచ్చోడిని శాశ్వతంగా ఇంటికి పంపించాలి. బడికి, గుడికి, చెట్టుకి, పుట్టకు కూడా రంగులేసుకున్నాడు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పిచ్చోడిని చూశామా? మరోవైపు ఏం సలహాలిచ్చారో తెలియదు గానీ వందల మంది సలహాదారుల్ని నియమించి రూ.700 కోట్లు వారికి దారబోశాడు. సాక్షి పత్రికకు ప్రకటనల పేరుతో రూ.1000 కోట్లు దోచిపెట్టాడు. రాయలసీమ ప్రజలకు తాగునీరివ్వలేదు. సాగునీటి ప్రాజెక్టులపై పైసా ఖర్చు చేయలేదు. కానీ, సొంత పేపర్ కు ప్రజల సొమ్ము దారబోశాడు. తాజాగా ప్రజల పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకున్నాడు. ఇదేమైనా జగన్ రెడ్డి తాత ఆస్తా? మీ పొలం చుట్టూ ఫోటోలతో సర్వే రాళ్లు వేశాడు. ఇప్పుడు ప్రజల భూములన్నీ జగన్ రెడ్డి తన పేరుతో రాసుకుంటున్నాడు. బ్రిటీషు వారి కాలం నుండి ప్రతి ఒక్కరికీ భూమి రికార్డులున్నాయి. అడంగల్, పటాదారు పాస్ పుస్తకాలన్నీ మన పేరుతో ఉన్నాయి. కానీ, అన్నీ ఆన్ లైన్లో పెట్టేస్తానంటున్నాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మనం ఏమీ చేయలేని పరిస్థితి దాపురిస్తుంది. జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడంటే ఆరోగ్యశ్రీకి రూ.1500 కోట్లు బకాయిలు పెట్టి పేదల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టాడన్నారు.

**ఏ ఒక్క రైతన్నా సంతోషంగా ఉన్నారా?** ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి. ఆదాయం పెరగలేదు గానీ ఖర్చులు పెరిగాయి. జీవన ప్రమాణాలు నాశనం చేశాడు. డోన్ సభలో అడుగుతున్నా.. రాష్ట్రంలో ఏ రైతు అయినా బాగున్నాడా? వ్యవసాయాన్ని చంపేశాడు. రైతు మెడ నొక్కేయడంతో దీనావస్థలో ఉన్నారు. గత ఐదేళ్లలో హార్టీకల్చర్ ఏమైనా బాగుపడిందా? డ్రిప్ ఇరిగేషన్ గతంలో 90శాతం సబ్సిడీతో అందించాను. ఇప్పుడు ఇస్తున్నారా? వ్యవసాయం ఎండిపోతోంది. హార్టీకల్చర్ హబ్ గా ఉండాల్సిన రాయలసీమను నాశనం చేస్తున్నాడు. నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎంత ఉన్నాయి. ఇప్పుడెంతున్నాయి. కిరాణా షావుకెళ్తే పేదలు భయపడిపోతున్నారు. ధరలు పెరిగుతున్నప్పుడు నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. రూ.60 ఉన్న క్వార్టర్ మద్యం ఇప్పుడు రూ.200 చేశాడు. పెరిగిన రూ.140 ఎవరి జేబుల్లోకి పోతున్నాయి. గతంలో కొద్దో గొప్పో ఇంటికి వచ్చే సొమ్మును ఈ జగన్ రెడ్డి గుంజుకుంటున్నాడు.

కల్తీ మద్యం కారణంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్మార్గుడు తన ధన దాహం కోసం వేలాది మంది మహిళల మాంగళ్యాలు తెంచాడు. ఈ నాసిరకమైన మద్యాన్ని అరికట్టే బాధ్యత నాది. జే బ్రాండ్లు కనిపించకుండా చేస్తా. దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తాను. ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీలో జగన్ రెడ్డి చేస్తున్న లిక్కర్ స్కాం చాలా పెద్దది. ఈ సారా ముఠాను రాష్ట్రం నుండి తరిమికొడదాం. మరోవైపు ఏ కిల్లీ కొట్టుకు వెళ్లినా గంజాయి, డ్రగ్స్ దొరుకుతున్నాయి. మన పిల్లల్ని గంజాయికి అలవాటు చేసి వారి జీవితాలు నాశనం చేస్తున్నాడు. ఇలాంటి పార్టీ మనకు అవసరమా? బిడ్డల భవిష్యత్తే తల్లిదండ్రులకు ముఖ్యం. కానీ, జగన్ రెడ్డి చేస్తున్న ఈ అరాచకం నుండి మీ బిడ్డల్ని కాపాడే బాధ్యత నేను తీసుకుంటానని ప్రమాణం చేస్తున్నా అన్నారు.

**నేనొస్తే కరెంట్ ఛార్జీల పెంపు ఉండదు:** జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. నేనొస్తే కరెంటు ఛార్జీలుండవ్. తిరిగి కరెంటు మిగులు చేసేలా ప్రోత్సహిస్తా. ఆ కరెంటును అమ్మి సొమ్ము చేసుకునే ప్రణాళికలు నావి. తన కమిషన్ల కోసం బయట మార్కెట్లో కరెంటు కొని జలగలా రాష్ట్రాన్ని పీల్చడం జగన్ రెడ్డి తెలివితేటలు. ఆర్టీసీ చార్జీలు పెంచాడు. చెత్తపై పన్ను వేశాడు. నేను అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తా. ఈ గాలి మనుషుల్ని రాష్ట్రం నుండి తరిమికొడదాం. ఐదేళ్లలో ఎవరికైనా ఉద్యోగాలొచ్చాయా? ఉద్యోగాల గురించి అడిగితే మటన్ షాపులు, ఫిష్ మార్టుల్ని చూపిస్తున్నాడు. వాలంటీర్ ఉద్యోగాలంటున్నాడు. నేను లక్షల రూపాయల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తే.. జలగ వచ్చి రూ.5వేల వాలంటీర్ ఉద్యోగాలు అంటున్నాడు. జాబు కావాలంటే బాబు కావాలి. మన ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలొస్తాయి. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాను. జాబ్ క్యాలెండర్ ఇస్తా. పరిశ్రమలు తీసుకొస్తా. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చి, అంత వరకు నిరుద్యోగ భృతి అందిస్తా. యువతను నైపుణ్యాభివృద్ధికి వీలుగా జనగణన నిర్వహించాలి. వారు ఎంపిక చేసుకున్న రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. యువత భవిష్యత్తు బంగారుమయం కావాలంటే.. కూటమి అధికారంలోకి రావాలన్నారు.

డోన్లో అన్ని రకాల ఉద్యోగులున్నారు. వారిలో ఏ ఒక్కరికైనా గత ఐదేళ్లలో న్యాయం జరిగిందా? ఉద్యోగుల పాలిట రాక్షసుడిలా జగన్ తయారయ్యాడు. ఏ ఉద్యోగికి స్వేచ్ఛ లేదు. సీపీఎస్ రద్దు హామీ ఏమైంది జగన్ రెడ్డీ? నేను హామీ ఇస్తున్నా.. సీపీఎస్ విషయంలో ప్రత్యేక విధానం రూపొందించి ఉద్యోగులకు న్యాయం చేస్తాను. డీఏ సకాలంలో ఇచ్చిన దాఖలాలు లేవు. పోలీసులకు డీఏ గానీ, పీఆర్సీ గానీ ఇచ్చారా? 2014లో విభజన సమయంలో ఎన్నో ఆర్థిక కష్టాలున్నా తెలంగాణతో సమానంగా 43శాతం ఫిట్ మెంట్ ఇచ్చాం. కానీ, జగన్ రెడ్డి ఐదేళ్లుగా ఫిట్ మెంట్ ఇవ్వకపోగా ఎగ్గొట్టాడు. రివర్స్ పీఆర్సీ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఉద్యోగులంతా సమైక్యంగా ఉండాలి. టీచర్లను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను. పీఆర్సీ, పెన్షన్ సకాలంలో ఇచ్చి అండగా నిలుస్తాను. సంపద సృష్టించడం నాకు వెన్నతో పెట్టిన విద్య. ఆ సంపదను అందరికీ పంచే బాధ్యత నేను తీసుకుంటానన్నారు.

నాకు విశ్వసనీయత లేదని, నేనేమీ చేయలేదని ఈ జగన్ రెడ్డి చెబుతున్నాడు. మిస్టర్ జగన్ రెడ్డీ.. ఒకసారి హైదరాబాద్ వెళ్లి అడిగి చూడు. నా విశ్వసనీయత ఏంటో నా విజన్ ఏంటో. ప్రజా వేదిక వద్దకో, పోలవరం వద్దకో అమరావతి వద్దకో పోయి అడుగు నీ విశ్వసనీయత ఏంటో. నీ విజన్ ఏంటో. నీ విధ్వంసపు పాలన గురించి చెబుతారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తే సిగ్గేయడం లేదా? ప్రతి వ్యక్తికీ ఒక పేరు ఉంటుంది. అడ్రస్ ఉంటుంది. మరి మన రాష్ట్రానికి అడ్రస్ ఏదంటే సమాధానం లేదు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన దుష్టుడు ఈ జగన్ రెడ్డి. ఐదు కోట్ల మందికి అండగా నిలిచి, న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను. బీసీలు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. జయహో బీసీ నినాదంతో ముందుకు వెళ్తున్నా. బీసీలందరికీ న్యాయం చేసే బాధ్యత నాది. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రకటించాను. ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి బీసీలకు స్వయం ఉపాధఇ కల్పిస్తాను. స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకంతో ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాను.

**ముస్లింలకు అండగా ఉంటా:** డోన్లో ముస్లిం మైనార్టీ సోదరులు ఎక్కువగా ఉన్నారు. బీజేపీతో కలిలి మసీదులు కూల్చేస్తానని బుగ్గన కథలు చెబుతున్నాడు. మైనార్టీలకు న్యాయం చేసింది నేనే. ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేసింది, ఉర్దూను రెండో భాషగా గుర్తించింది తెలుగుదేశం పార్టీ. దుకాన్ మకాన్, దుల్హన్ లాంటి పథకాలు తెచ్చింది తెలుగుదేశం పార్టీ. రంజాన్ తోఫా ఇచ్చి అండగా నిలిచాను. ఈ పథకాలన్నీ జగన్ రెడ్డి రద్దు చేసి మైనార్టీలను ఉద్ధరించానంటున్నాడు.

**ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు:** ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం. తాగు, సాగునీటి సమస్యల్ని పరిష్కరించి చూపిస్తాను. పెన్షన్ ప్రారంభించింది తెలుగుదేశమే. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది నేనే. కానీ, జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు ముక్కుతూ మూలుగుతూ రూ.1000 పెంచాడు. ఏప్రిల్ నుండే పెన్షన్ పెంచి రూ.4000 ఇస్తాను. మొత్తం కలిపి అందిస్తాను. కానీ, ఈ జగన్ రెడ్డి ఏమన్నాడో తెలుసా.. ఎప్పుడో ఐదేళ్ల తర్వాత రూ.500 పెంచుతాడంట. ప్రతి అవ్వ తాతకు అండగా నిలుస్తాను. పెద్ద కొడుకుగా నేనుంటాను. ప్రతి పెన్షన్ దారుడికి ఏటా రూ.48 వేలు పెన్షన్ రూపంలో అందిస్తాను. దివ్యాంగులకు నెలకు రూ.6000 చొప్పున సంవత్సరానికి రూ.72 వేలు అందిస్తాను. సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచుతా. అంతేగానీ, ఈ జగన్ రెడ్డిలా అప్పులు చేయబోను. ప్రతి ఒక్కరిలో మనో ధైర్యం ఉన్నవుడు ఎంతటి వైకల్యమైనా మన ముందు దిగదుడుపే.

హంద్రీనీవా నీరు నియోజకవర్గానికి తీసుకొచ్చి సాగు నీటి సమస్య పరిష్కరిస్తా. సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ అందించి హార్టీకల్చర్ ను ప్రోత్సహిస్తాను. అరటికి హబ్ గా డోన్ ను మారుస్తాను. పంటలకు గిట్టుబాటు ధరలు పొందేలాచర్యలు తీసుకుంటాను. కలర్ స్టోన్ పాలిషింగ్ పరిశ్రమకు రాయల్టీ తగ్గిస్తా. వేధింపులు లేకుండా చేసి చూపిస్తాను. జల దుర్గాన్ని మండలంగా చేస్తాను. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు గుండాల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాను. 600 మంది పాణ్యం సిమెంటు కార్మికులు ఉపాధి లేక రోడడ్డున పడ్డారు. వారందరికీ అండగా నిలుస్తాను. 13వ తేదీన మనం నొక్కే బటన్ నొక్కుడుకు జగన్ రెడ్డికి దిమ్మతిరిగిపోవాలి. సూర్యప్రకాశ్ రెడ్డి కోసం ఒక బటన్, బైరెడ్డి శబరి కోసం మరో బటన్ నొక్కాలి. వీరి గెలువు చూసి జగన్ రెడ్డికి వెన్నులో వణుకు వుట్టాలని చంద్రబాబు నాయుడు అన్నారు.

# వైసిపి నాయకులకు తెలిసింది రౌడీయిజమే

● అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా
● ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం
● మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్



మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసిపి నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారం మాత్రమే, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చుక్కపల్లి వారిపాలెం, పెదపాలెం, శృంగారపురం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమానికి ముందు తాడిబోయినవారిపాలెంలో శ్రీకృష్ణ మందిరం, గంగమ్మతల్లి ఆలయాలను సందర్శించారు. తర్వాత చుక్కపల్లివారిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, చర్చిలో ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక అయిదేళ్లూ అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా, ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నా వద్ద రావాల్సిన పనిలేదు, నేను ప్రజలచుట్టూ తిరిగి సేవలందిస్తా. చంద్రబాబు, పవనన్న పోరాడి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా. గత ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. సొంత డబ్బుతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశా.

పాతికేళ్లు ప్రాతినిధ్యం వహించిన వారు కనీసం సిమెంటు బల్ల అయినా ఏర్పాటుచేశారా? నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేయగలిగారా? మంగళగిరి నా సొంతమనుకొని సేవ చేస్తున్నా. ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే రెట్టింపు కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. మంగళగిరిలో పేదరికం లేకుండా చూడాలన్నదే నా లక్ష్యం. అహర్నిశలు శ్రమించి దేశం మొత్తమ్మీద అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామా గా మంగళగిరిని మారుస్తా. మీలో ఒకడిగా ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీకి పంపండి. అభివృద్ధి అంటే ఎలా మంగళగిరి అనేలా చేసి చూపిస్తామన్నారు.

**వాలంటీర్లతో ఇళ్లవద్దకే రూ.4వేల పెన్షన్ ఇస్తాం:** జగన్ కు శవరాజకీయాలంటే ఇష్టం, 2014లో తండ్రి శవం, 2019తో బాబాయి శవంతో రాజకీయ లబ్ధిపొందారు. ఇప్పుడు పెన్షన్లు ఇవ్వకుండా 32 మంది అమాయక వృద్ధులను చంపి వారితో రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఒక్కనెల ఓపిక పట్టండి. 3వేల పెన్షన్ ను 4వేలకు పెంచి వాలంటీర్లతో ఇళ్లవద్దే అందజేస్తాం. జగన్ పాలనలో అడ్డగోలుగా పన్నుల భారం మోపడంతో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను అందజేస్తాం. చీటికిమాటికీ ఫైన్లు, పోలీసుల వేధింపులకు స్వస్తి పలుకుతాం. వారి ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటాం.

ఆటోడ్రైవర్లకు అన్నివిధాలా అండగా నిలుస్తాం. ముఖ్యమంత్రి జగన్ కు దళితులంటే చిన్నచూవు. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి 27 సంక్షేమ పథకాలను జగన్ కట్ చేశారు. అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. గత అయిదేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కలోన్ కూడా ఇవ్వలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్యే అనంతబాబు హత్యచేసి డోర్ డెలివరీచేస్తే, ఆయనను వెంటబెటుకుని జగన్ ప్రచారం చేస్తున్నారు. జగన్ అరాచకాలపై దళితులంతా ఆలోచించాలన్నారు.

రచ్చబండ సందర్భంగా చుక్కపల్లివారిపాలెం గ్రామస్తులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. జగన్ ప్రభుత్వం కొర్రీలవేసి పేదబిడ్డలకు విదేశీవిద్య పథకాన్ని దూరం చేస్తోంది. ఫీజు రీఎంబర్స్ మెంట్ సరిగా జమచేయకపోవడంతో యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయి. కౌలురైతులకు సాయం, సబ్సిడీలు అందించాలి. చర్చి నిర్మాణానికి నిధులు కేటాయించాలి. గ్రామంలో ఆటస్థలం ఏర్పాటుచేయాలి. డ్రైన్లలో పూడికతీయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 6లక్షలమంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో ఉండిపోయాయి. పెదపాలెంలో రచ్చబండ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. చినపాలెం నుంచి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు రోడ్డునిర్మాణం చేపట్టాలి. గత ప్రభుత్వంలో ఆదరణ పథకం కోసం వాటా చెల్లించాం, వైసిపి ప్రభుత్వం వచ్చాక పనిముట్లు అందించలేదు. బిసి కాలనీ, ఎస్సీ కాలనీల్లో రోడ్లు, కల్వర్టులు నిర్మించాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి.గామ పొలాలకు నీరందించే కాల్వకు లాకులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. నారా లోకేష్ స్పందిస్తూ... మహంకాళి అమ్మవారి గుడివరకు రోడ్డు నిర్మిస్తాం. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి పనిముట్లు అందజేస్తాం. బిసి, ఎస్సీ కాలనీలకు రోడ్లు నిర్మిస్తాం. గ్రామానికి బస్ అధికారంలోకి వచ్చాక సూపర్ -6 హామీలను అమలుచేసి పేదలకు అండగా నిలుస్తాం. ఎంపి అభ్యర్థి పెమ్మసాని, ఎమ్మెల్యేగా తనకు అవకాశమిస్తే డబుల్ ఇంజన్ మాదిరిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని లోకేష్ పేర్కొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తా -సుజనా చౌదరి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : న్యాయవాదుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. విజయవాడ బార్ అసోసియేషన్ ను సోమవారం సుజనా సందర్శించారు. సుజనాకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగాల శివరామ ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సుజనా చౌదరి ముఖాముఖి మాట్లాడి సలహాలు సూచనలు స్వీకరించారు. వైసీపీ పాలనలో ఏపీ అధోగతి పాలైందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి వునర్నిర్మాణం, ఏపీ అభివృద్ధికి చేపట్టే కార్యాచరణను వివరించారు. ఢిల్లీలో ఉన్నప్పుడు విభజన సమస్యల కోసం పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. నూతలపాటి వెంకటరమణ, కోకా సుబ్బారావు, కనకమేడల రవీంద్ర వంటి వారు న్యాయవాద వృత్తిలో అగ్రస్థానానికి వెళ్లారని ప్రస్తావించారు. న్యాయవాదులకు ఎల్లవేళలా అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# పెన్షన్ పంపిణీలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దుర్మార్గం

● ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు ● జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చాలని సీఎస్ జవహర్ రెడ్డి ఆరాటపడుతున్నారు ● టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసే అవకాశమున్నా పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే బ్యాంకుల్లో పెన్షన్లు జమ వేస్తామనడం దుర్మార్గమని, జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధీ చేకూరేందుకే సీఎస్ జవహర్ రెడ్డి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు. నాలుగు ఎన్డీఏ ప్రచార వాహనాలు ధ్వంసం, రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరు దళిత నాయకులు, ఒక బీసీ నాయకుడిపై వైసీపీ నాయకుల దాడిపై కూడా ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, దేవినేని ఉమా పాల్గొన్నారు. పెన్షన్దారుల ప్రాణాలు తీయడానికి సీఎస్ జవహర్ రెడ్డి కుట్ర పన్నారు. దుర్మార్గపు ప్రభుత్వం వల్ల పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు వృద్ధుల జీవితాలు పడ్డాయి. 65 లక్షల పెన్షన్దారులకు 49 లక్షల మందికి బ్యాంకుల్లో పెన్షన్ జమ వేస్తామనడం దుర్మార్గం.

ఎంతమంది ప్రాణాలు పోయినా మేము పట్టిన పట్టును వీడము అన్నట్లు పెన్షన్లు ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేయాలని మేము ఎన్నిసార్లు కోరినా జగన్ రెడ్డికి రాజకీయ, ఎన్నికల లబ్ధీ చేకూర్చాలనే దుర్మార్గపు ఆలోచనతో సీఎస్ జవహర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. పోలింగ్ తేది సమీపిస్తున్నా కూడా ఇంకా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి రావాలని ఇద్దరు దళిత యువకులను చావగొట్టి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్ళి చిత్రహింసలు పెట్టారు. ఇదేమిటని ప్రశ్నించిన ఓ బీసీ నాయకుడిపై ఇష్టానుసారంగా దాడి చేశారు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులు ఎమ్మెల్యేకు సెల్యూట్ చేసి వెళ్ళిపోయారు. ఇప్పటికి నాలుగు ప్రచార రథాలను అధికార పార్టీ మూకలు తగలబెట్టారు. దేనిపై కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు. వైసీపీ నాయకులకు చట్టాలు వర్తించడం లేదని ఈసీకి ఫిర్యాదు చేశాం అని తెలిపారు.


KFINTECH
EXPERIENCE TRANSFORMATION

**KFIN TECHNOLOGIES LIMITED**
(formerly known as KFin Technologies Private Limited)

**CIN: L72400TG2017PLC117649**
**Registered office address:** Selenium, Tower B, Plot No- 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500032, **Tel. No.:** 040 7961 5565, **Website:** www.kfintech.com, **Email:** investorrelations@kfintech.com

**EXTRACT OF AUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2024**

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Year ended | |
|---|---|---|---|---|---|---|
| | | March 31, 2024 (Audited - Refer Note 5) | December 31, 2023 (Unaudited) | March 31, 2023 (Audited - Refer Note 5) | March 31, 2024 (Audited) | March 31, 2023 (Audited) |
| 1 | Revenue from operations | 2,283.41 | 2,187.17 | 1,831.33 | 8,375.33 | 7,200.27 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 943.72 | 894.45 | 760.60 | 3,273.82 | 2,582.18 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 943.72 | 894.45 | 760.60 | 3,273.82 | 2,582.18 |
| 4 | Net profit after tax attributable to shareholders of the Company | 744.68 | 668.26 | 570.15 | 2,460.48 | 1,957.36 |
| 5 | Total comprehensive income attributable to shareholders of the Company | 725.75 | 669.95 | 556.33 | 2,456.05 | 1,957.38 |
| 6 | Paid-up equity share capital | 1,709.89 | 1,706.46 | 1,692.29 | 1,709.89 | 1,692.29 |
| 7 | Reserves (excluding "revaluation reserve") | 9,695.03 | 8,909.40 | 7,003.13 | 9,695.03 | 7,003.13 |
| 8 | Securities premium account | 5,544.26 | 5,474.70 | 5,264.73 | 5,544.26 | 5,264.73 |
| 9 | Earnings' per equity share ('EPS') [face value of share: ₹10 each]* | | | | | |
| | Basic | 4.36 | 3.92 | 3.38 | 14.46 | 11.66 |
| | Diluted | 4.32 | 3.88 | 3.32 | 14.34 | 11.52 |

*EPS is not annualized for the quarters.

**Notes:**

1 The financial results have been prepared in accordance with Indian Accounting Standard prescribed under Section 133 of the Companies Act, 2013 and are in compliance with the presentation and disclosure requirements of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).

2 The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and year ended Financial Results (Standalone and Consolidated) are available on the websites of BSE Limited i.e. www.bseindia.com, National Stock Exchange of India Limited i.e. www.nseindia.com and the Company i.e. www.kfintech.com.

3 Financial results of the KFin Technologies Limited (standalone financial results)

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Year ended | |
|---|---|---|---|---|---|---|
| | | March 31, 2024 (Audited - Refer Note 5) | December 31, 2023 (Unaudited) | March 31, 2023 (Audited - Refer Note 5) | March 31, 2024 (Audited) | March 31, 2023 (Audited) |
| 1 | Revenue from operations | 2,243.37 | 2,105.35 | 1,778.81 | 8,108.27 | 6,964.50 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 905.75 | 886.01 | 767.63 | 3,251.42 | 2,594.10 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 905.75 | 886.01 | 767.63 | 3,251.42 | 2,594.10 |
| 4 | Net profit after tax | 727.48 | 658.10 | 569.89 | 2,454.24 | 1,962.53 |

4 The above results have been audited and recommended to the Board of Directors by the Audit Committee and subsequently approved by the Board of Directors at its meeting held on April 29, 2024. The statutory auditors have expressed an unmodified opinion on these results.

5 The figures for the quarter ended March 31, 2024 and March 31, 2023 are the balancing figures between the audited figures in respect of the respective full financial year and the published unaudited year to date figures up to the third quarter of the respective financial year, which were subject to limited review.

*for* **KFin Technologies Limited**
SD/-
**Sreekanth Nadella**
Managing Director and Chief Executive Officer
DIN: 08659728

Place: Florence, Italy
Date: April 29, 2024

Adfactors 32

సూర్య
హైదరాబాద్
మంగళవారం
30 ఏప్రిల్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

రాయలసీమ ప్రాంతాల్లో కురిసే వర్షం మీద వ్యవసాయం, జీవన అవసరాల మనుగడ సాధించలేదు . కృష్ణా జలాలు వస్తే రాయలసీమ మనుగడ రాయలసీమ ఎగువ కృష్ణకు దిగువలో ఉంటుంది . లోయర్ కృష్ణ కు ఎగువలో ఉంటుంది. తప్పనిసరిగా ఎగువ కృష్ణ నుండి ఎగువ పెన్నా నదికి నీరు తరలించాలి. శ్రీశైలం జలాశయం నుంచి అనంతపురం చిత్తూరు నీరు తరలించాలంటే లిఫ్ట్ చేయాలి. భారీ ఖర్చుతో కూడుకున్న పని, గ్రావిటీ ద్వారా తీసుకోవడానికి అవకాశం ఉంది. ఎగువ కృష్ణ నుండి పెన్నా నది వ్యవస్థ కు అనుసంధానం చేస్తే తప్పని సరిగా రాయలసీమ నీటి సమస్య నుండి బయటపడగలదు. ఇందుకు కర్ణాటక మహారాష్ట్ర అంగీకరించాలి. లేకపోతే మన వాటా నీళ్లు ఈ కాలువకు కేటాయించవచ్చు. కనీసం వరద నీళ్లు తరలించవచ్చు. 1993 లో నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ సర్వే చేసి ఆల్మట్టి బుక్కపట్నం లింక్ కెనాల్ అనుసంధానం చేయాలని చెప్పింది. ఈ కెనాల్ ద్వారా వరద జలాలు పెన్నాకు తరలించవచ్చు మధ్యలో తుంగభద్రకు, వేదవతి కూడా నీళ్లు అందిస్తుంది. లింక్ పొడవు 587. 75, 386. కి మీ వద్ద పెన్నానది మీద కాల్వపల్లి దగ్గర రిజర్వాయర్ కడతారు. అదే విధంగా 536.

## ఆల్మట్టి - బుక్కపట్నం లింక్ ఎంతవరకు?

కి మీ వద్ద బుక్కపట్నం వద్ద చిత్రావతి మీద రిజర్వాయర్ కడతారు. కాలువకు నీళ్లు గ్రావిటీ ద్వారా వస్తుంది. కేంద్ర ప్రభుత్వం దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమకు ఈ కాలువ ద్వారా నీళ్లు అందించి రాయలసీమను ఆదుకోవాలి. కృష్ణా (ఆల్మట్టి) – ఆల్మట్టి జలాశయం యొక్క కుడి పార్శ్వం నుండి పెన్నార్ లింక్ కెనాల్ ఆఫ్–టేక్ చేయబడింది. ఆల్మట్టి ఆనకట్ట కర్ణాటక ప్రభుత్వంచే నిర్మించబడిన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో కృష్ణా నదిపై కొనసాగుతున్న ఎగువ కృష్ణా ప్రాజెక్టులో ఒక భాగం. ప్రస్తుతం ఉన్న ట్యాంక్ చిత్రావతి నదిపై బుక్కపట్నం కూడా లింక్ కెనాల్ ప్రాజెక్ట్లో భాగంగా ఉంది మరియు ఫీడర్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాలో ఉంది. ఆంధ్ర ప్రదేశ్లోని అనంతపురం జిల్లాలో పెన్నార్ మీదుగా కాల్వపల్లి వద్ద ఒక ఆనకట్ట ప్రతిపాదించబడింది, ఇది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా కూడా పనిచేస్తుంది. లింక్ ప్రాజెక్ట్ కోసం. అయితే, ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క మొత్తం వీక్షణను కలిగి ఉండటానికి, ప్రాజెక్ట్ యొక్క వివిధ భాగాలు సంబంధిత అధ్యాయాలలో ఈ నివేదికలో క్లుప్తంగా చర్చించబడ్డాయి. ఈ అధ్యాయం ఇప్పటికే ఉన్న ఆల్మట్టి రిజర్వాయర్, బుక్కపట్నం ట్యాంక్ మరియు సంక్షిప్త వివరాలతో వ్యవహరిస్తుంది. ప్రతిపాదిత కాల్వపల్లి రిజర్వాయర్. లింక్ ద్వారా ప్రతిపాదించబడిన వార్షిక నీటిపారుదల 258334 హెక్టార్లు, ఇందులో మధ్య కృష్ణా సబ్ బేసిన్లో 16334 హెక్టార్లు, తుంగభద్ర సబ్బేసిన్లో 46224 హెక్టార్లు, వేదవతి సబ్ బేసిన్లో 83741 హెక్టార్లు అప్పర్ పెన్నార్ సబ్ బేసిన్లో 112035 హెక్టార్లు ఉన్నాయి. మధ్య కృష్ణా, తుంగభద్ర మరియు వేదవతి సబ్ బేసిన్లలో వార్షిక వినియోగం వరుసగా 85 మిమీ 3, 253 మిమీ 3 మరియు 505 మిమీ 3 కాగా, ఎగువ పెన్నార్ సబ్ బేసిన్లో సూచించిన పంట విధానం ప్రకారం 871 మిమీ 3 ఉంటుంది. నీటిపారుదల కాకుండా, కమాండ్ ఏరియా భవిష్యత్తులో గృహ పారిశ్రామిక నీటి అవసరాల కోసం కూడా ఇది ప్రతిపాదించబడింది. 2050 కి అంచనా వేయబడిన అదనపు దేశీయ పారిశ్రామిక అవసరాల వరుసగా 22 3 మరియు 34 3గా అంచనా వేయబడ్డాయి. లింక్ కెనాల్లో ప్రసార నష్టం 210 3గా అంచనా వేయబడింది. కెనాల్ ఆఫ్ టేక్ వద్ద 13.5 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం మరియు దాదాపు 42.5 వార్షిక విద్యుత్ ఉత్పత్తి పవర్ హౌస్ ప్రతిపాదించబడింది. ఈ కాలువ ఆగస్టు నెలలో అత్యధిక డిమాండ్లను తీసుకువెళ్లడానికి రూపొందించబడింది. ఈ కాలువ ట్రాపెజోయిడల్ విభాగంతో సిమెంట్ కాంక్రీటుతో కప్పబడిన కాలువగా రూపొందించబడింది. ఆఫ్ టేక్ వద్ద ఉన్న కాలువ పరిమాణం 32.00 5.25 మీ. 20000లో 1 బెడ్ స్లోప్తో ఉంటుంది. మొత్తం పొడవు 587.175 కి.మీ.లో మొత్తం 35.660 కి.మీ పొడవు ఐదు సొరంగాలు గట్లను దాటడానికి ప్రతిపాదించబడ్డాయి. భారీ కటింగ్. సొరంగం యొక్క గరిష్ట వ్యాసం 13.60 మీ, 10000లో 1 పడక వాలుతో ఉంటుంది. లింక్ ప్రాజెక్ట్ యొక్క మొత్తం వ్యయం మూడు యూనిట్ల క్రింద అంచనా వేయబడింది, అవి, హెడ్ వర్క్స్, కాలువ వ్యవస్థ పవర్ హౌస్. యూనిట్–1, హెడ్–వర్క్స్ ఖర్చు రూ.52.43 కోట్లు. యూనిట్–, కెనాల్ సిస్టమ్ యొక్క వ్యయం రూ.6519.51 కోట్లు. యూనిట్–, పవర్ హౌస్ పనుల వ్యయం రూ.27.86 కోట్లు. ఈ విధంగా, 2003–04 ధర స్థాయి ప్రకారం లింక్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.6599.80 కోట్లుగా అంచనా వేయబడింది. నీటి మళ్లింపు పనులకు ఒక్కో మి.మీ.కు ఖర్చు రూ.3.33 కోట్లు. లింక్ నిర్మాణం యొక్క షెడ్యూల్ 10 సంవత్సరాల కాలానికి ప్రణాళిక చేయబడింది. ఈ లింక్ ప్రాజెక్ట్ కర్ణాటకలోని రాయచూర్ మరియు బళ్లారి జిల్లాలకు ప్రయోజనం చేకూరుస్తుంది, సాగునీటి కోసం హామీ ఇవ్వబడిన నీటిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు ఉపశమనం ఇస్తుంది. ప్రాజెక్ట్ యొక్క వార్షిక వ్యయం మరియు ప్రాజెక్ట్ నుండి వచ్చే వార్షిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం ప్రాజెక్ట్ యొక్క ప్రయోజన–వ్యయ నిష్పత్తి 1.20గా గుర్తించబడింది. పంపిణీ మరియు ఉపాధి ప్రభావాలు లేకుండా ప్రాజెక్ట్ యొక్క అంతర్గత రాబడి రేటు వరుసగా 14.26% మరియు 9.51% వరకు పని చేస్తుంది. ఇప్పటిదాకా బడ్జెట్ కేటాయింపులు జరిగాయా ? ప్రాజెక్టు రూపకల్పన ఏ స్థాయిలో ఉంది ? జాప్యానికి కారణం ఏమిటి? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించిందా ? రాష్ట్రాల మధ్య సమన్వయం? ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్
మెయిల్ ఐడీకి గాని పంపవలసినదిగా మనవి మెయిల్:
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot No: 185, M.C.H. NO 2-58/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలంగాణలో రిజర్వేషన్ల చుట్టూ రాజకీయం

- బీజేపీ నినాదం ముస్లిం రిజర్వేషన్ల రద్దు ● కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసిన బీజేపీ
- ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించి ఓబిసి, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని అమిత్ షా తాజా హామీ
- అమిత్ షా వ్యాఖ్యలను మార్ఫింగ్ చేశారని కేసుల నమోదు ● ఎన్నికలవేళ ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంగ్రెస్
- ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుంది ? ● బీసీ గణన చేస్తామని హామీతో ముందుకెళ్తున్న కాంగ్రెస్

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణలో రిజర్వేషన్ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. తెలంగాణలో బీజేపీ బలం పెంచుకోవడానికి మొదటి నుంచి ఓ అస్త్రం ప్రయోగిస్తోంది. అదే ముస్లిం రిజర్వేషన్ల రద్దు. అమిత్ షా ఎప్పుడు తెలంగాణ పర్యటనకు వచ్చినా.. ఎన్నికల ప్రచార సభల్లో మాట్లాడినా ముస్లిం రిజర్వేషన్ల గురించి ఖచ్చితంగా ప్రస్తావిస్తారు. ముస్లింలకు ఇప్పుడు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. చెప్పడానికి ముస్లిం రిజర్వేషన్లు అంటున్నారు కానీ అవి ముస్లింలలో ఆర్థికంగా బాగా వెనుకబడిన 14 ఉపకులాలకు చెందినవారికి ఉన్నాయి. వైఎస్ హయాంలో ముస్లింలను ఆకట్టుకోవడానికి వీటిని ఇచ్చి కులాల జాబితాలో ఆయా వర్గాలను చేర్చారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం ప్రకారం చెల్లవు. అందుకే ఈ రిజర్వేషన్లు ఎప్పటికప్పుడు వివాదం అవుతూనే ఉన్నాయి. వీరికి ఉన్న రిజర్వేషన్లను పన్నెండు శాతానికి పెంచుతామని ఉద్యమ సమయంలో కేసీఆర్ హామీ ఇచ్చారు. తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేశారు ఆ తీర్మానం తర్వాత కేసీఆర్ కూడా పట్టించుకోలేదు. మునుగోడు ఉపఎన్నికలకుముందు ఎస్టీ రిజర్వేషన్లపై అధికారం లేకపోయినా జీవవో ఇచ్చారు కానీ ముస్లిం రిజర్వేషన్లకు ఇవ్వలేదు జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల ప్రచార అంశాలుగా రిజర్వేషన్ల అంశాన్ని తీసుకుంటున్నాయి. బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో బహిరంగసభలో ప్రసంగించి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. వాటిని ఓబిసి, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మరో చోట ఇదే రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు.కేంద్రంలో మరోసారి బీజేపీ వస్తే రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేస్తుందని హెచ్చరించారు. ఆ పార్టీ ఆ దిశగానే ప్రయత్నిస్తోందని మరోసారి అధికారంలోకి వస్తే అదే చేస్తుందని అంటున్నారు. ఇలా జాతీయ పార్టీలు రెండు రిజర్వేషన్ల చుట్టూ ఓటింగ్ ప్రయారిటీ సెట్ చేసే ప్రయత్నం చేయడం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికలకు మందు కర్ణాటకలో ఇలా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తూ అప్పటి బీజేపీ ప్రభుత్వం జీవో ఇచ్చింది. కానీ సుప్రీంకోర్టులో అగిపోయింది. కర్ణాటకలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని రద్దుచేసి నాలుగు శాతాన్ని లింగాయత్, ఒక్కలిగలకు చెరో రెండు శాతాన్ని పంచుతున్నట్లు ప్రభుత్వం జీవో ఇచ్చింది. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని, అందుకే ఈ రిజర్వేషన్లను రద్దు చేస్తున్నామని అప్పటి బీజేపీ ప్రభుత్వం వెల్లడించింది. నిజానికి కర్ణాటకలోనూ మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించలేదు. 1994లో మండల్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా ముస్లింలలోని కొన్ని కులాలను ఇతర వెనుకబడిన కులాలను ఓబీసీల్లో సబ్ కేటగిరీగా చేర్చారు. ఆ కేటగిరిలోనే రిజర్వేషన్లు ఇస్తున్నారు. అంటే తెలంగాణ తరహాలోనే అక్కడ కూడా కులం ఆధారంగానే ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అందుకే ఈ అంశం సుప్రీంకోర్టులో ఆగిపోయింది. కర్ణాటకలో లాగే తెలంగాణలోనూ ముస్లిం రిజర్వేషన్లు తీసేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామంటున్నారు. అయితే తెలంగాణలో ముస్లింలకు కులం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తున్నారు. కానీ, మతం ఆధారంగా ఈ రిజర్వేషన్లు వర్తింప చేస్తున్నారని అమిత్ షా అంటున్నారు. ముస్లింలు భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంక్ కాదు. వారు ఓటు వేయరు కాబట్టి.. వారి విషయంలో బీజేపీ ప్రత్యేకమైన వ్యూహంతో ఉంటుంది. ఇప్పుడు వారి రిజర్వేషన్లు తీసేసి ఎస్సీ, ఎస్టీలకు పెంచుతామని హామీ ఇస్తున్నారు. కుల పరమైన రిజర్వేషన్లే చట్ట పరంగా అమలవుతున్నాయి కాబట్టి ముస్లింలకు ప్రత్యేకంగా రద్దు చేయలేరు. ప్రత్యేకంగా కమిషన్ వేసి వారు అంటే ముస్లింలలో కొన్ని కులాల వారు అర్హులు కాదని తేల్చితే అప్పుడు తీసేయగలరు. అది అంత తేలిక కాదు. అందుకే ఇది రాజకీయ నినాదంగానే ఎక్కువ మంది భావిస్తున్నారు. సిద్దిపేట ఎన్నికల బహిరంగ సభలో అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రకటన చేసిన కాసేపటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో బీజేపీపై చార్జిషీట్ వేసే కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని, ఇదే మోదీ ఆఖరు అస్త్రమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో కేసులో అసోం పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తెలిపారు. నిందితుడిని రితోమ్ సింగ్గా గుర్తించినట్లు చెప్పారు. అతను అసోం కాంగ్రెస్ యూనిట్ వార్ రూమ్ కో–ఆర్డినేటర్ అని పోలీసులు చెప్పినట్లు తెలిపారు. ఎడిట్ చేసిన వీడియోలు, అసభ్యకరమైన కంటెంట్ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు రితోమ్ సింగ్పై పోలీసులు అభియోగాలు మోపారు. అమిత్ షా మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబితే ఆ ప్రకటనను పూర్తిగా



రిజర్వేషన్లనే రద్దు చేస్తున్నట్లుగా వీడియోను ఎడిట్ చేశారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల ర్యాలీ సందర్భంగా అమిత్ షా మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. మతపరమైనం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయడానికి తమ పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అంతేగాక అమిత్ షా ఫేక్ వీడియో కేసులో పోలీసులు దేశవ్యాప్తంగా 10 మంది కాంగ్రెస్ నాయకులకు సమన్లు జారీ చేశారు. ఇందులో ఆరుగురు తెలంగాణ నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోషల్ మీడియా ఇంఛార్జ్ సతీష్, నవీన్, శివకుమార్, తస్లీమ్ తదితరులకు నోటీసులు జారీ చేశారు. పదిమందిలో అసోంకు చెందిన రితోమ్ సింగ్ను అరెస్ట్ చేశారు. మే 1న ఉదయం పదిన్నర గంటలకు ఫేక్ వీడియో పోస్ట్ చేసిన గాడ్జెట్, రికార్డ్ చేసిన గాడ్జెట్ను తీసుకొని రావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. పోలీసుల ఎఫ్ఐఆర్లో కీలక అంశాలు ఉన్నాయి. అమిత్ షా ఫేక్ వీడియో కారణంగా మతసామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తవచ్చునని హెచ్చరించారు. ఒరిజినల్ వీడియోను మార్ఫింగ్ చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ పేర్లను జోడించినట్లు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ ఎజెండాను అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని ఇందుకోసం మోదీకి మూడింట రెండు వంతుల మెజార్టీ కావాలన్నారు. అందుకే బీజేపీ నాలుగు వందల సీట్ల టార్గెట్ గా పెట్టుకుందన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని రిజర్వేషన్లను కూడా వదిలి పెట్టదని కాంగ్రెస్ చాలా కాలంగా ప్రచారం చేస్తోంది. ఇప్పుడు అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ల గురించి మాట్లాడటంతో కాంగ్రెస్ మరింత అందిపుచ్చుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయింది. ఈ రిజర్వేషన్ల రద్దు పేరుతో ఓటర్లను భయపెట్టి ఎవరు ఎక్కువగా లబ్ది పొందుతారో చూడాల్సి ఉంది.

# బిజెపిని ముంచనున్న ధరల స్థిరీకరణ ద్రవ్యోల్బణం




- నీచానికి దిగజారిన రాజకీయాలు చేస్తున్న కమలనాథులు ● సహనం కోల్పోయి దేశ ప్రధాని వివాదాస్పద వ్యాఖ్యలు
- ముస్లింలను చొరబాటు దారులుగా పోల్చడం అన్యాయం ● దేశాన్ని మరోమారు మతపర విభజనకు ప్రయత్నం
- దేశంలో కులగణన చేపట్టకుండా మోకాలొడ్డిన ఘనత వారిదే

డా. యం. సురేష్ బాబు
9989988912

బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరు మిరియాలు తాటికాయంత అన్నాడంట వెనుకటికి ఒకడు. రాజస్థాన్ లో దేశ ప్రధాని సహనం కోల్పోయి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ముస్లింలు అధిక సంఖ్యలో పిల్లలను కలిగి ఉన్నవారు అని పేర్కొన్నాడు, దేశంలోని వనరులపై ముస్లింలకు మొదటి హక్కు ఉంది అని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉందని పేర్కొన్నారు. 2024 కాంగ్రెస్ మేనిఫెస్టోలో పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంపదను ముస్లింలకు పంచాలని ప్రతిపాదించారని ఆరోపించారు. సంపద అసమానతలను ప్రస్తావించే మ్యానిఫెస్టోలోని విభాగాలను కలపడం ద్వారా మరియు ఆ అంశాలను 2006లో మాజీ ప్రధాని ప్రసంగానికి అనుసంధానం చేయడం ద్వారా ఆయన ఈ వాదనను వినిపించారు. ముస్లింలను చొరబాటు దారులుగా పోల్చారు. కర్ణాటకలో ఓబీసీలు షెడ్యూల్ కులాలు తెగలకు కాంగ్రెస్ తీరని అన్యాయం చేస్తోందని, బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రకటించారు. ఒబిసిలల్లో ముస్లింలను చేర్చడం తీవ్రంగా వ్యతిరేకించారు. దేశంలో కులగణన చేపట్టకుండా మోకాలొడ్డారు, ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించారు. రెండవ దశ ముగిసిన తర్వాత, కొన్ని కీలక విషయాలు వెలువడ్డాయి. ఓటరు అబద్ధాలు, స్పిన్–డాక్టరింగ్ ఉప ప్రచారాలతో విసిగిపోయాడు. వారు ఎవరినీ నమ్మరు. అయితే 10 ఏళ్లు అధికారంలో ఉన్న తర్వాత, బీజేపీతో విశ్వాస లోపం అత్యధికంగా ఉంది. మోడీ బహిరంగ సభలలో అవినీతి గురించి, నల్లధనం గురించి వంశ వారసత్వాల గురించి మాట్లాడడం మానేశారు, అవినీతి ట్యాగ్ యొక్క ప్రామాణిక ఆరోపణలు అస్సలు పని చేయడం లేదు, ఎందుకంటే ప్రజలు బీజేపీని అదే విధంగా చూస్తున్నారు. మోడీ యొక్క ముస్లిం/మైనారిటీ వ్యతిరేక పోలరైజేషన్ పని చేయడం లేదు పదే పదే ముస్లింల పై ఆరోపణలు అతని విశ్వసనీయతను మరింత దెబ్బతీసింది. అసభ్యకరమైన, చవకైన పాట్షాట్లు సామాన్య భారతీయుల సున్నితత్వానికి కోపం తెప్పించాయి, తీవ్ర నిరాశకు గురిచేశాయి. 2024 ఎన్నికల్లో రామమందిర శంకుస్థాపన తర్వాత దుమ్ము దులిపేశామని మోడీ/బీజేపీ అనుకున్నారు. కానీ ఉత్తర భారతదేశంలో కొన్ని చోట్ల మినహా, ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఎన్నికల అంశంగా చాలా తక్కువ ప్రభావాన్ని చూపుతోంది. భారతదేశం బ్రెడ్ అండ్ బటర్ సమస్యలు, ఉపాధి, నిరుద్యోగం ద్రవ్యోల్బణం మొదలైన వాటిపైకి వెళ్ళింది. అధికార దురహంకారంతో మోడీ 370 సీట్లతో ఖచ్చితంగా విజయం సాధిస్తామని ప్రకటించాడు; ఇది అండర్డాగ్, కాంగ్రెస్/భారత కూటమికి మద్దతుగా ఎదురుదాడికి దారితీసింది. ఓటర్లు పెద్దగా పట్టించుకోవడం ఇష్టం లేదు, ప్రత్యేకించి అధికారంలో ఉన్న వ్యక్తి నిజానికి డెలివరీ చేయని సమయంలో, ప్రత్యామ్నాయం, దాని సమస్యలు ఉన్నప్పటికీ, మరింత చిత్తశుద్ధితో ఉన్నట్లు అనిపిస్తుంది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను ట్రోసివ్వచ్చడంలో, అరవింద్ కేజ్రీవాల్ను అరెస్టు చేయడంలో, ప్రతిపక్షాలను బెదిరించడంలో మోదీ వ్యూహాత్మక తప్పిదం చేశారు. అది 2024 ఎన్నికల జాతీయ కథనంగా మారింది; భయం ద్వేషం మోడీ వారసత్వంగా చూడబడుతున్నాయి, రెండు శక్తివంతమైన మానవ భావోద్వేగాలు. ప్రతీ భారతీయుడికి ప్రతీకార రాజకీయాలు తెలుసు. ఇడి, సీబీఐ, ఇంకంటాక్స్ దుర్వినియోగం బీజేపీ మెడకు చుట్టుముట్టింది. ఎలక్టోరల్ బాండ్ల కుంభకోణం శవపేటికకు భారీ తూట్లు పొడిచింది. కాంగ్రెస్ మేనిఫెస్టో 2024 ఎన్నికలలో చర్చనీయాంశంగా మారింది: ఇది ప్రజాస్వామ్య, ఉదారవాద, న్యాయమైన, అందరినీ కలుపుకుని పోయేది. ఇది ఒక కళాఖండం కాంగ్రెస్ దానిని విస్తృతంగా పంపిణీ చేసింది. మతపరమైన దూషణలతో, అన్ని అసహ్యకరమైన అబద్ధాలతో అవహేళన చేయడం ద్వారా, మోడీ తన ఉత్సుకతను మరింత వేగవంతం చేశారు. బీజేపీ ఐటీ సెల్ ద్వారా తప్పుడు సమాచారం ప్రచారం ద్వారా దీర్ఘకాలంగా అపఖ్యాతి పాలైనది, రాహుల్ గాంధీ రెండు విజయవంతమైన భారత్ జోడో/న్యాయ్ యాత్రలు అతని ఇమేజ్ విశ్వాసాన్ని మార్చేశాయి. మోడీ ఇప్పటికీ టెలిప్రాంప్టర్లో బాంబ్టిక్గా అనిపించవచ్చు, కానీ అతను ఒక చిన్న థియేట్రికల్ ప్రదర్శనకారుడిగా కనిపిస్తాడు; రాహుల్, తన విమర్శకులు ఏమి మాట్లాడినా అలోచించి మాట్లాడడం, ఖండాంతరాలలో అతని కీర్తి మరింత పెంచింది. 2014లో మోదీపై కాంగ్రెస్ దాడి చేసిన ప్రతిసారీ లాభపడింది. ఇప్పుడు బీజేపీ ఆయన్ను ఎంత వెక్కిరిస్తుంటే రాహుల్ గ్రాఫ్ అంతగా పెరుగుతుంది. ఇది నాటకీయ తిరోగమనం. మొదటి సారి ఓటర్ల గురించి బీజేపీ ఎంత తక్కువ మాట్లాడుతుందో గమనించాలి, కొత్త ఓటర్లు రాజకీయ వాస్తవాలకు మరింత ట్యూన్ చేయబడినందున; పాలన, సమగ్రత, వాతావరణ మార్పు, మానసిక ఆరోగ్యం, సోషల్ మీడియా నియంత్రణ, ఉద్యోగాలు మొదలైన అంశాలు ప్రభావితం చేస్తున్నాయి . టీవీ హైప్ లేదా వాట్సాప్ యూనివర్శిటీ ఫార్వార్డ్ వల్ల యువత చిక్కుకోవడం లేదు. ఆర్థిక సంక్షోభం, రాజకీయ తిరుగుబాట్లు, గ్లోబలైజేషన్ ఎదురుదెబ్బలు, నకిలీ వార్తలు బీజేపీని ఇరకాటంలో పెడుతున్నాయి. ఓటరు ప్రతిచోటా ఎన్నికలను నిర్ణయిస్తాడు; బిజెపి మరియు కాంగ్రెస్ రెండూ దాదాపు 20% ప్రధాన ఓటు బ్యాంకు వద్ద స్థిరపడ్డాయి. 2014లో దాదాపు 72% (31% ఓట్ల–షేర్) మరియు 2019లో 22% (37.8% ఓట్ల–షేర్) హిందుత్వ పటిష్టత కారణంగా బీజేపీ పెద్ద ఎత్తున జంప్ చేసింది . సామాన్య ఓటరు బీజేపీ నీచ పాలన, అభివృద్ధి, ఉద్యోగాలు మరియు ప్రజాస్వామ్య సమ్మేళన సమాజం లేని కారణంగా బిజెపిని విడిచి పెడుతున్నారు. బీజేపీ ఓట్ల శాతం గణనీయంగా తగ్గాలి, అయితే అది ఇతర చోట్ల లాభాలతో భర్తీ చేయబడవచ్చు లేదా విజయానికి హామీ ఇచ్చే సురక్షిత స్థానాల్లో ఎక్కువ కేంద్రీకృతమై ఉండవచ్చు. కానీ ఒక విషయం స్పష్టంగా ఉంది, బిజెపి ఎదురుగాలిని ఎదుర్కొంటుంది, ఒక పదునైన క్షీణత సంభావ్యంగా జరుగుతుంది. ప్రస్తుతం, కాంగ్రెస్ మరియు ఇండియా కూటమికి గుర్తించదగిన గాలి, కనిపించే ఊపందుకుంది. బిజెపి త్వరలో స్టాప్–లాస్ వ్యూహాన్ని అనుసరించవలసి ఉంటుంది; తదుపరి దశలో మరింత చెడ్డ పర్యవసానాలు ఎదుర్కొంటుంది. బిజెపి గరిష్టంగా 190–205 వద్ద గరిష్ట స్థాయికి చేరుకుంటుంది 180 కంటే తక్కువకు కూడా రావచ్చు. యూపీకి నాకౌట్ దెబ్బ తగలవచ్చు. భారతదేశం అంతటా, మార్పు అనేది కీలక పదంగా కనిపిస్తోంది, ఇండియా కూటమికి పెరుగుతున్న మద్దతును సూచిస్తుంది.

# ఈసీ నిష్పాక్షికత ప్రశ్నార్థకమైతే ఎలా?

మన్నవ సుబ్బారావు
9949777727

విచ్చలవిడిగా కనిపిస్తూనే ఉన్న హోర్డింగ్స్, బ్యానర్లు, ఫ్లెక్సీలు, పార్టీ రంగులు స్వేచ్ఛగా, నిర్భయంగా, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కు వినియోగించుకుం టేనే ప్రజాస్వామ్యానికి పరిపుష్టి చేకూరుతుంది. అభద్రతతో, భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఏ రోజు ఏం జరుగుతుందో అనే ఆందోళనతో ప్రజలు జీవిస్తుంటే ఓటు హక్కును ఎలా వినియోగించుకుంటారు? ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తూ వ్యవస్థలన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకుని జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు పరిపాలన కొనసాగించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా అదే తరహా పాలన రాష్ట్రంలో కొనసాగుతోంది.

అడుగడుగునా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ వైసీపీ మూకలు, అభ్యర్థులు చెలరేగి పోతున్నారు. ఇప్పటికీ వెబ్ సైట్లలో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు కనిపిస్తూనే ఉన్నాయి. ఎన్నికల కమిషన్ అనుమతి లేకపోయినా ప్రచార వాహనాలు, హోర్డింగ్స్, బ్యానర్లు, ఫ్లెక్సీలు, పార్టీ రంగులు విచ్చలవిడిగా కనిపిస్తూనే ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ అభ్యర్థులందరూ వారి సభలు, సమావేశాల్లో ప్రజలను రెచ్చగొట్టే రీతిలో అభ్యంతరకరమైన మాటలు, చేష్టలతో ప్రసంగాలు కొనసాగిస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ప్రార్థనా మందిరాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడాన్ని చాలా తీవ్రమైన నేరంగా పరిగణించాలి. చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో వైకాపా అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. చాలా మంది జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. ఇక పోలీసు అధికారుల గురించి వేరే చెప్పనక్కర్లేదు. వైకాపా కార్యకర్తల కంటే మరింత స్వామిభక్తిని ప్రదర్శిస్తున్నారు.

ఎన్నికలకు ముందే ఒక పథకం ప్రకారం తన సామాజిక వర్గం, తన చెప్పు చేతల్లో ఉండే అధికారులను ఎన్నికల ప్రక్రియలో చొప్పించారు. వారు తమ పూర్తి సహాయ సహకారాలను వారికి అందిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలుచేసి చిత్తశుద్ధితో, నిష్పక్షపాతంగా వ్యవహరించే సుమారు వంద మంది పోలీసు అధికారులను చాలాకాలం వీఆర్ లో పెట్టి వారిని ఎన్నికల విధులకు దూరం ఉంచారు. సాక్షాత్తూ దేశప్రధాని భద్రతనే ప్రమాదంలోకి నెట్టి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యల కోసం ఎన్నికల కమిషన్ మీనమేషాలు లెక్కపెట్టింది. టన్నుల కొద్దీ ఫిర్యాదులు అందిన తర్వాత ఎట్టకేలకు ఆరుగురు పోలీసు అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించింది. అయినప్పటికీ వారు నివసిస్తున్న బంగ్లాలను ఖాళీ చేయకుండా అక్కడే తిష్టవేశారు. అక్కడున్న సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూనే ఉన్నారు. తిరిగి వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారు.దేశ చరిత్రలో 2024లో జరిగే ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను నిర్దేశించబోతున్న అత్యంత కీలకమైనవి. కూటమికి, వైకాపాకు జీవన్మరణ సమస్య. అలాంటి ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించలేకపోతే ప్రజాస్వామ్య అంతిమ యాత్రకు ఎన్నికల సంఘం తమవంతు సహకారం అందించినట్లు అవుతుంది. జగన్ రెడ్డికి గులాంగిరీ చేస్తున్న అధికారుల అండతో ఎన్నికల సముద్రాన్ని దాటాలనుకునే జగత్ కంత్రీ కపటోపాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. వైసీపీ కుట్రలు అడ్డుకోకపోతే ప్రజాకాంక్షలు కడతేరిపోతాయి. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి పీఠాన్ని పదిలం చేసుకోవాలనుకుంటున్న జగన్ రెడ్డి వికృత క్రీడలకు అడ్డుకట్ట వేయాలి. ప్రజాస్వామ్యానికి ఊపిరిలాంటి ఎన్నికలను నిర్వహించే స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ రాజీపడకూడదన్న సుప్రీంకోర్టు స్ఫూర్తికి పట్టం కట్టాలి.

ఈ ఎన్నికల క్రతువులో కీలకపాత్ర పోషించే ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా వ్యవహరించాలి. నిబంధనలు ఉల్లంఘించేవారి పట్ల కఠినంగా ఉంటూ వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడుతున్నా ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జగన్ రెడ్డి విద్వేషపూరిత వ్యాఖ్యల గురించి నిర్దిష్ట సమాచారాన్ని ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అయిప్పటికీ ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిష్పాక్షికతను ప్రశ్నార్థకం చేస్తోంది. పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల సంఘం విధి అని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది.




జగన్ రెడ్డి సొంత మద్యం దుకాణాల నుంచి మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదు? ఎన్నికల కోసం కోట్లాది రూపాయలు ఖరీదు చేసే మద్యాన్ని భారీగా నిలువ ఉంచి పేద ప్రజలతో ఆ మద్యాన్ని తాగించి వారిని ఎన్నికలయ్యేవరకు ఆ మత్తులోనే ఉంచి ఓట్లు దండుకోవాలనుకుంటున్నారు. ఎక్కడికక్కడ డబ్బు, తాయిలాలు, బహుమతులు పంపిణీ చేయడంతో పాటు ఇతర ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం వద్ద జీతభత్యాలు తీసుకుంటున్న సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, అజయ్ కల్లాం నిత్యం పత్రికా, రాజకీయ సమావేశాలు బాహాటంగా నిర్వహిస్తూ ప్రతిపక్ష నేతలపై ఇష్టానుసారంగా విమర్శలు చేస్తుంటే చర్యలపై ఎందుకు తాత్సారం చేస్తున్నారు? వీటన్నింటిని చూస్తు మౌనంగా ఉంటూ ఎన్నికల సంఘం ప్రేక్షకపాత్ర వహిస్తే ఎన్నికల్లో పారదర్శకత, స్వేచ్ఛ ఎలా ఉంటుంది? ఇలా అయితే అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు ఎలా లభిస్తాయో ఆలోచించాలి.ఎన్నికలు కమిషన్ పరిధిలో పనిచేయాల్సిన అధికారగణం జగన్ సేవలో తరిస్తున్నారు. నిరుపేదలకు ప్రతి నెలా ఒకటవ తేదీనే ఇవ్వాల్సిన పెన్షన్ ను కావాలనే జాప్యం చేసి పెన్షన్ దారులను అనేక రూపాల్లో ఇబ్బందుల పాలుచేసి 33 మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావిస్తున్నారు. ఇందుకు పూర్తిబాధ్యుడైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోలేదు?

# భారత్‌లో తొలి ఆల్-ఎలక్ట్రిక్ బిఎం డబ్ల్యూ ఐ5 కార్

భారత్లో మొట్టమొదటి బిఎం డబ్ల్యూ ఐ5 అందుబాటులోకి వచ్చింది. ఈ ఆల్-ఎలక్ట్రిక్ స్పోర్టీ ఎగ్జిక్యూటివ్ సెడాన్ సొగసైన ఉనికి, వినూత్న సాంకేతికత మరియు డైనమిక్ పనితీరుతో ముందుంది. బిఎమ్డబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ మిస్టర్. విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ, మొట్టమొదటి బిఎం డబ్ల్యూ ఐ5 ఎం60 ఎక్స్డ్రైవ్ తో, మీరు పూర్తిగా విద్యుద్దీకరణ అనుభవానికి తక్కువ ఏమీ ఆశించలేరు. ఇది ఎనిమిది తరాల స్పోర్టియెస్ట్ ఎగ్జిక్యూటివ్ సెడాన్ యొక్క వారసత్వాన్ని కలిపిస్తుం ది భారతీయ లగ్జరీ ఎలక్ట్రిక్ మొబిలిటీ సెగ్మెంట్లో మా నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆధునిక యుగానికి ఉల్లాసాన్ని నిర్వచించే రాజీలేని పనితీరుతో, ఇది హద్దులేని ఉత్సాహం మరియు అసమానమైన థ్రిల్ల కోసం రూపొందించబడిన అనుభవం అన్నారు.





## స్కాలర్‌షిప్‌లతో యుఎస్‌ఏలో బిటెక్

హైదరాబాద్ : గత సంవత్సరం అంటే , 2023లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో భారతదేశం ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇయర్ ఆన్ ఇయర్ 35% పెరుగుదలతో 2024 నాటికి 2 మిలియన్ల విద్యార్థుల మైలురాయిని చేరుతుందని అంచనా వేయబడింది. స్కాలర్షిప్లతో బి టెక్ చదివేందుకు మీ పిల్లలను మీరు పంపాలనుకుంటే టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీని చూడండి. ఇది హైదరాబాద్లోని ఒక జూనియర్ కళాశాల, ఇది యుఎస్ఏ లో బి టెక్ డిగ్రీని సాధించాలని కోరుకుంటున్న 11వ 12వ తరగతి విద్యార్థులకు సమ్మిళిత అభ్యాస సహాయాన్ని అందిస్తుంది.

వారి ప్రోగ్రామ్ మీకు అవసరమైన ప్రతిదాన్ని కవర్ చేస్తుంది; 11వ 12వ తరగతి పాఠ్య అంశాల నుండి ప్రారంభించి, శాట్ మరియు ఐఈఎల్ టిఎస్ లేదా టోఫెల్ కోసం పరీక్ష తయారీ, అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలకు అప్లికేషన్ మద్దతు, వీసా సహాయం, ఉత్తమ స్కాలర్షిప్ అవకాశాలను కనుగొనడంలో క్రమబద్ధమైన విధానం (విద్యార్థికి మెరిట్ ఆధారిత లేదా అవసరాల ఆధారిత, ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర స్కాలర్షిప్లు అందుకోవటం లో సహాయం ) మరియు 11వ మరియు 12వ తరగతిలో యుఎస్ఏ కు అధ్యయన పర్యటనలకు కూడా సహాయ పడుతుంది.

### టొయోటా కిర్లోస్కర్ నుంచి
## కొత్త గ్రేడ్ టొయోటా రూమియన్



బెంగుళూరు టొయోటా కిర్లోస్కర్ మోటర్అ ధికారికంగా టొయోటా రూమియన్ కొత్త గ్రేడ్ జి-ఏటి ధరతో పాటు ఈ-సిఎన్జి బుకింగ్లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జి-ఏటివేరియంట్ దాని సాటిలేని స్థలం , సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన మరియు ప్రీమియం బాహ్య డిజైన్తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. తాజా ఆఫరింగ్ ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11,000/- బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృఎత డీలర్షిప్లలో లేదా ఆన్లైన్లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ , శబరి మనోహర్, టొయోటా రూమియన్ లైనప్కి కొత్త గ్రేడ్ను జోడించడానికి మేము సంతోషిస్తున్నాము, జి-ఏటివేరియంట్ బుకింగ్లు ఇప్పుడు తెరవబడ్డాయి. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టయోటా రూమియన్ కస్టమర్లలో ఉత్సాహన్ని సృఎష్టించింది. ఆరోగ్యకరమైన బుకింగ్లకు దారితీసింది. మా విలువైన కస్టమర్లు చూపిన ప్రేమ మరియు నమ్మకాన్ని మేము ఎంతో అభినందిస్తున్నాము.

## టాటా కెమికల్స్ ఏకీకృత ఆదాయం 8% తగ్గుదల

టాటా కెమికల్స్ లిమిటెడ్ మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఏకీకృఎత ప్రాతిపదికన, పూర్తి సంవత్సరానికి, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం ఛ 16,789 కోట్లతో పోలిస్తే ఛ 15,421 కోట్లకు చేరుకుంది. ఈ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, టాటా కెమికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముకుందన్ మాట్లాడుతూ, డిటర్జెంట్ మరియు కెమికల్ రంగాల నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా భారతదేశంలో సోడా యాష్కి మొత్తం డిమాండ్ స్థిరంగా ఉంది. సంవత్సరంలో, ఉప్పు ఉత్పత్తి అమ్మకాలు అత్యధిక స్థాయిలో ఉన్నాయి. మ్యూట్ చేయబడిన డిమాండ్ మరియు మార్జిన్ ఒత్తిడి కారణంగా యూరోపియన్ సోడా యాష్ మార్కెట్ ఒత్తిడిలో ఉంది, ఇది యుకె లో ఛ 963 కోట్లకు ఒకసారి నగదు రహిత ఛార్జీకి దారితీసింది. మార్కెట్ కారకాల కారణంగా ప్రతికూల ధరల కదలిక ఉన్నప్పటికీ, కంపెనీ మొత్తం అమ్మకాల పరిమాణం మునుపటి త్రైమాసికంతో పోలిస్తే వరుసగా పెరిగింది. మేము వివేకవంతమైన బ్యాలెన్స్ షీట్ను నిర్వహిస్తూనే, కస్టమర్ ఎంగేజ్మెంట్ మరియు స్థిరమైన పనితీరుపై దృఎష్టి సారిస్తామన్నారు.

### ఆల్టర్నేటివ్ ఫిక్స్‌డ్ ఇన్‌కమ్
## ఇన్వెస్ట్‌మెంట్స్ లీడర్ ఆల్ట్‌గ్రాఫ్

బెంగుళూరు : పరి శ్రమ-మొదటి ఎత్తుగ ́డలో, ఫిన్టెక్ స్థిర ఆదాయ ప్రత్యామ్నాయ పెట్టుబడి ప్లాట్ఫారమ్, ఆల్ట్ గ్రాఫ్ అనేక రకాలైన పెట్టుబ డిదారుల నష్టాలకు అనుగుణంగా 5 ఇన్వాయిస్ తగ్గింపు స్థిర ఆదాయ పరిష్కారాలను ప్రారంభించింది. ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ అనేది ఖాతాదారులకు ఇప్పటికే డెలివరీ చేయబడిన వస్తువుల కోసం వారి చెల్లించని ఇన్వాయిస్లను ట్యాప్ చేయడానికి వ్యాపారాలు ఎంచుకున్న ఫైనాన్సింగ్ యొక్క ఒక రూపం, తద్వారా వారు తమ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను నిర్వహించగలరు. ముఖ్యంగా, ఇది పోస్ట్-సేల్స్ ఫండింగ్. పెట్టుబడి పదవీకాలం సాధారణంగా 30 - 90 రోజులు, వార్షిక ఐఆర్ఐఆర్ 10% - 14%. పెట్టుబడిదారులు తమ మొత్తం పెట్టుబడి పోర్ట్ఫోలియోలో భాగంగా పరిగణించగల గొప్ప స్వల్పకాలిక స్థిర ఆదాయ పెట్టుబడి పరిష్కారాలు. ఆల్ట్ గ్రాఫ్ రిస్క్ లేని పెట్టుబడిదారుల కోసం ఉద్దేశించబడింది మరియు ఖాతాదారుల నుండి అన్ని తిరిగి చెల్లింపులపై ఎస్క్రో నియంత్రణతో ప్రిన్సిపాల్ మరియు వడ్డీ రెండింటినీ కవర్ చేసే 100% సురక్షిత బ్యాంక్ గ్యారెంటీతో వస్తుంది. క్లయింట్లు చెల్లించలేని అధ్వాన్నమైన దృఎష్టాంతంలో, నిర్దిష్ట వ్యవధిలో పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించడానికి బ్యాంక్ గ్యారెంటీని ప్రారంభించడానికి చురుకైన చర్యలు తీసుకోబడతాయి.

### డ్రైవింగ్ విక్షిత్ భారత్ ప్రగతి రాయబారులతో
# నిర్మలా సీతారామన్ మాటా మంతి

హైదరాబాద్ : భారత ప్రభుత్వంలోని కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ గీతం యూనివర్సిటీ వైజాగ్ క్యాంపస్లో విక్షిత్ భారత్ అంబాసిడర్ క్యాంపస్ డైలాగ్ కార్యక్రమానికి కీలకోపన్యాసం చేశారు. విక్షిత్ భారత్ వైపు భారతదేశాన్ని పురోగమించడంలో గత దశాబ్దంలో సాధించిన అద్భుతమైన పురోగతిని ఆమె వివరించారు. దేశం యొక్క గణనీయమైన పరివర్తనకు ఉత్ప్రేరకాలుగా మారుతూ, ప్రజలు నడిచే ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని ఆమె ప్రేక్షకులను కోరారు.

కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ శ్రీభరత్ మతుకుమిల్లి స్వాగతోపన్యాసం చేసి కేంద్ర మంత్రిని సత్కరించారు. తన ప్రసంగంలో, కేంద్ర మంత్రి విక్షిత్ భారత్ అంబాసిడర్లుగా మారాలని మరియు విక్షిత్ భారత్ ప్రయాణాన్ని నడిపించాలని విద్యార్థులను ప్రేరేపించారు, అదే సమయంలో దేశం యొక్క మార్పు మరియు అభివృఎద్ధికి డ్రైవర్లుగా వారి సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. సంవత్సరాలుగా భారతదేశం యొక్క ఆర్థిక వృఎద్ధి గురించి మాట్లాడుతూ, ప్రజల



జీవితాలను మెరుగుపరిచేందుకు భారతదేశం యొక్క స్వంత ప్రయత్నాలు జరుగుతున్నాయి, కానీ అవి ప్రభావవంతంగా లేవు.

మేము మా ఆర్థిక వ్యవస్థను ఆదేశించిన విధానం కారణంగా మనమందరం ఉక్కిరిబిక్కిరి అయ్యాము. అందరికీ ఒకే పరిమాణానికి సరిపోయే పరిష్కారాలు ఇవ్వబడ్డాయి. ఆ తర్వాత 1991లో ఆర్థిక వ్యవస్థను తెరవాలని నిర్ణయించుకున్నాం. కొత్త అవకాశాలు వచ్చాయి, విదేశాల నుండి మరిన్ని వనరులు వచ్చాయి, ఇది మమ్మల్ని మార్చడానికి మరియు ఎదగడానికి కారణమైంది.

అయినప్పటికీ, జరగగల చాలా విషయాలు జరగలేదు. తెరవడం కూడా భారతదేశానికి సహాయం చేయలేదని మేము గ్రహించామున్నారు. 2014 కి ముందు, చెడు విధానాలు మరియు అవినీతికి పదేళ్లు పోయాయి. 2004లో ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థ క్షీణించింది. 2004లో 12వ స్థానం నుంచి 2014లో 10వ స్థానానికి చేరుకుంది, ఆ పది చీకటి సంవత్సరాల్లో మనం కేవలం రెండు పాయింట్లు మాత్రమే ఎందుకు ఎగబాకాము? దూరదృఎష్టి గల ప్రధానమంత్రి నాయకత్వంలో భారతదేశం 5వ ర్యాంక్కు ఎగబాకింది. అతను అన్ని అవినీతిని ఆపివేసాడు మరియు కోవిడ్ ఉన్నప్పటికీ, మేము 5వ స్థానానికి చేరుకున్నాము. అతని మూడవ టర్మ్లో, భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని వివరించారు.

# వారీ ఎనర్జీస్ లిమిటెడ్‌తో సోలార్ మాడ్యూల్ ఒప్పందం

ముంబై : అతిపెద్ద సోలార్ పివి మాడ్యూల్స్ దేశవు అతిపెద్ద తయారీదారు వారీ ఎనర్జీస్ లిమిటెడ్ 12 గెగావాట్స్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ స్వీకరణను సగర్వంగా ప్రకటించింది. 400 మెగావాట్స్ మాడ్యూల్ సరఫరా ఒప్పందం కోసం గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ లిమిటెడ్ నుండి. విల్ సమీపంలోని 2,375 మెగావాట్స్ రీ పార్క్ కోసం అధునాతన బైఫేషియల్ టెక్నాలజీని కలిగి ఉన్న సోలార్ పివి మాడ్యూల్స్ ఖవ్డా, గ్రేట్ రాన్ ఆఫ్ కచ్, గుజరాత్లో సమగ్ర సరఫరా ఒప్పందంలో ఉంది. వారీ ఎనర్జీస్ లిమిటెడ్, ఈ సోలార్ పివి మాడ్యూళ్ల తయారీ, టెస్టింగ్, ప్యాకింగ్ మరియు రవాణాను చేపడుతుంది, అదే సమయంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ప్రాజెక్ట్ను సకాలంలో అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి మాడ్యూల్, ఏఎల్ఎంఎం కేటగిరీ స్పెసిఫికేషన్లు మరియు 540 డబ్ల్యూపి నుండి 570 డబ్ల్యూపి వరకు సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, ఇది సరైన పనితీరు, మన్నిక మరియు సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది. వారీ ఎనర్జీస్ లిమిటెడ్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హితేష్ చిమన్లాల్ దోషి మాట్లాడుతూ దేశం యొక్క పునరుత్పాదక ఇంధన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచిన ఈ ప్రాజెక్ట్లో జిఐపిసిఎల్ తో సహకరించడం మాకు గౌరవంగా ఉంది, ఈ చొరవ దేశీయ తయారీని ప్రోత్సహించడానికి, ఉపాధిని కల్పించడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. , మరియు దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక శక్తి లక్ష్యాలకు



మద్దతివ్వండి, అదే సమయంలో శ్రేష్ఠత ప్రమాణాలను నిలబెట్టడం. అన్నారు.

# మే 6న ఇండెజీన్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్



ముంబై : ఇండెజీన్ లిమిటెడ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ )ని సోమవారం, మే 06, 2024, 2024న ప్రారంభించాలని ప్రతిపాదించింది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ బుధవారం, మే 08, 2024. . యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ అనేది బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ముందు ఒక పని దినం, అంటే శుక్రవారం, మే 03, 2024. ఆఫర్ ప్రైస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు ఛ430 నుండి ఈక్విటీ షేరుకు ఛ452కి నిర్ణయించబడింది. కనిష్టంగా 33 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 33 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ఆఫర్లో ఛ 7,600 మిలియన్ (తాజా ఇష్యూ) వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు 1,618 షేర్లతో కూడిన గరిష్టంగా 23,932,732 ఈక్విటీ షేర్ల (ఆఫర్డ్ షేర్లు) అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. ఈ ఆఫర్లో అర్హతగల ఉద్యోగులు సబ్స్క్రిప్షన్ కోసం గరిష్టంగా ఛ125 మిలియన్ల వరకు ఈక్విటీ షేర్ల రిజర్వేషన్ను కలిగి ఉంటుంది. తక్కువ ఆఫర్ చేసిన ఉద్యోగుల రిజర్వేషన్ భాగం ఇకపై నెట్ ఆఫర్గా సూచించబడుతుంది. ఎంప్లాయీ రెస్లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్కి ఛ30 తగ్గింపు అందించబడుతోంది.

# స్టార్టప్‌ల కోసం వైఈఏ 500 మిలియన్ ఫండ్

హైదరాబాద్ : యంగ్ ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ మరియు మాగ్నిఫిక్ క్యాపిటల్ ట్రస్ట్ లు భారతీయ స్టార్టప్లలో రూ. 500 మిలియన్ల వరకు పెట్టుబడి పెట్టడానికి డాక్టర్ ఎ వేలుమణితో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. థైరోకేర్ సృఎష్టికర్త డా. వేలుమణి, జ్యూరీగా మరియు స్టార్టప్ తమిజాలో పెట్టుబడిదారుగా, అతను నూతన తరవు కంపెనీలను ఎంచుకోవడానికి, పెట్టుబడి పెట్టడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి ప్రణాళిక చేస్తున్నందున తన అపారమైన అనుభవాన్ని మరియు నైపుణ్యాన్ని ఆయన తీసుకువచ్చారు. ఏప్రిల్ 27న హైదరాబాద్లో జరిగిన వైఈఏ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ప్రకటన చేయబడింది మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పురోగతిని సాధించేందుకు సంస్థ చేస్తున్న కృఎషిని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ సందర్భంగా యంగ్ ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సుభాకర్ ఆలపాటి మాట్లాడుతూ, ఈ కొత్త ఫండ్ ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించే మా ప్రయాణంలో ఒక మైలురాయిని



సూచిస్తుంది. గత దశాబ్ద కాలంలో , పెట్టుబడులు మరియు మార్గదర్శకత్వం ద్వారా స్టార్టప్లకు మద్దతు ఇవ్వడంలో వైఈఏ కీలకంగా ఉంది . ఈ కార్యక్రమంతో, భారతదేశ స్టార్టప్ ల్యాండ్స్కేప్పై మా ప్రభావాన్ని మరింత విస్తరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు.

# ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నికర లాభం 21% పెరిగింది

ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ వి వైద్యనాథన్ మాట్లాడుతూ... బ్యాంక్ వద్ద క్రెడిట్ ప్రత్యామ్నాయాలతో సహా మొత్తం డిపాజిట్లు మరియు అడ్వాన్సుల 4,00,000 కోట్లు మార్క్ ను అధిగమించామని వెల్లడిస్తుండటం చాలా సంతోషంగా వుంది.

మాకు మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆస్తి నాణ్యతను మా చరిత్రలో అత్యల్ప జిఎన్పిఏ మరియు ఎన్ఎన్పిఏ వరుసగా 1.88% మరియు 0.60% వద్ద కొనసాగుతున్నాయి. జిఎన్పిఏ మరియు ఎన్ఎన్పిఏలలో ఎప్పటికప్పుడు ఉత్తమంగా కొనసాగించడం కొనసాగుతుంది. అన్ని లెగసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లోన్లు పూర్తిగా పైన పేర్కొన్న వాటికి సంబంధించినవి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాలను మినహాయిస్తే, జి ఎన్పిఏ మరియు ఎన్ఎన్పిఏ వరుసగా 1.55% మరియు 0.42% మాత్రమే. అన్ని అసెట్ నాణ్యత పారామీటర్లు స్థిరంగా ఉన్నాయి. మా డిపాజిట్ రైజింగ్ ఫ్రాంచైజీ మా అతిపెద్ద బలం. మా కాసా నిష్పత్తి దాదావు 47%తో పరిశ్రమలో అత్యుత్తమంగా కొనసాగుతోంది. ఆర్థిక సంవత్సరం 2024కి మా ఇంక్రిమెంటల్ క్రెడిట్ టు డిపాజిట్ రేషియో 76% వద్ద తక్కువగా ఉంది. సిడి నిష్పత్తి 98.4%కి తగ్గింది, అంటే మొదటిసారిగా 100% కంటే తక్కువగా ఉంది మరియు దీనిని ఆర్థిక సంవత్సరం 2025కి మరింత తగ్గించాలని మేము భావిస్తున్నామన్నారు.

# రెన్యూఎక్స్ 2024లో ఎస్ఎంఏ ఇండియా ఫ్లాగ్‌షిప్ ఆఫర్

హైదరాబాద్: ఫోటోవోల్టాయిక్ మరియు స్టోరేజ్ సిస్టమ్స్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఎస్ఎంఏ ఇండియా, 2024 ఏప్రిల్ (26-27) నుండి హైదరాబాద్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఎక్స్పోజిషన్స్లో ఇటీవల ముగిసినరెన్యూఎక్స్ 2024 ఈవెంట్లో తన అత్యాధునిక ఆవిష్కరణలను ప్రదర్శించింది. మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన పరిష్కారాల పురోగతిలో ఈ సంఘటన ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ఈ సంవత్సరం రెన్యూఎక్స్ 2024లో మేము అందుకున్న స్పందన మరియు నిశ్చితార్థం స్థాయికి మేము పూర్తిగా థ్రిల్ అయ్యాము అని కరణ్ సింగ్ అన్నారు. భారత మార్కెట్ యొక్క అభివృఎద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా, ఎస్ఎంఊ సాంకేతికత ఏ సౌరశక్తి పోర్ట్ఫోలియోలో సజావుగా కలిసిపోయి, మెరుగు పరచగలదో ప్రదర్శించ డానికి ఇది ఒక అద్భుత మైన వేదిక.

రెన్యూఎక్స్ 2024లో ఎస్ఎం ఏభారతదేశం యొక్క ఉనికి ఆవిష్కరణ మరియు సహకార చర్చల కు కొత్త బెంచ్మార్కును సెట్ చేసింది. పునరుత్పాదక ఇంధన పరిశ్రమ, సుస్థిర శక్తికి భారతదేశం యొక్క పరివర్తనకు తోడ్పడే నమ్మకమైన మరియు సమర్థవంతమైన సౌర సాంకేతిక పరిష్కారాలను అందించడంలో



ముందుండడానికి కంపెనీ కట్టుబడి ఉంది మరియు మరింత పునరుత్పాదక భవిష్యత్తును అందించడానికి మేము ఎదురుచూస్తున్నాము. అన్నారు.

### పుష్కరఘాట్ వద్ద
## ఆలయాన్ని పునర్నిర్మించిన ప్రసాద్ చలవాడి



విజయవాడ : విజయవాడలోని పుష్కరఘాట్ వద్ద పునర్నిర్మించిన శనీశ్వర, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా 'విగ్రహ ప్రతిష్ట' కార్యక్రమాన్ని సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ (ఎస్ఎస్కెఎల్) మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి, ఆయన సతీమణి చలవాడి వెంకట ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మరియు ఇతర పూజా కార్యక్రమాలను శ్రీ సచ్చిదానంద సరస్వతి మార్గనిర్దేశనంలో చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం దర్శనం కోసం భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లతో పాటు ప్రమోటర్లను ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ విజయవాడ ప్రజలకు ఈ దేవాలయం తప్పకుండా శాంతి, సంపద , ఆరోగ్యం మరియు అదృఎష్టాన్ని ప్రసాదిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడులో విస్తృఎత శ్రేణిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎస్ఎస్కెఎల్ అల్ట్రా-ప్రీమియం మరియు ప్రీమియం చీరలు, లెహంగాలు మరియు పురుషులు మరియు పిల్లల ఎత్నిక్ వస్త్రాలతో సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది.

### కాకినాడ వద్ద కోరమాండల్ ఫాస్ఫరిక్ యాసిడ్
## సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్ల ఏర్పాటు

భారతదేశంలోని సుప్రసిద్ధ వ్యవసాయ పరిష్కారాల ప్రదాత అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో ఫాస్ఫరిక్ యాసిడ్ -సల్ఫ్యూరిక్ యాసిడ్ కాంప్లెక్స్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రాజెక్ట్ కార్యాచరణను ప్రారంభించింది. 26 ఏప్రిల్ 2024న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, అరుణ్ అలగప్పన్, శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. న్యూట్రియంట్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్ గ్లోబల్ టెక్నాలజీ భాగస్వాములతో కీలక ఒప్పందాలపై సంతకం చేశారు.



రూ. 1000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్ట్ రెండేళ్లలో ప్రారంభించబడుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం, విశాఖపట్నం మరియు ఎన్నూర్లోని కంపెనీ ఎరువుల కర్మాగారాలు క్యాప్టివ్ సల్ఫ్యూరిక్ మరియు ఫాస్ఫరిక్ యాసిడ్ సౌకర్యాలతో పూర్తిగా అనుసంధానించబడ్డాయి మరియు కాకినాడలో ప్రతిపాదిత విస్తరణ ప్రణాళిక ఈ యూనిట్ను కూడా సమీకృఎత కాంప్లెక్స్గా మారుస్తుంది. సుమారు 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో, కోరమాండల్ యొక్క కాకినాడ ప్లాంట్ భారతదేశంలో రెండవ అతిపెద్ద ఫాస్ఫటిక్ ఎరువుల సౌకర్యం గా నిలుస్తుంది మరియు దేశం ఎపికె ఎరువుల ఉత్పత్తిలో దాదావు 15%కి తోడ్పాటు అందిస్తుంది. ఈ ప్లాంట్ సదుపాయం లెక్కలేనన్ని విభిన్న జాతుల పక్షులకు ఆవాసంగా కూడా పనిచేస్తుంది, అదే సమయంలో జీవవైవిధ్యం మరియు పర్యావరణ వ్యవస్థ పరిరక్షణకు గొప్పగా దోహదపడుతుంది.

### 57% శాతం పెరిగిన
## పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ నికర లాభం

ఈ ఆర్థిక సంవత్సరంలో 2023-24లో, కంపెనీ వివిధ వ్యాపార మరియు ఆర్థిక పారామితులలో గణనీయమైన పురోగతిని సాధించిందని పనితీరుపై వ్యాఖ్యానిస్తూ పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సిఇఒ మిస్టర్ గిరీష్ కౌస్గి అన్నారు: హక్కుల ఇష్యూ ద్వారా విజయవంతంగా నిధుల సమీకరణ పూర్తి కావడం మా వాటాదారుల విశ్వాసాన్ని నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, అధిక దిగుబడినిచ్చే సరసమైన విభాగంలోకి మా విస్తరణ మరియు మా రిటైల్ లోన్ బుక్ వృఎద్ధి విభిన్న మార్కెట్ అవసరాలను తీర్చడంలో మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. కొత్త శాఖల ప్రారంభంతో, మేము మా పరిధిని విస్తరించడమే కాకుండా టైర్ 2 2 మార్కెట్లలో మా ఉనికిని బలోపేతం చేసుకున్నాము. మేము ఆస్తి నాణ్యతలో చెప్పుకోదగ్గ మెరుగుదలని చూశాము, ఇది సంవత్సరానికి 57% తగ్గింది. మేము ముందుకు సాగుతున్నప్పుడు, ఆశించిన వృఎద్ధి మరియు లాభదాయకతను సాధించడానికి మా ప్రాథమిక అంశాలు మాకు మంచి స్థానాన్ని ఇస్తాయని మేము ఆశావాదంతో ఎదురుచూస్తున్నామని వివరించారు.

## భారత్‌కు భారీగా పెరిగిన చైనా ఎగుమతులు

న్యూఢిల్లీ: చైనా పెద్ద ఎత్తున తన సరుకులను భారత్లో కుమ్మరిస్తోంది. గత 15 సంవత్సరాలుగా చైనాకు మన ఎగుమతులు 1,600 కోట్ల డాలర్లు మించడం లేదు. అయితే ఇదే సమయంలో చైనా నుంచి మన పారిశ్రామిక వస్తువుల దిగుమతులు 7,030 కోట్ల డాలర్ల నుంచి 10.100 కోట్ల డాలర్లకు పెరిగినట్టు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) తెలిపింది. ప్రస్తుతం మన దేశ పారిశ్రామిక వస్తువుల దిగుమతుల్లో చైనా వాటా 30 శాతం. పదిహేనేళ్ల క్రితం ఇది 21 శాతం మాత్రమే. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నా, చైనా నుంచి దిగుమతులు భారీగా పెరగడం విశేషం.

## టి గ్లోస్‌ను ఆవిష్కరించిన టయోటా

బెంగుళూరు ... టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రై. తన విప్లవాత్మక కార్ కేర్ బ్రాండ్, టి గ్లోస్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది కార్ల వివరాల ప్రపంచంలోకి బ్రాండ్ యొక్క ముందడుగును సూచిస్తుంది. భారతదేశంలోని కస్టమర్లలో అధిక నాణ్యత మరియు విశ్వసనీయమైన కార్ డిటైలింగ్ సేవలకు వేగంగా పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందనగా, టయోటా కిర్లోస్కర్ మోటార్కార్ల సంరక్షణ పరిశ్రమను టయోటా వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన దాని సమగ్ర శ్రేణి పరిష్కారాలతో పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది.

మే 1, 2024 నుండి, భారతదేశంలోని ప్రతి అధీకృఎత టయోటా డీలర్షిప్ వద్ద టి గ్లోస్ అందించబడతాయి. ఇది అత్యంత ప్రొఫెషనల్ పద్ధతిలో డెలివరీ చేయబడిన నాణ్యమైన కార్ కేర్ సొల్యూషన్లకు అనుకూలమైన యాక్సెస్ను కస్టమర్లకు అందిస్తుంది, ఇది సంతోషకరమైన యాజమాన్య అనుభవాన్ని అందిస్తుంది. టి గ్లోస్ బ్రాండ్ క్రింద ఏ కార్ల తయారీదారు అయినా ముందుగా పరిశ్రమగా వాహనం రూపాన్ని లోపల మరియు వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను అందిస్తుంది. ఇందులో సిరామిక్ కోటింగ్, అండర్ బాడీ కోటింగ్, సైలెన్సర్ కోటింగ్ మరియు ఇంటర్నల్ ప్యానెల్ ప్రొటెక్షన్ ఉన్నాయి. ఈ చికిత్సలు వాహనాల సౌందర్య ఆకర్షణను పెంపొందించడమే కాకుండా పర్యావరణ అంశాలకు వ్యతిరేకంగా నిర్దిష్ట స్థాయి రక్షణను కూడా అందిస్తాయి.

టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, టి గ్లోస్ ని ఆవిష్కరించినందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది టయోటా కిర్లోస్కర్ మోటార్ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కిచెప్పే వినూత్న మరియు పరిశ్రమలో మొదటి వెంచర్. 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీకి. నాణ్యమైన వాహన నిర్వహణకు ప్రాధాన్యతనిచ్చే కార్ల యజమానుల మధ్య పెరుగుతున్న ట్రెండ్ని మేము చూస్తున్నాము మరియు టి గ్లోస్ వారి కార్లను అద్భుతమైన స్థితిలో ఉంచడంలో సహాయపడటం ద్వారా వారి అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. అని అన్నారు.

# వ్యక్తుల ప్రయోజనాల కోసం మాదగ్గరకి వస్తారా?

**సందేశ్ఖాలీ కేసులో దీదీ ప్రభుత్వానికి సుప్రీం మందలింపు**

న్యూఢిల్లీ: సందేశ్ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరవున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది.
ప్రస్తుతం సందేశ్ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది.రేషన్ బియ్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# ఎండ్ల విక్రేత మహిళను కలిసిన మోడీ..



- మోహిని గౌడపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛభారత్ కోసం ఆమె అమోఘం
- ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేస్తున్నారు
- సిరసి పర్యటనలో ప్రధాని మోడీ

సిరసి: ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తాజాగా ఓ వీధి వ్యాపారితో ముచ్చటించారు. కర్ణాటక లోని సిరసి పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడ స్థానికంగా పండ్లు విక్రయించుకునే మోహిని గౌడ అనే మహిళతో మాట్లాడారు. స్వచ్ఛభారత్ కోసం ఆమె చేస్తున్న పనిని కొనియాడారు.
ఎవరీ మోహిని గౌడ..మోహిని స్వస్థలం ఉత్తర కన్నడ జిల్లా అంకోలాకు చెందిన హాలక్కి ప్రాంతం. అంకోలా బస్టాండ్లో ఆమె బుట్టలో పండ్లు విక్రయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అందరిలాగా కవర్లలో కాకుండా ఆకుల్లో పండ్లను అమ్ముతున్నారు. కొందరు ప్రయాణికులు పండ్లను కొని తిన్న తర్వాత ఆకులను అక్కడే పడేసి వెళ్లిపోవడం మోహిణి చాలాసార్లు గమనించారు. ఎవరికో చెప్పడం ఎందుకని భావించిన ఆమె ఆ వ్యర్థాలను తానే సేకరించి చెత్త బుట్టలో వేయడం మొదలుపెట్టారు. చెట్ల నుంచి రాలిన ఆకులనూ ఊడ్చి పడేస్తున్నారు.కొద్ది రోజుల క్రితం ఆదర్శ్ హెగ్డే అనే వ్యక్తి ఆమె చేస్తున్న పనిని చూసి వీడియో తీసి సోషల్మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్తా వైరల్గా మారింది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కూడా ఆ వీడియోను రీపోస్ట్ చేస్తూ మోహినిని ప్రశంసించారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న నిశ్శబ్ద హీరోలు వీరేనంటూ కొనియాడారు.ఎలాంటి స్వార్థం లేకుండా, ఏ ఫలితాన్నీ ఆశించకుండా ఆమె చేస్తున్న ఈ పని నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. మోహిని గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ గురువారం సిరిసి పర్యటన సమయంలో ఆమెను హెలిప్యాడ్ వద్ద కలిశారు. స్వచ్ఛ భారత్ కోసం ఆమె చేస్తున్న కృషి నేటితరానికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఈ వీడియోను ఆదర్శ్ హెగ్డే ఎక్స్లో పోస్ట్ చేశారు.

## కెనడా ప్రధాని ట్రూడో సమక్షంలో ఖలిస్థానీ నినాదాలు



టొరంటో: కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రసంగిస్తుండగా.. కొందరు ఖలిస్థానీ అనుకూల నినాదాలు చేశారు. ఖల్సా దినోత్సవాల్లో ఈ పరిణామం చోటుచేసుకోవడం కలకలం రేపింది. టొరంటోలో ఆదివారం ఖల్సా డే పరేడ్ నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని ట్రూడోతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా హాజరయ్యారు.
ఈ సందర్భంగా సిక్కు కమ్యూనిటీని ఉద్దేశించి ట్రూడో ప్రసంగిస్తుండగా కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు నినాదాలు చేయడం వివాదాస్పదంగా మారింది. ప్రధాని మాట్లాడుతుండగా వారు ఖలిస్థానీ జిందాబాద్ అని అరుస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. అయితే, ట్రూడో వారిని పట్టించుకోకుండా తన ప్రసంగాన్ని కొనసాగించారు. సిక్కుల హక్కులు, స్వేచ్ఛను మేం ఎల్లప్పుడూ రక్షిస్తాం. మీరు స్వదేశంలోని మీ కుటుంబసభ్యులను చూసేందుకు వీలుగా భారత్, కెనడా మధ్య విమాన రాకపోకలను మరింత పెంచేందుకు కృషి చేస్తాం అని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు.
ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ గతేడాది ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న విషయం తెలిసిందే. దీనిపై కెనడా దర్యాప్తు చేపట్టగా.. ఈ ఆరోపణలను దిల్లీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అట్టావాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను లక్ష్యంగా చేసుకుని కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు.. భారత వ్యతిరేక నినాదాలు చేయడం కలకలం రేపింది.

# ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం సీరియస్



న్యూఢిల్లీ... ఆంధ్రప్రదేశ్ లో ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడింది. జేపీ పవర్ వెంచర్స్ వర్సెస్ నాగేంద్రకుమార్ కేసు విచారణ సందర్భంగా.. ఇసుక అక్రమ తవ్వకాలపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్ ధర్మాసనం విచారణ చేసింది. వెంటనే పర్మిషన్ లేని ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని అనుమతులు ఉన్న చోట కేవలం మాన్యువల్ గా మాత్రమే ఇసుకను తీయాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎన్జీటిని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్రమ ఇసుక తవ్వకాలు జరపడం లేదని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని కాంట్రాక్ట్ సంస్థ జేపీ వెంచర్స్కు కూడా ఆదేశాలు జారీచేసింది.

**ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలన్న పిటిషనర్**

పిటీషనర్ నాగేంద్ర కుమార్ అక్రమ ఇసుక తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించింది. పిటీషనర్ ఫిర్యాదులపైన వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసం ఆదేశాలు జారీ చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా చర్యలు తీసుకోవాలని ఆదేసించింది. తదుపరి విచారణ మే 10కి వాయిదా వేసింది. ఎన్నికలు ఉన్నందున అఫిడవిట్ దాఖలుకు సమయం ఎక్కువ కావాలని రాష్ట్ర ప్రభుత్వ తరవు న్యాయవాది సుప్రీంకోర్టును కోరారు. కానీ సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎన్నికల కన్నా పర్యావరణ అంశాలే ముఖ్యమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**ఎన్జీటీ విచారణలో తేలింది ఏమిటంటే ?**

రాష్ట్రంలో కేవలం 40 రీచ్లలో మాత్రమే మాన్యువల్ మైనింగ్ కు అనుమతి ఉంది. అయినా, 500పైగా రీచ్లలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ నెల 19వ తేదీన మేం పర్యటించిన సమయంలో గోదావరి నది వద్ద అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతోందని ఎన్జీటీ విచారణలో తేలింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో జేసీబీలతో తవ్వకాలు సాగిస్తుండటాన్ని గుర్తించాం.గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక మైనింగ్ జరుగుతోంది. ఈ ఏడాది జనవరి 17, 19 తేదీల మధ్య మేం పరిశీలించినప్పుడు... జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ దాదాపు 2.2 టన్నుల కెపాసిటీ బకెట్ సైజు కలిగిన జేసీబీ, హిటాచీ యంత్రాలతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతోంది. రోజంతా ఎడతెరిపి లేకుండా ఈ తవ్వకాలు సాగుతున్నాయి. తవ్వకాలు జరుగుతున్న రీచ్లలో ఏ ఒక్కదానికీ పర్యావరణ అనుమతులు లేవు. రీచ్ల ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ మండలి అనుమతులూ తీసుకోలేదు. గనుల శాఖ నుంచి సంబంధిత రీచ్లను లీజుకు తీసుకున్నట్లు కూడా లేదని గుర్తించింది.

**ఇవీ ఎన్జీటీ ఉత్తర్వులు**

ఆంధ్రప్రదేశ్లో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గత ఏడాది తీర్పు ఇచ్చింది. మొత్తం 110 ఇసుక రీచ్లలో వెంటనే తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై నాగేంద్రకుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్పై విచారణ జరిపింది. సుప్రీం కోర్టు ఆదేశాలను ఎన్జీటీ తన తీర్పులో పేర్కొంది. భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కేవలం అరణియార్ నదిలోని పద్దెనిమిది ఇసుక రీచ్లకే పరిమితం కాదని వెల్లడించింది. తమ అదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, ట్రిబ్యునల్ తీర్పుకు వక్రభాష్యం చెప్పిందని అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను అమలు చేయాలని ఎన్జీటీ పేర్కొంది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది. ఇసుక అంశం ఏపీలో ఎప్పుడూ సంచలనంగా మారుతోంది. తాజాగా ఉత్తర్వులతో ఎన్నికల సమయంలో ఏపీ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా మారనుంది.

## ఇజ్రాయెల్ అధికారుల్లో.. ఐసీసీ అరెస్టు వారెంట్ల గుబులు!

**2014 నాటి గాజా యుద్ధం కేసులో వారెంట్లు జారీకి చాన్స్**



గాజా: గాజాపై విరుచుకుపడుతోన్న వేళ.. ఇజ్రాయెల్కు అంతర్జాతీయ నేర న్యాయస్థానం గుబులు పట్టుకుంది. 2014 నాటి గాజా యుద్ధం కేసులో తమ సైనిక అధికారులు, నేతలపై ఐసీసీ అరెస్టు వారెంట్లు జారీ చేయొచ్చన్న వార్తలపై ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ ఊహాగానాలపై కోర్టు నుంచి ఎటువంటి సూచనలు లేనప్పటికీ.. విదేశాంగశాఖ మాత్రం ఇతర దేశాల్లోని తమ దౌత్య మిషన్లకు ఈమేరకు సమాచారం అందించింది. న్యాయస్థానం ఈ చర్యలు తీసుకోకూడదని.. హమాస్, ఇతర మిలిటెంట్ గ్రూపులకు ఇవి నైతిక ప్రోత్సాహాన్ని అందిస్తాయని విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తెలిపారు. 2014 నాటి గాజా యుద్ధంలో ఇజ్రాయెల్, హమాస్ మిలిటెంట్లు యుద్ధనేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై అంతర్జాతీయ నేర న్యాయస్థానం మూడేళ్ల క్రితం విచారణను ప్రారంభించింది. పాలస్తీనియన్లు తమ భవిష్యత్తు దేశం కోసం కోరుతున్న భూభాగంలో ఇజ్రాయెల్ స్థావరాలను నిర్మించడం వంటి అంశాలనూ పరిగణనలోకి తీసుకుంది. ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీంఖాన్ గత డిసెంబర్లో ఈ వ్యవహారంపై మాట్లాడుతూ.. విచారణ వేగంగా, బలమైన సాక్ష్యాల ఆధారంగా చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో ముందుకుసాగుతోందని తెలిపారు. అయితే.. ఈ కేసులో వారెంట్ల జారీపై ఇటీవల కాలంలో ఎటువంటి సూచనలు ఇవ్వలేదు.
తమ దేశ ఆత్మరక్షణ హక్కును అణగదొక్కేందుకు ఐసీసీ చేసే ఏ ప్రయత్నాన్నీ ఎప్పటికీ అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల స్పష్టం చేశారు. మధ్య ప్రాచ్యవు ఏకైక ప్రజాస్వామ్య ప్రభుత్వం, ప్రపంచంలోని ఒకే ఒక్క యూదు దేశానికి చెందిన సైనికులు, అధికారులకు అరెస్టు బెదిరింపులు దారుణం. మేం దానికి తలొగ్గం అని పేర్కొన్నారు. వాస్తవానికి ఈ దేశం ఐసీసీ అధికార పరిధిని అంగీకరించలేదు. ఒకవేళ వారెంట్లు జారీ అయితే.. ఆ దేశ అధికారులను ఇతర దేశాల్లో అరెస్టు చేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే గాజాలో భీకర దాడులపై నిరసనలు వ్యక్తమవుతోన్న వేళ.. ఈ పరిణామం టెల్అవీవ్కు శరాఘాతంగా మారే అవకాశం ఉంది.
మరోవైపు.. ప్రస్తుతం కొనసాగుతోన్న యుద్ధంలో భాగంగా గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందా? అనే కోణంలో అంతర్జాతీయ న్యాయస్థానం విచారణ జరువుతోంది. అయితే.. ఈ ఆరోపణలను నెతన్యాహూ ప్రభుత్వం ఇప్పటికే కొట్టిపారేసింది. రెండు అంతర్జాతీయ న్యాయస్థానాలూ పక్షపాతంతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించింది. ఇదిలాఉండగా.. రఫా ప్రాంతంపై టెల్అవీవ్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా 22 మంది మృతి చెందారు. మృతుల్లో 5 రోజుల పసిపాప సహా ఐదుగురు చిన్నారులు, ఆరుగురు మహిళలు ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

# మోదీజీ.. ఇంకా మౌనమెందుకు?

- భాజపా-జేడీఎస్ పొత్తుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- కర్ణాటక ప్రచారంలో ప్రియాంక గాంధీ



బెంగళూరు: జేడీఎస్ నేత, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు సంబంధించినవిగా చెబుతున్న అసభ్యకర వీడియోల వ్యవహారం కర్ణాటక రాజకీయాల్లో దుమారం రేవుతోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో వెలుగుచూసిన ఈ ఘటనపై సొంత పార్టీనుంచే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని జేడీఎస్ ఎమ్మెల్యే శరణ్గౌడ కంద్కూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ అగ్రనాయత్వానికి లేఖ రాశారు. ఆ వీడియోలు ఇబ్బందికరంగా పరిణమించాయి. అవి పార్టీతో పాటు మీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి అని దేవెగౌడకు రాసిన లేఖలో పేర్కొన్నారు. అలాగే ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేతలు భాజపాపై విమర్శలు గుప్పిస్తున్నారు.
ఆయనపై భుజం మీద చేయివేసి ప్రధాని ఫొటో దిగారు. 10 రోజుల కిందట స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. వేదికపైనే ప్రశంసించారు. ఇప్పుడు ఆ కర్ణాటక నేత విదేశాలకు పారిపోయారు. ఈ ఘోరాల గురించి తెలిసిన తర్వాత తీవ్ర ఆవేదన కలుగుతోంది. ఎందరో మహిళలు జీవితాలు నాశనం అయ్యాయి. ఇప్పుడు కూడా మోదీ మౌనంగా ఉంటారా..? అని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. ఇంకా జేడీఎస్తో భాజపా ఎందుకు పొత్తు కొనసాగిస్తోంది..? ఈ ఘటనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.
ఇదిలా ఉంటే.. ఇదే విషయమై గత డిసెంబర్లో రాష్ట్ర యూనిట్కు తాను లేఖ రాసినట్లు తాజాగా భాజపా నేత దేవరాజె గౌడ వెల్లడించారు. దాదావు 3వేల అభ్యంతరకర వీడియోలున్న పెన్డ్రైవ్ తనకు అందిందని చెప్పారు. వాటిని ఉపయోగించి ప్రజ్వల్ పలువురు మహిళలను బ్లాక్ బెయిల్ చేసేవారని ఆరోపించారు. జేడీఎస్ చీఫ్ దేవెగౌడ కుటుంబంలోని చాలామంది వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇదే తరహా పెన్డ్రైవ్ కాంగ్రెస్ జాతీయ నాయకుల వద్ద కూడా ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. జేడీఎస్తో పొత్తుపెట్టుకొని, హాసన నుంచి ఆ పార్టీ అభ్యర్థిని పోటీలో ఉంచితే.. వీడియోలను అస్త్రాలుగా ఉపయోగించుకుంటారు. రేపిస్టులతో పొత్తు పెట్టుకున్న పార్టీగా మనకు విమర్శలు వస్తాయి. ఇది మన పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది అని అందులో ఆందోళన వ్యక్తం చేశారు.
లోక్సభ ఎన్నికల్లో భాగంగా హసన్ స్థానం నుంచి ప్రజ్వల్ మరోసారి బరిలో దిగారు. ఏప్రిల్ 26నే ఈ స్థానానికి పోలింగ్ ముగిసింది. అయితే.. పోలింగ్కు ముందు నుంచే ప్రజ్వల్కు సంబంధించినవిగా చెబుతున్న అసభ్యకర వీడియోలు హసన్ జిల్లాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ఆయన దేశం విడిచి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ప్రజ్వల్ విషయంలో ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని, తప్పు చేస్తే శిక్ష తప్పదని మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి తెలిపారు. అతడు విదేశాలకు వెళ్లడంలో తన ప్రమేయం లేదన్నారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం

- అమిత్ షా మాటలను వక్రీకరించిన కాంగ్రెస్పై ఆగ్రహం
- ఎన్నికల వేళ కాంగ్రెస్ దుష్ప్రచారంపై నిప్పులు చెరిగిన రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ఫేక్ వీడియోలు పెట్టి బిజెపిపై దుష్ప్రచారం చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాని రుదమ్ర విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి వస్తే అదృష్టంగా భావించాలి. రాష్ట్ర ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని ప్రజలు, భగవంతుడు ఆశీర్వదించినట్టుగా రాష్ట్రాన్ని మరింత ఉన్నతమైన స్థానంలోకి తీసుకెళ్లి ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి, దేశంలో నెం.1 స్థానానికి తీసుకెళ్లేలా పని చేయాలి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత.. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లుగా, మోదీ ప్రభుత్వ సహకారంతో తెలంగాణను కూడా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని ఆశించినం. ఉద్యమ తెలంగాణలో గత పది సంవత్సరాలు నియంత, కుటంబ పాలన రాజ్యమేలింది.కాంగస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచి చేస్తరని ప్రజలు భావించారు. కానీ, తెలంగాణలో తీవ్రవాదుల పాలన వచ్చినట్టుగా ఉంది. అమిత్ షా సిద్దిపేటలో మాట్లాడిన మాటలను వక్రీకరించి తెలంగాణ కాంగ్రెస్ అఫీషియల్ అకౌంట్ లో పోస్ట్ చేశారు.ఫస్ట్ చేసిన 15నిమిషాల తర్వాత డిలీట్ చేశారు. ఇలాంటి నీచమైన స్థితికి సీఎం రేవంత్ రెడ్డి దిగజారిండు. లేని మాటలను అన్నట్లుగా ఎస్సీ, బీసీలను భయభ్రాంతులకు గురి చేసి, విధ్వంసాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.
రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఓటమి భయంతో బండి సంజయ్ పై ఫేక్ ప్రచారం చేశారు. అమిత్ షా రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తేస్తున్నారని ఒక వీడియో తయారు చేశారు. దీని పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం సమాధానం చెప్తారు...?మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్లుగా రేవంత్ రెడ్డి బుడ్డర్ ఖానే.. రేవంత్ రెడ్డి వ్యవహారం కోతికి కొబ్బరి చిప్ప దొరికనట్లుగా ఉంది.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల నుంచి అంబేద్కర్ విషయంలో, రిజర్వేషన్ల విషయంలో పెద్దపీట వేసింది.బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి మాత్రమే జరిగిందని, రెండు పార్టీల ఉద్దేశాలు సరిగా లేవని, ఇప్పుడు ప్రజల ఆస్తులను లాక్కోవడమే తమ ఉద్దేశమన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా యొక్క కల్పిత వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు.

# కెసిఆర్ వ్యాఖ్యలు విడ్డూరం

**సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల వేడి పీక్స్ కు చేరుకుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు మాటల తూటాలను ఎక్కు పెడుతూ రాజకీయాలను రసవత్తరంగా మారుస్తున్నారు. ఇక ఇదే సమయంలో జగన్ గెలుస్తున్నాడు అని, కూటమి ఓటమి పాలవుతుందని పదే పదే టార్గెట్ చేస్తున్నారు కేసీఆర్ మరియు కేటీఆర్లు .ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి కీలక వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి అయితే కేసీఆర్, కేటీఆర్ ఏపీ రాజకీయాల విషయంలో స్పందించటం వెనుక ఉన్న అసలు కారణాన్ని వివరించారు తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా మాట్లాడిన ఆయన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాజకీయాలతో పాటు, దేశ రాజకీయాల విషయంలో కూడా ఆయన అభిప్రాయాలను పంచుకున్నారు. చంద్రబాబుపై కేసీఆర్ కు అసూయ, ద్వేషం ఏపీ రాజకీయాల గురించి మాట్లాడిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై ఉండే అసూయ, ద్వేషం కారణంగానే కెసిఆర్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారని, అక్కడ జగనే గెలుస్తాడని చెబుతున్నారని అన్నారు. మొదటి నుంచి కేసీఆర్ కు జగన్ కు మధ్య ఒక అవగాహన ఉందని, చంద్రబాబు అరెస్ట్ ను కూడా కేసీఆర్ అందుకే సమర్థించారని వారిద్దరూ ఒక్కటేనంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో మా ప్లాన్ ఇదే ఇక ఏపీలో ఎన్నికల ఫలితాల పైన మీ అంచనా ఏమిటి అని అడిగిన ప్రశ్నకు ఏపీలో కాంగ్రెస్ షర్మిల అధ్యక్షతన ఇన్నింగ్స్ ప్రారంభించిందని, ఎన్ని సీట్లు గెలుచుకోగలమన్నది ప్రస్తుతం మా ముందున్న టార్గెట్ అన్నారు. ఏపీలో ప్రశ్నించే గొంతుకగా షర్మిల కొట్లాడుతున్నారు అని, ఆమెకు ఏ విధంగా అండగా ఉండగలం అన్నది ప్రస్తుతం మా ముందున్న లక్ష్యం అన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవాన్ని తీసుకురావాలన్నదే మా ప్రణాళిక అన్నారు. షర్మిల చీరపై జగన్ వ్యాఖ్యలపై రేవంత్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఎన్నికల వాతావరణ సూచించడం పైనే తాము దృష్టి సారించామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి షర్మిల చీరపై చేసిన వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, సొంత చెల్లెల్ని కాదు ఏ ఆడపిల్లను కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేయకూడదని, ఆడపిల్లల విషయంలో జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు రేవంత్ రెడ్డి.



# కాంగ్రెస్, బిఆర్ఎస్లు అవినీతి పార్టీలు



- యూపీఏ హయాంలో కుంభకోణాలు
- టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్లో ఇరుక్కుపోయింది
- బిజెపి అభ్యర్థులను గెలిపించండి
- మూడోసారి ప్రధానిగా మోడీయే
- ట్రిబుల్ తలాఖ్, 370 ఆర్టికల్, అయోధ్య లాంటి సమస్యల పరిష్కారం
- ఇండియా అలయన్స్ ప్రధాని అభ్యర్థి ఎవరు
- కేంద్ర హెూం మంత్రి వీడియోలు మార్ఫింగ్ చేసింది కాంగ్రెస్ పార్టీ
- అవినీతిపరులను ఎన్డీఏ ప్రభుత్వం వదిలిపెట్టదు
- బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణతో పాటు యావత్ దేశం సంకల్పించిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. తెలంగాణలోని కొత్తగూడెం మహబూబాబాద్లో పార్టీ నిర్వహించిన బహిరంగ సభలలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి ఒబిసి మోర్చా అధ్యక్షుడు కె లక్ష్మణ్, తెలంగాణ ఇంచార్జి పి సుధాకర్ రెడ్డి, కొత్తగూడం అభ్యర్థి టి వానోద్ రావు, మహబూబాబాద్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారామన్ నాయక్ మరియు ఇతర పార్టీ నాయకులు వేదికపై ఉన్నారు. బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు తెలంగాణ ప్రజలు సంకల్పించారని నడ్డా అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచన, దృఎక్పథం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, ప్రతి సీటుపై కమలం వికసించడం అవసరం. రామ్ లల్లా వస్తాడు, అక్కడ గుడి కట్టిస్తాం అని బీజేపీ వాగ్దానం చేసి జనవరి 22న గ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అయోధ్యలోని మహా దేవాలయంలో రామ్ లల్లాకు ప్రతిష్ఠ చేశారు. జమ్మూ కాశ్మీర్ నుండి ఆర్టికల్ 370ని తొలగించడం ద్వారా బలమైన బిజెపి ప్రభుత్వం ఒకే దేశం, ఒక గుర్తు, ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని అనే సంకల్పాన్ని గ్రహించింది.కాంగ్రెస్ పాలనలో నిస్సహాయ, నిస్పృహతో నిండిన ప్రభుత్వం ఉండేది అని అన్నారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఇండోర్ ఎకనామిక్ కారిడార్, సూరత్ చెన్నై ఎకనామిక్ కారిడార్ మరియు భరత్మాలలోని హైదరాబాద్ పనాజీ ఎకనామిక్ కారిడార్ల ఏర్పాటు తెలంగాణ అభివృద్ధిలో అపూర్వమైన మార్పులను తీసుకువస్తుందని నడ్డా అన్నారు. నాగ్పూర్ విజయవాడ ఎకనామిక్ కారిడార్ను నిర్మిస్తున్నారు, ఇది ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి మాత్రమే ఉందని, రెండు పార్టీల ఉద్దేశాలు సరిగా లేవని, జీవితంలో కష్టపడి సంపాదించిన ఆస్తిని తప్పుగా లాక్కోవాలని పథకం పన్నారని వారి ఆలోచన. ఓబీసీ, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దళితులు, గిరిజనుల నుంచి రిజర్వేషన్లను లాక్కొని మత ప్రాతిపదికన నిర్దిష్ట వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది. మత ప్రాతిపదికన ఎవరికీ రిజర్వేషన్లు ఇవ్వబోమని, కులం, వెనుకబాటుతనం ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామని బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు. దురహంకార ఇండీ కూటమి అవినీతిపరులు మరియు అవకాశవాదుల కూటమి మాత్రమే. ఇండీ కూటమి అనేది రాజవంశ పార్టీల సమూహం. దురహంకార కూటమికి ప్రధాని పదవికి ఎవరూ లేరు. అవినీతిని పారద్రోలండి అని మోదీ అంటుంటే, అవినీతిపరులను రక్షించండి అని భారత కూటమి అంటోంది. బొగ్గు కుంభకోణం, బియ్యం కుంభకోణం, చక్కెర కుంభకోణం, జలాంతర్గామి కుంభకోణం, అగస్టావెస్ట్లాండ్ కుంభకోణం, 2జీ-3జీ కుంభకోణం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయి. అఖిలేష్ ఎస్పీ ప్రభుత్వం స్కామ్ చేసింది, లాలూజీ దాణా కుంభకోణం చేసింది, అరవింద్ కేజ్రీవాల్, కె కవిత మద్యం కుంభకోణం చేసింది, స్టాలిన్ ఇసుక కుంభకోణం చేసింది, మమతా బెనర్జీ మంత్రులు టీచర్ రిక్రూట్మెంట్ స్కామ్ చేశారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, పి. చిదంబరం, కార్తీ చిదంబరం, సంజయ్ సింగ్, టీఎంసీ, డీఎంకే మంత్రులు, అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైలులో ఉన్నారు. భారత కూటమి నాయకులు జైలులో ఉన్నారు లేదా బెయిల్పై ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కల్పిత వీడియోను పోస్ట్ చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ ఓట్లతో గెలిపించి నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని నడ్డా విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి మాత్రమే జరిగిందని, రెండు పార్టీల ఉద్దేశాలు సరిగా లేవని, ఇప్పుడు ప్రజల ఆస్తులను లాక్కోవడమే తమ ఉద్దేశమన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా యొక్క కల్పిత వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. నరేంద్ర మోదీయే మన ప్రధానమంత్రి అని మేము నిర్ణయించుకున్నాము, అయితే ఇండియా అలయన్స్' ప్రధానమంత్రి ఎవరు? ఈ అహంకార కూటమి ప్రజా సేవ కోసం ఏర్పడింది కాదు, అధికారం కోసం మాత్రమే. మోడీ జీ అవినీతిని నిర్మూలించడంలో బిజీగా ఉన్నారు, అవినీతిపరులను రక్షించడంలో బిజీగా ఉన్నారన్నారు..యు పీ ఏ హయాంలో ప్రతిరోజూ అవినీతి కేసులు వెలుగులోకి వచ్చేవి, కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 10 సంవత్సరాలలో ఒక్క అవినీతి కేసు కూడా వెలుగులోకి రాలేదు.కాంగస్ ఇతర ప్రతిపక్షాలు కులతత్వం కుటుంబ రాజకీయాలు చేస్తాయి, కానీ బిజెపి అభివృద్ధి కి ప్రాథమికంగా ప్రాధాన్యత నిచ్చింది, మోదీ ప్రభుత్వం చెప్పింది చేసింది, చెప్పనిది కూడా చేసింది. దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచన, దృఎక్పథం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందన్నారు.

# కాంగ్రెస్‌లో సందడి...



● పాలక పక్షంలో కీలక నేత ● పార్టీలో చేరిన ఒరుగంటి వెంకటేశం గౌడ్
● కండువా కప్పి ఆహ్వానించిన మధుయాష్కి గౌడ్, జగ్గారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సొంత గూటికి చేరడం ఆనందంగా ఉందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్య ఎక్కువ ని,బడుగు ,బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు.రాజకీయ అవకాశాలు ఎక్కువ వస్తాయని నమ్మి తిరిగి కాంగ్రెస్ లో చేరానని అన్నారు. ఇటీవల బిసి ల జనాభా గణన కోసం అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. అన్నారు.అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల రాష్ట్ర నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ,జాంగా రెడ్డి తదితరులు హాజరయ్యారు.



# మోడీ మొండిచెయ్యి

## పదేళ్లలో చేసింది శూన్యం

● ఓట్లు అడిగే అర్హత లేదు ● కర్ణాటకకు ఖాళీ చెంబు గతి ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కర్ణాటకలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు శాసనసభ్యునిగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. ఇప్పుడు ఏఐసీసీ అధ్యక్షుడుగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కర్ణాటక నుంచి 26ఎంపీలను బీజేపీకి ఇస్తే, మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవని దుయ్యబట్టారు.కర్ణాటకలోని గుర్మిట్కల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ పాల్గొన్నారు. ఈ నియోజకవర్గం నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా మల్లిఖార్జున ఖర్గే గెలిచారని వివరించారు. 1972లో మొదటిసారిగా మీరు ఎన్నుకున్న ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. దశల వారీగా కర్ణాటకలో జరుగుతున్న లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు.గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని, మీరు ఇచ్చిన స్ఫూర్తితోనే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలపై ప్రశంసల వర్షం కురిపించారు. ఐదు గ్యారంటీలను కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కార్ కచ్చితంగా అమలు చేసిందన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ అధికారం చేజిక్కించుకున్న హస్తం పార్టీ, ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసిందని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ సర్కార్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామన్న మోదీ మాట తప్పారన్నారు. 40కోట్ల ఖాతాలు తెరిపించిన ప్రధాని, ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో జమచేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26ఎంపీలను భారతీయ జనతా పార్టీకి ఇస్తే, మోదీ రాష్ట్రానికి కేవలం ఒకటే కేబినెట్ పదవి ఇచ్చారన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని, ఖాళీ చెంబు తప్ప అని ఎద్దేవా చేశారు.కరవు వస్తే కనీసం బెంగళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అలాంటి ప్రధానిని ఓడించాల్సిన అవసరం ఉందన్న ఆయన, ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఇక్కడ హస్తానికి ఒక్క ఓటు వేస్తే, ముగ్గురు నాయకులు మీకు సేవ చేస్తారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే ప్రధాని 400 సీట్లు కావాలంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కడియం శ్రీహరి రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా సమాధి చేసుకున్నారు

● వరంగల్, హన్మకొండలో బీఆర్ఎస్ రోడ్ షోకు హాజరైన కేసీఆర్
● కడియం శ్రీహరి పార్టీ మారడంపై ప్రశ్నించిన బీఆర్ఎస్ అధినేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్, హన్మకొండలో నిర్వహించిన రోడ్ షోకు కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కడియం శ్రీహరిపై ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఒకాయనకు టికెట్ ఇచ్చాం, డిప్యూటీ సీఎం పదవి ఇచ్చాం కానీ ఇప్పుడు ఎందుకు పార్టీ మారాడు? కడియం శ్రీహరి తన రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా సమాధి చేసుకున్నాడు అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి, మరో మూడు నెలల్లో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక ఖాయం అని, మన రాజయ్య ఎమ్మెల్యే అవడం తథ్యం అని కేసీఆర్ పేర్కొన్నారు. రాజయ్య గెలువు ద్రోహులకు గుణపాఠం అవుతుందని అన్నారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి జైళ్ల పేరు చెప్పి బెదిరిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు తాను భయపడబోనని కేసీఆర్ స్పష్టం చేశారు. నేను జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# నాడు గవర్నర్ -నేడు లీడర్



● తెలంగాణకు తిరిగొచ్చిన మాజీ తమిళిసై ● 10 రోజుల పాటు ఎన్నికల ప్రచారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో లోక్సభ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతుండటంతో బీజేపీ తన ప్రచారాన్ని వేగవంతం చేసింది. కమలం పార్టీ అగ్ర నేతలు రాష్ట్రానికి క్యూ కట్టారు. ఈ క్రమంలోనే నేటి నుంచి 10 రోజుల పాటు రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందర రాజన్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ప్రచారం జోరందుకుంది. గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలతో పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. మరోవైపు తెలంగాణలో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. అభ్యర్థులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్పై విమర్శలు గుప్పిస్తున్నారు.

ఈ క్రమంలోనే ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.మరోవైపు బీజేపీ అగ్ర నేతలు తెలంగాణకు వరుస కడుతున్నారు. సభలు సమావేశాల పేరిట వారు రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ, కమలం పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కేంద్రంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆశీర్వాదించాలని కోరుతున్నారు. అవినీతి పార్టీలను అంతమొందించాలని పిలువునిస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అత్యధిక నిధులు రావాలంటే తమ పార్టీ అభ్యర్థులకే ఓటేయాలని విన్నవిస్తున్నారు. దీంతో పాటుగా ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్లాలన్న అంశంపై వారు రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.ఈ క్రమంలోనే నేటి నుంచి రాష్ట్రంలో తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందర రాజన్ ప్రచారం నిర్వహించనున్నారు. 10 రోజులపాటు బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఆమె ప్రచారం చేయనున్నారు. ఇందులో భాగంగా ఆమె హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తొలిసారి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన ఆమెకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మరోవైపు గవర్నర్ పదవికి రాజీనామా చేసి తమిళిసై సౌందర రాజన్, ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై సౌత్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. తమిళనాడులో పోలింగ్ ముగియడంతో తెలంగాణలో పది రోజుల పాటు ప్రచారం నిర్వహించేందుకు తమిళిసై ఇక్కడికి వచ్చారు.

# జనం బ్రహ్మరథం

● సీతక్క ప్రచారానికి నీరాజనాలు
● కార్నర్ మీటింగ్‌లతో మంత్రి బిజీ బిజీ



అదిలాబాద్, ఏప్రిల్ 29 (ధ్వని న్యూస్ బ్యూరో):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని జై నూరు మండలంలోని బేలాలో ★ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కార్నర్ మీటింగ్ లతో బిజీబిజిగా ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి బ్రహ్మ రథం పడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రచారం చేశారు. గత పది సంవత్సరాల నుండి బీజేపీ మరియు బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు రాజకీయ పదవుల్లో ఉన్న ఈ ప్రాంత అభివృద్ధి చేయకుండ , ఎన్నికలు రాగానే ఓట్ల కోసం మత పిచ్చి రాజకీయాలకు పాల్పడుతోందరి విమర్శించారు . ఈ ఎన్నికలు అహంకారానికి అభివృద్ధి కి మధ్య జరుగుతుందని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

**దర్శించుకున్న మంత్రి సీతక్క :** జైనత్ మండలంలో పురాతన దేవాలయం శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయాన్ని దర్శించుకొని మండల ప్రజలతో కలిసి సంప్రదాయకంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది శ్రీనివాస్ ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి మోడీయే ప్రధాని

● తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడం ఖాయం
● తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది
● రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపిదే అధికారం
● తెలంగాణ బిజెపి మైనార్టీ ఇన్ ఛార్జ్ షబానా మోమిన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూడోసారి మోడీ ఏ ప్రధాని కావడం ఖాయమని తెలంగాణ బిజెపి ఎన్నికల మైనార్టీ సెల్ ఇంచార్జ్ షబానా మోమిన్ అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలువును కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో షబానా మోమిన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడని, ప్రపంచంలో అన్ని దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడానికి చేస్తున్న మోడీ కృషి ఎంతో గొప్పదన్నారు. ప్రత్యేకించి మైనార్టీ మహిళలు ఎదుర్కొంటున్న త్రిపుల్ తలాక్ బిల్లు లాంటి ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకోవడంతో ముస్లిం మహిళలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సైతం ఎన్డీఏ ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వేస్టేషన్ లో ఆధునీకరణ, ఆసుపత్రుల నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మంజూరు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ షాజహాన్, బిజెపి కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అర్బన్ కో కన్వీనర్ ఏంజాల పద్మయ్య, మెదక్ పార్లమెంటు బిజెపి ఎన్నికల ఇంచార్జ్ దొంతి శిల్పారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు ప్రీతం రెడ్డి, సురేందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కోర్టుకీడుస్తాం

● అమిత్ షా ఫేక్ వీడియోపై పోలీసులకు ఫిర్యాదు చేసాం ● ముఖ్యమంత్రి ఇలాంటి ఆరోపణలు చేయడం క్షమించరాని నేరం ● రేవంత్ రెడ్డికి నైతికత ఉంటే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
● ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేని కేసీఆర్ ఢిల్లీలో చక్రం ఎలా తిప్పుతారు
● కామారెడ్డిలో కేసీఆర్‌ను, నిజామాబాద్‌లో కవితను ఓడించింది బీజేపీయేనని కిషన్ రెడ్డి హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అమిత్ షా ఫేక్ వీడియోపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోర్టుకీడుస్తామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా వీడియోను మార్ఫింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ పోస్ట్ చేసిందన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి ఇలాంటి ఆరోపణలు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఆయనపై కోర్టుకు వెళతామన్నారు. ఒక ముఖ్యమంత్రిగా ఉండి ఇంతలా దిగజారడం సరికాదన్నారు. ఆయన ఇంకా పార్టీ నాయకుడినే అనుకుంటున్నారు తప్ప సీఎంనని అనుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డికి నైతికత ఉంటే చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకొని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పినప్పటికీ... అమలులో బొక్కబోర్లా పడిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. రైతులు, మహిళలు, యువకులు యావత్ తెలంగాణ సమాజమే రేవంత్ రెడ్డి మాటలను నమ్మడం లేదన్నారు. చివరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే నమ్మడం లేదన్నారు. ఎన్నికల్లో ఓడిపోయే కాంగ్రెస్ తమపై బురద జల్లేందుకు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ డూప్లికేట్ ఫైట్ చేస్తున్నాయని ఆరోపించారు. గెలిచిన ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేని అసమర్థ పార్టీ అధినేత కేసీఆర్ కూడా ఢిల్లీకి వచ్చి చక్రం తిప్పుతానని అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీకి 400 సీట్లు పక్కా వస్తాయని... కేసీఆర్ ఫామ్ హౌస్లో కూర్చొని ఏ చక్రమైనా తిప్పుకోవచ్చని ఎద్దేవా చేశారు. కేసీఆర్ను కామారెడ్డిలో ఓడించింది కవితను నిజామాబాద్లో ఓడించింది బీజేపీయేనని కేసీఆర్ గుర్తించాలన్నారు.

## ఢిల్లీలో కేసు

● సీఎం రేవంత్‌రెడ్డికి పోలీసుల సమన్లు
● మే 1న ఫోన్ తీసుకుని విచారణకు రావాలని ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు. అమిత్ షా ఫేక్ వీడియో కేసులో సమన్లు ఇచ్చేందుకు గాంధీభవన్కు ఢిల్లీ పోలీసులు వచ్చారు. అమిత్ షా మార్ఫింగ్ వీడియోను రేవంత్ 'ఎక్స్'లో పోస్టు చేశారని పోలీసులు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు.

అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో సీఎం రేవంత్కు సమన్లు ఇచ్చినట్లు తెలిపారు. మే 1న ఫోన్ తీసుకుని విచారణకు రావాలని సమన్లలో పేర్కొన్నారు. అమిత్ షా మార్ఫింగ్ వీడియోను రేవంత్ 'ఎక్స్'లో పోస్టు చేశారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఫేక్ వీడియో వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

# బీజేపీవి మోసపు మాటలు

● గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే అర్హత లేదు
● గత పదేళ్లుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చేసింది శూన్యం
● నలుగురు బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఏమీ మాట్లాడలేదు
● కాంగ్రెస్ ఎన్నారై గల్ఫ్ విభాగం చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ వినోద్ కుమార్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గల్ఫ్ దేశాలలో భారతీయ కార్మికులకు అక్కడ కంపెనీలు ఇస్తున్న కనీస వేతనాలను... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 30 నుండి 50 శాతం వరకు తగ్గిస్తూ సెప్టెంబర్ 2020 లో రెండు సర్క్యులర్లను జారీ చేసి వలస శ్రామికులకు ద్రోహం చేసిందని, ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆయన విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు. గత ఐదేళ్లలో గల్ఫ్ సమస్యల గురించి తెలంగాణకు చెందిన నలుగురు బీజేపీ ఎంపీలు పార్లమెంట్ లో ఏమీ మాట్లాడలేదు.

ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమాలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్ ఎన్నారై నాయకుడు నంగి దేవేందర్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లో సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్లు (దౌత్య కార్యాలయాలు) ఏర్పాటు కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రధాన మంత్రి హోదాలో నరేంద్ర మోదీ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో చాలా సార్లు పర్యటించారు. భారత్ – గల్ఫ్ దేశాల మధ్య చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ. గల్ఫ్ వలస కార్మికుల సామాజిక భద్రత, సంక్షేమం గురించి ఎందుకు పట్టించుకోలేదని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి విమర్శించారు. కరోనా కష్టకాలంలో గల్ఫ్ తదితర దేశాల నుంచి భారత్ కు వాపస్ వచ్చిన ప్రయాణీకుల నుంచి రెండింతలు, మూడింతలు విమాన ఛార్జీలు వసూలు చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రవాసి కార్మికులను దోచుకున్నదని ఆయన ఆరిపించారు. గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం ఎన్నారైల కోసం ఆన్ లైన్ ఓటింగ్ వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయింది. మోదీకి ఎన్నారైలు అంటే... ఏదో తెలియని భయం పట్టుకున్నదని వారు అన్నారు. విదేశీ మారకద్రవ్యం పంపిస్తూ దేశానికి ఆర్థిక జవాన్లుగా పనిచేస్తున్న ప్రవాసులకు కేంద్రం అన్యాయం చేస్తోందనే అభిప్రాయం బలంగా నాటుకుపోయింది. దీనికి బీజేపీ జవాబు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# ఆదాయంపై అంతర్మథనం

● వివిధ మార్గాలపై ప్రభుత్వాన్వేషణ
● ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో అధికార యంత్రాంగంలో కదలిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణలో జీఎస్టీ రాబడులపై సర్కార్ ఫోకస్ పెట్టింది. వివిధ మార్గాల్లో ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. తెలంగాణలో జీఎస్టీ రాబడులు ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ జాతీయ సగటు పెరుగుదల 13 శాతం కాగా రాష్ట్రంలో మాత్రం ఏడు శాతంగా నమోదైంది. దీంతో వ్యాట్ రాబడి తగ్గడం, జీఎస్టీ పరిహారం లేకపోవడంతో మొత్తం మీద వాణిజ్య పన్నుల శాఖ ఆదాయం తగ్గింది. వ్యాట్ ఆదాయం తగ్గడంపై లోతైన పరిశీలన చేసేందుకు సర్కార్ సిద్ధమైంది. జనంపై ఏలాంటి పన్నులు విధించకుండా రాబడులు పెంచుకునేందుకు అవకాశాలను అన్వేషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే వాణిజ్య పన్నుల శాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది.దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు, 14 శాతం కంటే తక్కువ వార్షిక వృద్ధి వచ్చిన రాష్ట్రాలకు కేంద్రం పరిహారం చెల్లించింది. ఈ విధంగా 2017 జులై నుంచి 2022 జూన్ వరకు పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఐదేండ్లు గ్రేస్ పీరియడ్ పూర్తి కావడంతో అన్ని రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం ఆగిపోయింది. ఆ ఐదు సంవత్సరాల్లో పరిహారం పెండింగ్ ఉన్న రాష్ట్రాలకు చెల్లింపులు విడుదలవుతూ వస్తున్నాయి. రాష్ట్రంలో 2022–23 ఆర్థిక ఏడాదిలో జీఎస్టీ పరిహారం కింద బకాయి ఉన్న మొత్తంలో, రూ.4,419 కోట్లు కేంద్రం నుంచి విడుదలైంది. 2023–24 సంవత్సరంలో కేవలం రూ.625 కోట్లు మాత్రమే వచ్చాయి. దీంతో గతేడాది కంటే తక్కువ జీఎస్టీ పరిహారం రావడం, జీఎస్టీ రాబడులు ఆశించిన మేరకు పెరగకపోవడం, వ్యాట్ రాబడి పెరగకుండా తగ్గింది. దీంతో మొత్తం వాణిజ్య పన్నుల రాబడి తగ్గింది. తెలంగాణలో గడిచిన నాలుగేండ్లుగా వచ్చిన రాబడులను పరిశీలిస్తే 2020–21 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల వసూళ్లు రూ.52,436 కోట్లు కాగా, 2021–22లో రూ.65,021 కోట్లుగా ఉంది.

ఇక 2022–23లో రూ.72,564 కోట్లుగా నమోదైంది. 2023–24 ఆర్థిక ఏడాదిలో వసూళ్లు స్వల్పంగా తగ్గి రూ.72,157 కోట్లకే పరిమితమైంది. అంతకు ముందు ఏడాది కంటే గత ఆర్థిక ఏడాదిలో కనీసం 14 శాతం ఆదాయం పెరగాల్సి ఉండగా మొత్తం మీద దాదావు రూ.407 కోట్ల రాబడి తగ్గింది.2023–24 ఆర్థిక ఏడాదిలో వాణిజ్య పన్నుల శాఖ నుంచి రూ.83,500 కోట్లు రాబడి రావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ కేవలం రూ.72,157 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే 2023–24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యంలో రూ.11,343 కోట్ల మేర ఆదాయం తగ్గింది. ఇందులో జీఎస్టీ కింద రూ.44,000ల కోట్లు వస్తుందని అంచనా వేయగా, రూ.40,650 కోట్లు మాత్రమే వచ్చింది. మద్యం, పెట్రోల్, డీజిల్ విక్రయాలపై రూ.39,500 కోట్ల వ్యాట్ రాబడి వస్తుందని అంచనా వేయగా, రూ. 29,985 కోట్లు మాత్రమే వచ్చాయి. ఆదాయాన్ని పెంచుకోవడంపై ప్రభుత్వం ఫోకస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు రూ.19,069 కోట్ల ఆదాయం వచ్చింది. జనవరిలో రూ.6,076 కోట్లు, ఫిబ్రవరిలో రూ.6,240 కోట్లు, మార్చిలో రూ.6,753 కోట్లుగా ఉన్నాయి. గతంలో సక్రమంగా ఆదాయం రాకపోవడంతో తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. జీఎస్టీ రాబడులు తగ్గడానికి కారణలపై అన్వేషిస్తున్న ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించింది.

ప్రధానంగా జీఎస్టీ ఎగవేతదారులను గుర్తించడం, నకిలీ ఇన్వాయిస్లు పెట్టి రీఫండ్లు తీసుకోనేవారిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అదేవిధంగా జీఎస్టీ చెల్లించకుండా జీరో వ్యాపారం చేస్తుండడం, తెలంగాణాలో పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉండడంతో కర్ణాటక నుంచి అక్రమంగా పెట్రోల్, డీజిల్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవడంపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. మరోవైపు వార్షిక టర్నోవర్ రూ.5 కోట్లుగా ఉండే దాదావు 15,000ల అసెస్మెంట్లను పునఃపరిశీలన చేయడం, మద్యం విక్రయాల్లో అనధికారిక మద్యం సరఫరా జరిగినట్లు వస్తున్న సమాచారంపై లోతైన అధ్యయనం చేయడం లాంటి చర్యలకు శ్రీకారం చుట్టింది. తద్వారా ప్రతి నెల రూ.500ల కోట్లకు తక్కువ లేకుండా పెరుగుదల ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తుంది. అదేవిధంగా పన్నుల ఎగవేతదారులపై కఠిన చర్యలకు పూనుకోనుంది. వాణిజ్య పన్నుల శాఖపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి : ఇప్పటికే వాణిజ్య పన్నుల శాఖపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఏరోజుకారోజు రాబడులకు సంబంధించిన నివేదికలు తెప్పించుకుంటుంది. దీంతో పాటు అంతకు ముందు ఏడాది ఇదే నెలలో ఎంత వచ్చిందో బేరీజు వేసి చూస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలు కాగానే వాణిజ్య పన్నుల శాఖలో మామూళ్లకు అలవాటు పడి, పన్నుల ఎగవేతను ప్రోత్సహిస్తున్న కొందరు అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే నకిలీ ఇన్వాయిస్లుపెట్టిన బోగస్ సంస్థలకు కోట్లాది రూపాయిలు రీఫండ్లు ఇచ్చిన దాదావు పది మంది అధికారులపై వేటు వేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మాదిగ జాతిని బొంద పెట్టాలని చూస్తున్నారు

## రేవంత్ రెడ్డిపై మోత్కుపల్లి నర్సింహులు తీవ్ర విమర్శలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ కంటే కేసీఆరే నయం అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మాదిగ జాతిని ఎదగకుండా బొందపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రగతి భవన్లో ప్రజాపాలన అని పెట్టి మూడు రోజులకే మూసేశారన్నారు. ప్రజాపాలన అంటూ ఒక్కసారి వచ్చి దరఖాస్తులు తీసుకున్న ముఖ్యమంత్రి మళ్లీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు లేదు.. రైతుబంధు ఊసు లేదు తులం బంగారం లేదు, రూ.2500 ఇవ్వడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తోందన్నారు. పేరుకే ప్రజాపాలన... కానీ అదేమీ కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఏ పథకం మీదా దృష్టి సారించడం లేదన్నారు. ఏమైనా అంటే డబ్బులు లేవని అంటున్నారని పైసల్ లేవంటే ఇక ముఖ్యమంత్రిగా ఎందుకని విమర్శించారు. ప్రభుత్వం అంటే వ్యాపార సంస్థ కాదని తెలుసుకోవాలన్నారు.




# కడప గడపలో గెలుపు

■ గెలుపునాదే నంటున్న వైసిపి అభ్యర్థి అవినాష్ ■ సానుభూతితో గెలుపు సొంతమంటున్న షర్మిల
■ షర్మిల ప్రభావం పైనే టిడిపి ఆశలు ■ జోరుగా సాగుతున్న మూడు పార్టీల ప్రచారాలు

**కడప పార్లమెంట్లో వైసీపీకే విజయం సాధించే అవకాశాలు మెండు ఉన్నాయి. వైయస్ జగన్ సొంత ప్రాంతం కావడం, వైసిపి ఇక్కడ చాలా బలంగా ఉండడం, అనేక సంవత్సరాలుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాం నుండి ఇక్కడ వైఎస్ కుటుంబం ప్రాతినిధ్యం వహిస్తుండడం, ఇలా అన్ని అంశాలు కలిసి వచ్చి వైఎస్సార్సీపీ పార్టీకే ఇక్కడ మొగ్గు కనిపిస్తుంది. అయితేవైయస్ జగన్మోహన్ రెడ్డి చెల్లెలు, కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల కడప పార్లమెంట్ బరిలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారింది. అలాగే జమ్మలమడుగు అసెంబ్లీ నుంచి బరిలోకి దిగేందుకు అన్ని ఆస్త్రాలు సిద్ధం చేసుకున్న టిడిపి యువ నాయకుడు భూపేష్ రెడ్డి హఠాత్తుగా కడప పార్లమెంటు బరిలోకి దిగడంతో ప్రస్తుతం పార్లమెంటులో మూడుముక్కలాట కొనసాగుతుంది.**

మెజార్టీ వర్గాల అభిప్రాయం ప్రకారం కడప జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీకి ఉన్న ఆదరణతో మరోసారి అవినాష్ రెడ్డి విజయం సాధిస్తాడని, ఒకవేళ వైయస్ షర్మిల భారీగా ఓట్లు చీలిస్తే మాత్రం టిడిపికి అవకాశాలు ఉంటాయనీ, మరి ఏ మేర ప్రభావం చూపుతారు వేచి చూడవలసి ఉందని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వైసీపీకే అనుకూల పవనాలు ఇస్తున్నాయని, రాబోయే రోజుల్లో భారీ మార్పులు కనిపిస్తే మాత్రం గెలుపోవటములపై ప్రభావం తప్పదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కడప పార్లమెంటును వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం, ఆయనకు దీటుగా వైయస్ షర్మిల విమర్శల బాణాలు ఎక్కువ పెడుతుండడం, తెలుగుదేశం పార్టీ కూడా చాప కింద నీరుల విజయం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడంతో పోలింగ్ పూర్తయ్యే వరకు గెలుపుగాని, మెజార్టీ గాని ఇక్కడ అంచనా వేసే పరిస్థితి లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


అవినాష్ రెడ్డి
వైఎస్సార్‌సిపి


వైయస్ షర్మిల
కాంగ్రెస్


భూపేష్ రెడ్డి
టిడిపి

## పులివెందులలో జగన్ గెలుపు నల్లేరు మీద నడకే




పులివెందుల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని వైసిపి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ తరఫున వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టిడిపి తరఫున బీటెక్ రవి, కాంగ్రెస్ నుంచి ధ్రువ కుమార్ రెడ్డి బరిలో ఉన్నారు. అయితే వైఎస్ కుటుంబం నుండి షర్మిల, సునీత వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నియోజవర్గంలో ప్రచారం చేస్తుండడంతో ఈసారి జగన్ కు గెలుపు గ్యారెంటీ అయినా మెజారిటీ తగ్గే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## జమ్మలమడుగు లో హెూరా హెూరి



జమ్మలమడుగు నియోజకవర్గంలో వైసీపీ తరఫున ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బిజెపి తరఫున కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి వారిలో ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభావం నామమాత్రమే. ప్రస్తుతం జమ్మల మడుగు నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉండడం, బిజెపి తరఫున బలమైన నాయకులు రంగంలోకి దిగడం, అలాగే కూటమి తరఫున మూడు పార్టీలు జోరుగా ప్రచారాలు కొనసాగిస్తు ఉండడం, రోజురోజుకు వలసలు పెరిగి కూటమి అభ్యర్థి భారీగా పుంజుకున్నారు అనే మాటలు వినిపిస్తుంది. అలాగే జమ్మలమడుగు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ కూడా చాలా బలంగా ఉండడంతో ఈసారి హెూరాహెూరి తప్పదని, ఎవరు గెలిచినా అతి తక్కువ మెజార్టీతోనే విజయం సాధిస్తారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



## బద్వేలు వైసీపీకే సానుకూలం




ఎస్సీ నియోజకవర్గమైన బద్వేల్ లో వైసీపీకే అనుకూల పవనాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ కూటమిలో భాగంగా బిజెపికి సీటు కేటాయించడంతో కొంత అసంతృప్తి కొనసాగుతుంది. అలాగే తెలుగుదేశం తరఫున చాలామంది టికెట్లు ఆశించడం, టికెట్లు దక్కని వారు అసంతృప్తిగా ఉండడం, అలాగే వైసిపి తరఫున ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ సుధా బరిలోకి దిగడం, బద్వేల్ ఇంచార్జ్ గోవిందరెడ్డి అన్ని తానై చూసుకోవడం, అదనపు సమన్వయకర్త విశ్వనాథ్ రెడ్డి కూడా జోరుగా పనిచేస్తున్నడంతో వైసీపీలో వర్గపోరు ఉన్న ప్రత్యర్థి బిజెపి తరఫున ఉండడంతో ఈసారి కూడా బద్వేలు ఎస్సీ నియోజకవర్గంలో వైసీపీకే గెలుపు అవకాశాలు ముందుగా ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.



## ప్రొద్దుటూరు టిడిపికి అనుకూలం



మినీ ముంబైగా పేరు గాంచిన ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితి టిడిపికి అనుకూలంగా మారుతుందని పలువురు తెలియజేస్తున్నారు. మొన్నటి వరకు వైసీపీకి అనుకూలంగా ఉన్న ఈ నియోజకవర్గం, టిడిపి సీనియర్ నాయకుడు, అనేకమార్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నంద్యాల వరదరాజు రెడ్డికి టికెట్ కేటాయించడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపో యాయి. వైసీపీ తరఫున రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి బరిలో నిలుచుండడంతో హెూరా హెూరి పోరు జరిగినా పరిస్థితి మాత్రం టిడిపికే అనుకూలంగా ఉంది. దీనికి తోడు రోజు రోజు కి టిడిపి గ్రాఫ్ పెరుగుతుండడం, టిడిపి అగ్ర నాయకులందరూ ఒక్కటి అవ్వడంతో ప్రొద్దుటూరులో ఈసారి టిడిపి జెండా ఎగరే అవకాశం మెండుగా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు



## కమలాపురంలో పోరాటం తప్పదు



జిల్లా కేంద్రానికి ఆనుకునే ఉన్న కమలాపురం లో ఈసారి హెూరాహెూరి పరిస్థితులు కనిపిస్తున్నాయి. టిడిపి నుండి ఇంచార్జ్ కొత్త నరసింహారెడ్డి కుమారుడు పుత్తా చైతన్య రెడ్డి బరిలోకి దిగడం, వైసీపీ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి బరిలో ఉండడంతో హెూరాహెూరి తప్పదని, ఎవరు గెలిచిన అతి తక్కువ మెజార్టీతోనే బయటపడతారని విశ్లేషకులు తెలియజేస్తున్నారు. వరుసగా ఓటమి పుత్తా ఫ్యామిలీ పై నియోజకవర్గంలో సానుభూతి ఉండడం, కూటమిగా జతకట్టడంతో ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు మద్దతు ప్రకటిస్తుండడం టిడిపి అభ్యర్థికి కలిసి వచ్చే అంశం. అలాగే ఇటీవల వైసిపి లోకి టిడిపి నేతలు వీర శివారెడ్డి, ఇతర నాయకులు వెళ్లడం వైసీపీకి కొంత కలిసొచ్చే అంశం. అయితే నియోజకవర్గంలో మాత్రం ఈసారి రెండు పార్టీల బలాబలాలు సమానంగా ఉండడంతో ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎవరు గెలుస్తారో అంచినా వేయలేని పరిస్థితి



## ఈసారి మైదుకూరు పుట్టాదే



గత రెండు ఎన్నికలలో ఓటమి చెందిన టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఈసారి మాత్రం మైదుకూరులో టిడిపి జెండా ఎగరవేసేలా అనిపిస్తున్నారని ప్రస్తుత పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. వైసీపీ తరఫున ప్రస్తుతం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మరోసారి బరిలోకి దిగుతుండడం తో పోరు రసవత్తరంగా మారుతుంది అన్న పరిస్థితుల్లో టిడిపి అభ్యర్థి ప్రజల్లోకి చొచ్చుకుపోతున్న తీరుతో మైదుకూరు నియోజకవర్గం టిడిపికి అనుకూలంగా మారే అవకాశం పుష్కలంగా కనిపిస్తుంది. భారీగా టిడిపిలోకి వలసలు కొనసాగుతుండడం, మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పుట్టా సుధాకర్ యాదవ్ కు మద్దతు ఇవ్వడం, ఇలా అన్నీ కలిసి వచ్చి పుట్టా సుధాకర్ యాదవ్ ఈసారి మైదుకూరులో విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.



## కడపలో నువ్వా నేనా?



జిల్లా కేంద్రం కడపలో ఈసారి హెూరాహెూరి వ్యక్తమవుతున్నాయి. టిడిపి తరఫున జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి సతీమణి మాధవి రెడ్డి బరిలోకి దిగి రోజురోజుకీ ప్రజల్లోకి దూసుకెళ్తు ఉండడం, ఈమెకు మద్దతుగా పెద్ద ఎత్తున కూటమి పార్టీలైన బిజెపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం, కడపలో పేరుకు పోయిన సమస్యలను తనదైన శైలిలో ఎత్తిచూపుతుండడంతో ఈమె ప్రచారానికి మంచి ఆదరణ కనిపిస్తుంది. అలాగే కడప ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం అంజద్ భాషా కూడా తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అయితే కడప అసెంబ్లీ పరిధిలో భారీగా మైనార్టీ ఓట్లు ఉండడం, వైసీపీ అభ్యర్థి అంజాద్ భాష అదే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో వైసీపీకి కలిసి వచ్చే అంశం. ప్రస్తుతం ఇరు పార్టీలు జోరుగా ప్రచారాలు కొనసాగిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నడంతో పోలింగ్ ముగిసే వరకు గెలుపు ఎవరి వైపు ఉందో



# సిక్కోలు సింగం ఎవరు?

**ఆంధ్రప్రదేశ్‌లోని 25 లోక్‌సభ స్థానాల్లో శ్రీకాకుళం ముఖ్యమైనది. ఆమదాలవలస, ఇచ్ఛాపురం, టెక్కలి, నరసన్నపేట, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గాలు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తాయి. శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి రాజకీయంగా ఘన చరిత్ర ఉంది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్లుగా ఉన్న ఎంతోమంది నేతలు ఇక్కడి నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించారు. ఈ నియోజకవర్గంలో బొడ్డేపల్లి, కణితి, కింజరాపు కుటుంబాల హవా కొనసాగింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 1,681,490మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 838,856కాగా.. మహిళలు 842,519మంది ఉన్నారు.**


కె.రామ్మోహన్ నాయుడు
తెలుగుదేశం


పేరాడ తిలక్
వైఎస్సార్‌సిపి


కిల్లి కృపారాణి
కాంగ్రెస్


2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి టీడీపీకి చెందిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు గెలిచారు. రాష్ట్రమంతా వైఎస్సార్‌సీపీ హవా నడిచినా సరే రామ్మోహన్ స్వల్ప మెజార్టీతో విజయాన్ని అందుకున్నారు. 2014 ఎన్నికల్లో గెలిచినప్పుడు రామ్మోహన్‌కు పెద్దగా రాజకీయ అనుభవం లేదు.. అయినా సరే నియోజకవర్గంలో తండ్రిబాటలో నడిచి తొలిసారి గెలిచారు. 2019లో రెండోసారి ఎంపీగా విక్టరీ సాధించారు. ఈసారి ఎన్నికల్లో కూడా రామ్మోహన్ నాయుడికి సీటు దాదాపుగా ఖాయమైంది.. ఈ ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ నమోదు చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఏపి సమస్యలపై పార్లమెంటులో ఎలుగెత్తిన తెలుగు గొంతుకగా రామ్మోహన్‌కు మంచి పేరుంది. ఎంపిగా చేపట్టిన కార్యక్రమాలకు తోడుగా పార్టీ అధినేత భరోసా కూడా మరోమారు కలసి రానుంది. కళింగ కార్పొరేషన్‌గా ఉన్న పేరాడ తిలక్ ఎంపీ అభ్యర్థిగా వైసిపి ప్రకటించింది. దీంతో కళింగ సామాజిక తరగతి అదే నియోజకవర్గానికి చెందిన పేరాడ తిలక్ ఎంపీ రామ్మోహన్ నాయుడుపై ఈసారి పోటీ పడుతుండటం విశేషం. ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు, వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో సహా ఉత్తరాంధ్ర అభివృద్ధికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల సహాయంతో టీడీపీ కంచుకోటను కూల్చివేయడం ఖాయమంటున్నారు. జగన్ చొరవతో శ్రీకాకుళం సాధించిన అభివృద్ధే నా బలం. శ్రీకాకుళం ప్రజలు తప్పకుండా నాకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఇస్తారని నాకు నమ్మకం ఉందన్న ధీమాతో ఉన్నారు తిలక్.

కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ పొలిటీషియన్ కిల్లి కృపారాణి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి తన మాతృసంస్థలో కాంగ్రెస్‌లో చేరి శ్రీకాకుళం పార్లమెంటు స్థానం నుంచి బరిలో ఉన్నారు. టిడిపి విజయాన్ని అడ్డుకోవడానికి అనేక వ్యూహాలు రచిస్తున్న వైకాపా అధిష్టానానికి ఇప్పుడు కృపారాణి రూపంలో స్పీడ్ బ్రేకర్ అడ్డు వచ్చింది. ఎన్నికలకు సమయం సమీపిస్తున్న ఈ తరుణంలో ఈ స్పీడ్ బ్రేకర్ ను దాటి మళ్ళీ వేగం పుంజుకోవాలి అంటే వైసిపి చాలానే కష్టపడాల్సి ఉంటుందన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.

## ఇచ్ఛాపురంలో మళ్లీ పసుపు జెండా



టీడీపీకి కంచుకోట. ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్ లో వైసిపికి గెలుపన్నదే లేని నియోజకవర్గం ఇచ్ఛాపురం. టిడిపి ఆవిర్భావం నుండి ఇక్కడ పసుపుపార్టీదే హవా... సైకిల్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత 8సార్లు ఎన్నికలు జరగగా.. ఏడుసార్లు విజయం వరించింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా బెందాళం అశోక్ ఉన్నారు. 2014, 2019లో టీడీపీ నుంచి బెందాళం అశోక్ వరుసగా విజయం సాధించారు. గత ఎన్నికల్లో వైసీపీ హవాలోనూ గెలిచిన అశోక్.. పార్టీలో మంచి పేరు సాధించారు. 2024లోనూ ఆయన మరోసారి బరిలోకి దిగేందుకు సిద్ధం అవుతున్నారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, కళింగ సామాజికవర్గ మద్దతు, మత్స్యకార గ్రామాల్లోనూ మంచి పట్టు ఉండడం.. అన్నింటికి మించి టీడీపీ కేడర్ బలంగా ఉండడం.. అశోక్‌కు కలిసి రానుంది. ఇచ్ఛాపురంలో వైసిపి ఇప్పటివరకు గెలవలేదు. దీంతో ఈసారి ఎలాగైన ఇక్కడ జెండా ఎగరేయాలన్న పట్టుదలతో వైసిపి వుంది. దీంతో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ భార్య విజయ పోటీ చేస్తోంది.



## నరసన్న పేట పోరు హెూరా హెూరీ



నరసన్నపేటలో టిడిపి కాస్త బలహీనంగానే వుందని గత ఎన్నికలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఉత్తరాంధ్రలో ధర్మాన కుటుంబానికి మంచి పట్టున్న నియోజకవర్గం నరసన్నపేట వరుసగా రెండుసార్లు (2004, 2009) ధర్మాన కృష్ణదాస్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. అలో 2012 లో నరసన్నపేట అసెంబ్లీకి ఉపఎన్నిక జరగ్గా కృష్ణదాస్ వైసిపి నుండి పోటీచేసి గెలిచారు. ఇక 2019 లో మరోసారి గెలిచిన కృష్ణదాస్ కు మంత్రిపదవి దక్కింది. అయితే రహదారులు భవనాల మంత్రిగా పనిచేసినా రోడ్ల నిర్మాణానికి తగిన నిధులు కేటాయింపు చేసుకోలేదన్నదన్న ఆరోపణలూ ఉన్నాయి. అయితే జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమమే తన గెలుపుకు నాంది అని చెపుతున్నారు కృష్ణదాస్. ఇప్పుడు రమణ మూర్తి మరోమారు తెలుగుదేశం అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. బలమైన కార్యకర్తలు, వైసిపి అసంతృప్తి తనని గెలిపిస్తుందన్న ధీమాలో ఉన్నారాయన.



## ఆము దాలవలసలో మామ అల్లుళ్ళ సవాల్



జిల్లాలో అన్ని నియోజకవర్గాల కంటే ఆమదాలవలస నియోజక వర్గం కాస్త డిఫరెంట్. ఇక్కడ నిత్యం మామ, అల్లుడు మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయం హాట్‌హాట్‌గా ఉంటుంది. వైసీపీ నుంచి స్పీకర్ తమ్మినేని సీతారాం, టీడీపీ నుంచి కూన రవికుమార్ బరిలో ఉన్నారు. ఇక్కడ అత్యధి కంగా కాళింగ ఓటర్లు ఉన్నారు. అభ్యర్థుల గెలుపోటములను వీరే శాసించనున్నారు. అంతర్గత కుమ్ములాటలతో వైపీపీ సతమతమవుతుంటే, టీడీపీ మాత్రం సమన్వయంతో దూసుకుపోతుంది. ఈ నియోజక వర్గంలో ఏ పార్టీ గెలుస్తోందో అదే పార్టీ రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఓటర్లలో ఉంది. అయితే ఈ ఎన్నికల్లో ఈ సెంటిమెంట్ నిలుస్తుందో లేదో చూడాలి.




## టెక్కలిలో అచ్చెన్నదే హవానా?




టెక్కలిలో రాజకీయ హాట్ హాట్ గా సాగుతోంది. ఇక్కడ ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే. టీడీపీ కి బలమైన కేడర్ కూడా ఉంది. వైసీపీ లో అంతర్గత విభేదాలు.. అధికారపార్టీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. నేతలకు అస్సలు పొసగదు. ఏపీ టీడీపీ అధ్యక్షుడైన తర్వాత టెక్కలిలో పార్టీ వ్యవహారాలను ద్వితీయశ్రేణి లీడర్స్‌కు అప్పగించి పరిస్థితులు టిడిపి అనుకూలంగా మర్చుకున్నారని కేడర్ చెపుతోంది. తనని ఓడించేందుకు అధికార పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా విజయలక్ష్మి తననే వరిస్తుందన్న ధీమా ఉండగా పలు సర్వేలలోనూ అచ్చెన్నకు అనుకూలత రావటం గమనార్హం. టెక్కలి వైసీపీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ బరిలో దిగటం ఆయన భార్య ఆతనికి వ్యతిరేకంగా నామినేషన్ వేస్తానని ప్రకటించడం ఆ పార్టీలో గందరగోళం సృష్టించాయి. ఎలాగైనా అచ్చెన్నని ఓడించాలన్న కసితో కొనసాగుతున్నారాయన,




## పలాసలో సీదిరికి చుక్కలు చూపిస్తున్న శిరీష



సిక్కోలు జిల్లా రాజకీయమంతా ఒక ఎత్తైతే.. పలాస సెగ్మెంట్ పాలిటిక్స్ మాత్రం మరో ఎత్తు. ఇక్క.. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య.. పచ్చగడ్డి వేసినా.. వేయకపోయినా.. భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయ్. . అధికార వైసీపీలో మరో వైర్గం.. మంత్రి సీదిరికి పక్కలో బల్లెంలా మారింది. ఇలాంటి పరిస్థితులను దాటుకొని.. మంత్రి సీదిరి గట్టెక్కగలరా? అన్న ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది వైసీపీలో ఏర్పడిన గ్రూపులు.. సీదిరి అప్పలరాజుకు తలనొప్పిగా మారాయ్. స్థానిక నేతలు మంత్రికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సీదిరి ఏకపక్ష తీరుతో.. జిల్లాలోని మెజారిటీ సామాజికవర్గం సైతం ఆయనకు దూరమవుతుందనే టాక్ వినిపిస్తోంది. ఈసారి ఎలాగైనా పలాసలో పసుపు జెండా ఎగరేయాలని చూస్తోంది. ఇందుకోసం.. రాజకీయంగా గట్టిగానే ప్రయత్నిస్తోంది. తన తండ్రి, తాతల నుంచి వస్తున్న క్యాడర్‌ని కలుపుకుపోతూ.. పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బందులొచ్చినా అండనా ఉంటానని చెబుతున్నారు. నేరుగా.. వాళ్లతోనే మమేకమవుతున్నారు.



## శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన జెండా ఎగిరేనా?



2019లో ధర్మాన వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా విజయం సాధించారు. ఇప్పుడు 2024లో వైఎస్ఆర్‌సిపి తరఫున ధర్మాన ప్రసాదరావు మరోసారి బరిలో నిలిచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి అయిన ధర్మానను ఎదుర్కోడానికి ఎన్‌డిఎ కూటమి తరఫున గొండు శంకర్ పోటీ చేస్తున్నారు. ధర్మాన మంత్రిగా తను సాధించిన విజయాలాను ప్రచారంలో చెప్తూ దూసుకుపోతున్నా, సంక్షేమం మాటున అభివృద్ధి గాలికొదిలేసారన్న భావన జనంలో ఉండటం. దీనికి తోడు భూచట్టం కేంద్రానిదంటూ ధర్మాన చెప్పడం ఇప్పుడు కొంత ఇబ్బంది పెడుతోంది. ఇక గొండు శంకర్‌కి తెలుగుదేశంలో అసమ్మతి ఇప్పుడిప్పుడే సహకరిస్తోంది. మాజీ శాసనసభులు గుండ లక్ష్మి నేరుగా ధర్మానకు ఆశీస్సులు అందించడాన్ని జీర్ణించుకోలేని ఆమె మద్దతుదారులు అనూహ్యంగా గొండుకు కలసి వచ్చిన అంశంగా చెప్పాలి. తెలుగుదేశం మేనిఫేస్టోని బలంగా ప్రజలలోకి తీసుకుపోతూ ప్రచారం ముమ్మరంచేసారు..



## పాతపట్నంలో అసమ్మతి కుంపట్లు



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో తూర్పు కాపు ఓట్లు అధికం ఎస్టీ ఓట్లూ విజేతను ప్రభావితం చేస్తాయి. వెలమ, కాళింగ, శ్రీశయన సామాజిక వర్గ ఓట్లరు అధికంగా ఉన్నారు. జగన్ హవాలో సునాయాశంగా 2019లో గెలిచిన రెడ్డి శాంతినే తిరిగి వైసిపి బరిలో దింపింది. మరే నియోజకవర్గంలోనూ లేనట్లు సిట్టింగ్ ఎమ్మెల్యేపై నియోజకవర్గం క్యాడర్ మొత్తం తిరుగుబాటు చేసినా ఫలితం లేక పోవటంతో అక్కడి కేడర్ శాంతికి వ్యతిరేకంగా పనిచేస్తోందన్న సమాచారం ఉంది. ఈ ప్రాంతంలో జగన్ అమలు చేసిన సంక్షేమమే తనని గెలిపిస్తుందని అమె ధీమాగా ఉండగా అభివృద్ధి ఎక్కడఅని జనం నిలదీస్తున్నారు. ప్రధానంగా రహదారులు కనీసం మరామత్తులకు కూడా నోచుకోక పోవటం ఆమెకు మైనస్‌గా మారే అవకాశాలున్నాయి. ఇక తెలుగుదేశం లోనూ గ్రూప్ వార్ నడుస్తోంది. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కలమట వెంకటరమణని కాదని తాజాఎన్నికలలో యువ నేత మామిడి గోవిందరావుని అభ్యర్థిగా ప్రకటించింది. అయితే చంద్రబాబు కలమటను బుజ్జగించి శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జీగా ప్రకటించడంతో కొంత శాంతించింది. అయితే కలమట వర్గం మాత్రం శాంతించడంలేదన్నది కొందరి వాదన.






## చరిత్ర సృష్టించిన ధోనీ.. ఒకే ఒక్కడు!

చెన్నై సూపర్ కింగ్స్ అదరగొట్టింది. వరుస పరాజయాల అనంతరం గొప్పగా పుంజుకుని తిరిగి గెలుపు బాట పట్టింది. సొంతమైదానంలో చెపాక్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో 78 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పది పాయింట్లతో ఆరో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకి ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (98; 54 బంతుల్లో, 104, 36) తృాఎటిలో శతకాన్ని కోల్పోయాడు. డారిల్ మిచెల్ (52; 32 బంతుల్లో, 74, 16), శివమ్ దూబె (39★; 20 బంతుల్లో, 14, 46) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం ఛేదనలో సన్రైజర్స్ 18.5 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. మార్క్రమ్ (32; 26 బంతుల్లో, 44) టాప్ స్కోరర్. సీఎస్కే బౌలర్లలో తుషార్ దేశ్పాండే (4/27) నాలుగు వికెట్లు, ముస్తాఫిజుర్ (2/19), పతిరనా (2/17) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ఈ మ్యాచ్లో బ్యాటుతో మెరువులు మెరింపించనప్పటికీ మహేంద్ర సింగ్ ధోనీ అరుదైన రికార్డు సాధించాడు.ఐపీఎల్ చరిత్రలో 150 విజయాల్లో భాగమైన తొలి ఆటగాడిగా ఎంఎస్ ధోనీ రికార్డు సృాష్టించాడు. ఐపీఎల్లో ఇప్పటివరకు ధోనీ 259 మ్యాచ్లు ఆడాడు. దాదావు 60 శాతం మ్యాచ్లో తమ జట్టు విజయాల్లో అతను భాగస్వామి అయ్యాడు. ఇక, ఈ ఐపీఎల్ సీజన్లో ధోనీ ఒక్కసారి కూడా ఔట్ కాకపోవడం విశేషం. మహీ తొమ్మిది మ్యాచ్లో ఏడు సార్లు బ్యాటింగ్కు వచ్చాడు.256 స్ట్రైక్రేటుతో అజేయంగా 96 పరుగులు సాధించాడు. ఈ సీజన్లో రెండో అత్యధిక స్ట్రైక్రేటు ధోనీదే. కాగా, సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో ఈ అత్యుత్తమ ఫినిషర్కు రెండు బంతులు మాత్రమే ఎదుర్కొనే అవకాశం వచ్చింది. తొలి బంతిని బౌండరీకి బాదిన మహీ రెండో బంతికి సింగిల్ తీశాడు.

# ఆర్సీబీ క్రేజీ రికార్డు.. సన్రైజర్స్ చెత్త రికార్డు





ఐపీఎల్లో అత్యధిక స్కోరు సాధించిన టీమ్ రికార్డును కోల్పోయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అరుదైన ఘనత సాధించింది. తమ అభిమానులు గర్వంగా చెప్పుకునే ఓ క్రేజీ రికార్డును ఆర్సీబీ నెలకొల్పింది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఏ జట్టు ఇప్పటివరకు ఈ ఘనతను సాధించలేకపోవడం గమనార్హం. ఇంతకీ ఆర్సీబీ ఏం సాధించిందంటే.. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో బెంగళూరు తొమ్మిది వికెట్ల తేడాతో ఘనంగా నెగ్గిన విషయం తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 200 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (84★; 49 బంతుల్లో, 84, 46), షారుక్ ఖాన్ (58; 30 బంతుల్లో, 34, 56) అర్ధశతకాలు సాధించారు. అనంతరం ఛేదనలో బెంగళూరు ఒక్క వికెట్ కోల్పోయి 16 ఓవర్లలో విజయం సాధించింది. విల్ జాక్స్ (100★, 41 బంతుల్లో, 54, 106) అజేయ మెరువు శతకం సాధించాడు. 31 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన జాక్స్ 41 బంతుల్లో సెంచరీ బాదేశాడు. అతడికి తోడుగా విరాట్ కోహ్లి (70★; 44 బంతుల్లో, 64, 36) విధ్వంసం సృాష్టించాడు.అయితే ఛేదనలో 24 బంతులు మిగిల్చిన ఆర్సీబీ అరుదైన రికార్డు సాధించింది. 200+ స్కోరు ఛేజింగ్లో అత్యధిక బంతులు మిగిల్చి విజయం సాధించిన జట్టుగా బెంగళూరు చరిత్ర సృాష్టించింది. అంతకముందు ఈ రికార్డు ముంబై ఇండియన్స్ (21 బంతుల్లో) పేరిట ఉండేది. మరోవైపు నిన్న సీఎస్కేతో జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ చెత్త రికార్డు నెలకొల్పింది. మొదట చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (98; 54 బంతుల్లో, 104, 36) తృాఎటిలో శతకాన్ని కోల్పోయాడు. అనంతరం ఛేదనలో సన్రైజర్స్ 18.5 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలి 78 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అంతకుముందు 2013లో సీఎస్కే చేతిలో 77 పరుగుల ఓటమి అతిపెద్ద పరాజయంగా ఉండేది.

## బేబీ ఈజ్ ఆన్ ది వే- గుడ్ న్యూస్ చెప్పిన సాక్షి ధోనీ



చెన్నై సూపర్ కింగ్స్ అదరగొట్టింది. వరుస పరాజయాల అనంతరం గొప్పగా పుంజుకుని తిరిగి గెలుపు బాట పట్టింది. సొంతమైదానంలో చెపాక్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో 78 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పది పాయింట్లతో ఆరో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకి ప్లేఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది.

మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (98; 54 బంతుల్లో, 104, 36) తృాఎటిలో శతకాన్ని కోల్పోయాడు. డారిల్ మిచెల్ (52; 32 బంతుల్లో, 74, 16), శివమ్ దూబె (39★; 20 బంతుల్లో, 14, 46) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆఖర్లో క్రీజులోకి వచ్చిన ధోనీ రెండు బంతులు ఎదుర్కొని అజేయంగా అయిదు పరుగులు చేశాడు.

అనంతరం ఛేదనలో సన్రైజర్స్ 18.5 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. మార్క్రమ్ (32; 26 బంతుల్లో, 44) టాప్ స్కోరర్. సీఎస్కే బౌలర్లలో తుషార్ దేశ్పాండే (4/27) నాలుగు వికెట్లు, ముస్తాఫిజుర్ (2/19), పతిరనా (2/17) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ఈ మ్యాచ్ను వీక్షించడానికి నేరుగా స్టేడియానికి వచ్చిన ధోనీ భార్య సాక్షి చేసిన పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది.

సీఎస్కే-ఎస్ఆర్హెచ్ మ్యాచ్ కొనసాగుతున్న సమయంలో సాక్షి తన ఇన్స్టాగ్రామ్లో ఓ గుడ్ న్యూస్ పంచుకున్నారు. తాను అత్త కాబోతున్నట్లు శుభవార్తను చెప్పారు. అంతేగాక మ్యాచ్ను త్వరగా ముగించాలని రిక్వెస్ట్ చేశారు. వికెట్ కీపింగ్ చేస్తున్న ధోనీ ఫొటోతో.. 'ప్లీజ్ ఇవాళ మ్యాచ్ను త్వరగా ముగించండి. బేబీ ఈజ్ ఆన్ ది వే. కాబోయే అత్తగా ఇదే నా అభ్యర్థన' అంటూ సాక్షి తన ఇన్స్టాలో స్టోరీ పెట్టారు.

తాను అత్త కాబోతున్నట్లు సాక్షి ఇలా ప్రపంచానికి భిన్నంగా తెలియజేశారు. దీంతో మామ కాబోతున్న ధోనీకి అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. సోషల్ మీడియాకు ధోనీగా దూరంగా ఉన్నప్పటికీ, సాక్షి మాత్రం ఆసక్తికర పోస్టులతో ధోనీ అభిమానులను అలరిస్తుంటారు.

## 20 వరల్డ్ కప్: పంత్‌కు షాక్..
## శాంసన్‌కు బీసీసీఐ ప్రమోషన్!



రానున్న టీ20 వరల్డ్ కప్కు జట్టును వెల్లడించడానికి మే 1వ తేదీనే ఆఖరి గడువు. ఇప్పటికే మెగా టోర్నీలో పాల్గొనే తమ జట్టును ఇవాళ న్యూజిలాండ్ ప్రకటించింది. మరోవైపు రేపు లేదా ఎల్లుండి భారత జట్టును బీసీసీఐ ప్రకటించే అవకాశం ఉంది. అయితే టీమిండియా ఎంపిక గురించి ఓ హాట్ న్యూస్ వైరల్గా మారింది.అంచనాలను తలకిందులు చేస్తూ సంజు శాంసన్ ఎంపికలో టాప్లో నిలిచాడని తెలుస్తోంది. రిషభ్ పంత్ను కాదని శాంసన్ను ప్రధాన వికెట్ కీపర్ బ్యాటర్గా సెలక్టర్లు పరిగణిస్తున్నారని సమాచారం. రోడ్డు ప్రమాదానికి గురై దాదావు 15 నెలల అనంతరం తిరిగి బరిలోకి దిగిన పంత్ మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాడు. కానీ పంత్ కంటే శాంసన్ నిలకడగా పరుగులు సాధిస్తున్నాడు. ఐపీఎల్లో తొమ్మిది మ్యాచ్లో 77 సగటుతో శాంసన్ 385 పరుగులు చేశాడు. అంతేగాక స్పిన్నర్లపై దూకుడుగా ఆడటం శాంసన్ ఎంపికకు అదనపు బలంగా చేకూరింది. మరోవైపు ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా యువకులకు ప్రపంచకప్ జట్టులో చోటు ఇస్తారనే వార్తల్లో నిజం లేదని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేని ఆటగాళ్లకు సెలక్టర్లు మొండిచేయి చూపించారని సమాచారం.

వికెట్ కీపర్ స్థానంలో పోటీలో శాంసన్, పంత్తో పాటు జితేశ్ శర్మ, కేఎల్ రాహుల్ కూడా ఉన్నారు. అయితే జితేశ్ ఫామ్ కోల్పోవడంతో అతని పక్కనపెట్టనున్నారు. టాప్ ఆర్డర్లో ఇప్పటికే స్థానాలు ఖరారు కావడంతో రాహుల్కు నిరాశే మిగలనుంది. అయితే రింకూ సింగ్, శివమ్ దూబె ఎంపిక విషయంలో సెలక్టర్లు తలపట్టుకుంటున్నారు. హార్దిక్ పాండ్య, దూబె మీడియం పేస్ వేసే సామర్థ్యం ఉన్నప్పటికీ బౌలింగ్లో ఆకట్టుకోలేకపోతున్నారు.

ఒకవేళ రింకూ సింగ్, దూబెను వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేస్తే బ్యాకప్ ఫాస్ట్ బౌలర్ లేకుండా జట్టును ప్రకటించే పరిస్థితి తలెత్తింది. కాగా, శుభ్మన్ గిల్కు జట్టులో చోటు దక్కని అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రిజర్వ్ ప్లేయర్లుగా చాహల్, సందీప్ శర్మను ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తోంది.

టీ20 వరల్డ్ కప్కు భారత జట్టు (అంచనా)

టాప్ ఆర్డర్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్

మిడిల్ లోయర్ ఆర్డర్: సంజు శాంసన్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శివమ్ దూబె, రింకూ సింగ్

స్పిన్నర్: కుల్దీప్ యాదవ్

ఫాస్ట్ బౌలర్లు: జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: కేఎల్ రాహుల్, యుజువేంద్ర చాహల్, సందీప్ శర్మ.

# టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియాకు నయా వైస్ కెప్టెన్?

టీ20 వరల్డ్ కప్ 2024లో ఆడబోయే భారత జట్టు ఎంపికపై చర్చ, ఎడతెగని ఉత్కంఠ కొనసాగుతున్న తరుణంలో ఆసక్తికర ఊహాగానం తెరపైకి వచ్చింది. స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా స్థానంలో వికెట్ కీపర్ రిషభ్ పంత్ను వైస్ కెప్టెన్గా ఎంపిక చేసే అవకాశాలున్నాయని క్రికెట్ అప్డేట్స్ అందించే క్రిక్బజ్ వెబ్సైట్ పేర్కొంది. డిసెంబరు 2022లో కారు ప్రమాదానికి గురయి కొంతకాలం క్రికెట్కు దూరంగా ఉన్న పంత్.. ఐపీఎల్ ద్వారా అద్భుతంగా పునరాగమనం చేశాడు. ఇదే సమయంలో హార్దిక్ పాండ్యా బ్యాటర్గా, బౌలర్గా ఆశించిన స్థాయిలో రాణించలేక ఐపీఎల్లో ఆపసోపాలు పడుతున్నాడు.

కెప్టెన్గా ముంబై ఇండియన్స్ జట్టుని నడిపించే విషయంలో కూడా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. కాబట్టి ఆటగాళ్ల ఫామ్ను పరిగణనలోకి తీసుకుంటే వైస్ కెప్టెన్గా పాండ్యా కంటే పంత్కే ఎక్కువ అవకాశం ఉందని పేర్కొంది.మే 1న జరగనున్న సమావేశంలో బీసీసీఐ జాతీయ సెలెక్టర్లు పంత్ను భారత వైస్ కెప్టెన్గా తిరిగి నియమిస్తారని అంచనా వేస్తున్నాం. డిసెంబరు 2022లో కారు ప్రమాదానికి ముందు పంత్ వైస్ కెప్టెన్గా వ్యవహరించాడు. జూన్ 2022లో దక్షిణాఫ్రికాతో జరిగిన 5 మ్యాచ్ల టీ20 సిరీస్లో పంత్ కెప్టెన్గా కూడా వ్యవహరించాడు.

ఇక జూన్లో జరగనున్న టీ20 వరల్డ్ కప్కు పంత్ మొదటి ఆప్షనల్ వికెట్ కీపర్గా ఉంటాడు అని క్రిక్బజ్ విశ్లేషించింది.

# లక్నోకు గుడ్ న్యూస్.. ముంబై ఇండియన్స్‌కు దబిడి దిబిడే!

లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు గుడ్ న్యూస్. ఆ జట్టు పేస్ సెన్సేషన్, యువ పేసర్ మయాంక్ యాదవ్ రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. సంచలన బౌలింగ్తో ఔరా అనిపించిన ఈ కుర్రాడు.. పక్కటెముకల గాయంతో జట్టుకు దూరమయ్యాడు. 155 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు వేసి ప్రత్యర్థులను బెంబేలెత్తించడంతో పాటు లక్నోకు సంచలన విజయాలు అందించాడు.

అయితే అతను గాయం నుంచి పూర్తి కోలుకున్నాడని, అన్ని రకాల ఫిట్నెస్ టెస్టను క్లియర్ చేశాడని లక్నో సూపర్ జెయింట్స్ సోమవారం ప్రకటించింది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ఈ విషయాన్ని వెల్లడించాడు. ముంబై ఇండియన్స్తో మంగళవారం జరిగే మ్యాచ్తో మయాంక్ యాదవ్ మైదానంలో అడుగుపెడుతాడని తెలిపాడు.

ఈ సీజన్లో మయాంక్ యాదవ్ సంచలన ప్రదర్శన కనబర్చాడు. ఈ సీజన్లో మూడు మ్యాచ్లు ఆడి 6 వికెట్లు తీసాడు. ఎకానమీ 6 కాగా.. యావరేజ్ 9. అతని కట్టుదిట్టమైన బౌలింగ్తో పాటు పేస్ వేరియేషన్స్ బ్యాటర్లను భయపెడుతోంది. మయాంక్ యాదవ్ రీఎంట్రీతో లక్నో సూపర్ జెయింట్స్ బలం రెట్టింపు కానుంది.

టీ20 ప్రపంచకప్ 2024 బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించే ముందు మయాంక్ యాదవ్ రీఎంట్రీ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అతన్ని ప్రపంచకప్కు ఎంపిక చేయాలనే డిమాండ్ బాగా వినిపించిన నేపథ్యంలో రీఎంట్రీలో సత్తా చాటితే సెలెక్టర్లు అతన్ని పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ప్రపంచకప్ జరిగే అమెరికా, వెస్టిండీస్ పిచ్లు మయాంక్ యాదవ్ పేస్కు సరిగ్గా సరిపోతాయి. అయితే అతన్ని తుది జట్టులోకి తీసుకోకపోయినా..



నెట్బౌలర్గానైనా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి.

ఈ క్రమంలోనే అతని ఫిట్నెస్కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్తో మంగళవారం జరిగే మ్యాచ్లో మయాంక్ యాదవ్ చెలరేగితే.. అతని ప్రపంచకప్ జట్టుతో ఫ్లైట్ ఎక్కే అవకాశాలు ఉన్నాయి.

## ప్రపంచ కప్‌కు సిరాజ్ వద్దు..

**మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు!**



2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు ఎంపికకు సమయం దగ్గర పడుతుండడంతో ఈ విషయమై సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది స్పోర్ట్స్ అనలిస్టులు, మాజీ క్రికెటర్లు టీమ్ కాంబినేషన్పై తమ విశ్లేషణలు చెబుతున్నారు. ఇదే కోవలో తాజాగా భారత మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్.. తుది జట్టులోని 11 మందిలో ఐదుగురు బౌలర్లు ఎవరు ఉండాలి? అనే విషయాన్ని వివరించడం జరిగింది.

ప్లేయింగ్ 11లో ఐదుగురు బౌలర్లు తప్పనిసరి. వికెట్ ఆప్షన్లుగా మణికట్టు స్పిన్నర్లు బిష్ణోయ్, కుల్దీప్ ఆడతారు. టీ20ల్లో బిష్ణోయ్ గణాంకాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఐపీఎల్లో రాణిస్తుండటంతో ఇప్పుడు అందరూ చాహల్ గురించి మాట్లాడుతున్నారు. కానీ ఫీల్డింగ్ కూడా కీలకమని మర్చిపోవద్దు అన్నాడు.పఠాన్ ఇంకా మాట్లాడుతూ.. నా ఎంపికలో 8, 9, 10, 11 స్థానాలలో ఇద్దరు స్పిన్నర్లు, ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉంటారు. దుబే, హార్దిక్, యశస్వి జైస్వాల్ వంటి ప్లేయర్లు నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం టీమిండియా ఏం చేయబోతుందని పరిశీలిస్తే, నాకు తెలిసి రవీంద్ర జడేజాను 7వ స్థానంలో ఆడించవచ్చు. టామ్ మూడీ వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నాను అని చెప్పాడు.

# భారత టీ20 ప్రపంచ కప్‌కు శుభ్‌మన్ గిల్‌కు నో ఛాన్స్..

టీ20 ప్రపంచకప్ 2024 బరిలోకి దిగే భారత జట్టులో స్టార్ ఓపెనర్ శుభ్మన్ గిల్కు చోటు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. కెప్టెన్ రోహిత్ శర్మకు జతగా యశస్వి జైస్వాల్ను ఓపెనర్గా బీసీసీఐ పరిగిణిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 1-29 వరకు అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది.

ఈ టోర్నీలో పాల్గొనే జట్లను ప్రకటించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ).. మే 1ని డెడ్లైన్గా విధించింది. ఇప్పటికే అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ.. టీ20 ప్రపంచకప్ ఎంపికపై కసరత్తులు ప్రారంభించింది. ఇటీవలే ఢిల్లీలో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో సమావేశమై తుది జట్టు ఎంపికపై సుదీర్ఘ చర్చలు చేసింది.

టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపికలో ఐపీఎల్ 2024 సీజన్ ఫామ్ను పెద్దగా పట్టించుకోలేదని ప్రముఖ క్రికెట్ వెబ్సైట్ ఈఎస్పీఎన్ క్రిక్ఇన్ఫో తెలిపింది. ఈ కథనం ప్రకారం.. యువ ఓపెనర్ శుభ్మన్ గిల్తో పాటు తెలుగు తేజం తిలక్ వర్మకు సెలెక్టర్లు మొండి చెయ్యి చూపించినట్లు తెలుస్తోంది.



టాపార్డర్ బ్యాటర్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వీ జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్లను ఎంపిక చేసినట్లు సమాచారం. వికెట్ కీపర్లుగా సంజూ శాంసన్, రిషభ్ పంత్ను ఎంపిక చేశారని, ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్గా సంజూ శాంసన్ను పరిగణించనున్నారని తెలుస్తోంది. ఆల్రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఆడనుండగా.. స్పెషలిస్ట్ ఫినిషర్గా రింకూ సింగ్ ఎంపికైనట్లు సమాచారం.

స్పెషలిస్ట్ స్పిన్నర్గా కుల్దీప్ యాదవ్ను ఎంపిక చేసిన సెలెక్టర్లు యుజ్వేంద్ర చాహల్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్ పేసర్లుగా కొనసాగనుండగా.. మహమ్మద్ సిరాజ్, ఆవేశ్ ఖాన్ల మధ్య పోటీ నెలకొంది. రవి బిష్ణోయ్, సందీప్ శర్మ, కేఎల్ రాహుల్ల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

భారత టీ20 ప్రపంచకప్ జట్టు(అంచనా):

రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివమ్ దూబే, రింకూ సింగ్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్/ఆవేశ్ ఖాన్.

# ప్రసన్న వదనం లాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకూ రాలేదు

యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా టీజర్, ట్రైలర్ సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మే3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో నిర్మాత జెఎస్ మణికంఠ విలేకరుల సమావే శంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. కలర్ ఫోటో, ఫ్యామిలీ డ్రామా చిత్రాలకు సహ నిర్మాతగా చేశాను. ఓ స్నేహితుడి ద్వారా ప్రసన్న వదనం కథ నా దగ్గరకి వచ్చింది. ఈ చిత్ర దర్శకుడు అర్జున్, సుకుమార్ గారి దగ్గర పని చేశారు. అర్జున్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సుహాస్ కి వినిపిస్తే ఆయనకి కూడా నచ్చింది. అలా ప్రాజెక్ట్ మొదలైయింది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సినిమా చేశాం. నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకు న్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో వున్నాం. మైత్రీ, హోంబలే లాంటి పెద్ద సంస్థలు ఈ సినిమాని విడుదల చేయడం ఆనందంగా వుంది. అర్జున్ చెప్పిన కథ చాలా ఎక్సయి టింగ్‌గా అనిపించింది. సుహాస్ కి యూనిక్ కాన్సెప్ట్స్, కథలు భలే నప్పుతాయి. ఈ సినిమా ఫేస్ బ్లైండ్ నెస్ కాన్సెప్ట్ తో వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ సినిమాలో ఇప్పటికీ రాలేదు. ఇది అన్నీ వర్గాల ప్రేక్షకులని అలరిం చేలా వుంది. చివరి వరకూ సర్ ప్రైజ్ అయ్యే కంటెంట్ వుంది. ఇప్పుడు అదే ప్రయత్నాల్లో వున్నాం. తమిళ్ లో ఓ పెద్ద సంస్థ నుంచి మంచి ఆఫర్ వచ్చింది. డబ్బింగ్ చేయాలా? రిమేక్ చేయాలా? అనేది చర్చిస్తున్నాం. సుహాస్ తెలుగు పరిశ్రమకి అదృష్టం. ఇప్పుడు చాలా మంది దర్శకులు సుహాస్‌ని దృష్టిలో పెట్టుకొని కథలు రాస్తున్నారు. తనపై కొత్తకథలు వర్క్ అవుట్ అవుతున్నాయి. తను



చాలా క్రమశిక్షణ గల నటుడు. నిర్మాతలకు, దర్శకులకు కంఫర్టబుల్ గా ఉంటాడు. తనతో వర్క్ చేయడం చాలా మంచి అనుభవం. థ్రిల్లర్ అనేసరికి ఒక డార్క్ లైట్ సెట్ చేస్తారు. నిజానికి ఒక మర్డర్ అనేది కేవలం డార్క్ లైట్ లోనే జరగదు. అందుకే ఆ డార్క్ లైట్ వద్దని అనుకున్నాం. పేలెట్ లైవ్లీగా బ్యూటీఫుల్‌గా వుండేలా చూసుకున్నాం. థ్రిల్లర్‌కి కావాల్సిన టోన్ ని సెట్ చేశాం. డివోపీ చంద్రశేఖర్ చాలా అద్భుతంగా చేశాడు.

# బాక్ మంచి ఎంటర్ టైనర్ అద్భుతంగా వచ్చింది

అత్యంత విజయవంతమైన హార్రర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి సుందర్ సి, తమన్నా భాటియా, రాశీ ఖన్నా నటించిన 'అరణ్మనై 4' మే 3న థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగులో బాక్ అనే టైటిల్తో వస్తున్న ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. ఖుష్బు సుందర్, ఎసిఎస్ అరుణ్ కుమార్లు అవ్నిసినీమ్యాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై నిర్మించారు. గ్రాండ్ గా జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్ లో మేకర్స్ బాక్ థియేట్రికల్ ట్రైలర్ను లాంచ్ చేశారు. నలుగురు సంతోషంగా జీవించే



కుటుంబంలో దురదృష్టవశాత్తు అనుమానాస్పద పరిస్థితుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. భార్య(తమన్నా)తో గొడవపడి భర్త అడవికి వెళ్లి చనిపోయాడని విచారణలో ఆరోపణలు వస్తాయి. తర్వాత ఆమె ఉరి వేసుకుంది. సుందర్ న్యాయవాది, తమన్నా సోదరుడు. తన సోదరి ఆత్మహత్య చేసుకుంటుందని నమ్మడానికి నిరాకరిస్తాడు. నిర్మాత ఖుష్బు సుందర్ మాట్లాడుతూ... బాక్ సినిమాని తెలుగు రాష్ట్రాలలో విడుదల చేస్తున్న సురేష్ గారికి, నారంగ్ గారికి ధన్యవాదాలు. సురేష్ ప్రొడక్షన్ కి నా స్పెషల్ థాంక్స్. నా సౌత్ జర్నీ సురేష్ ప్రొడక్షన్ నుంచే మొదలైయింది. బాక్ కంప్లీట్ ఎంటర్ టైనర్. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని కూడా చెప్పాలి. 'అరణ్మనై' సిరిస్ లో వచ్చే సినిమా చూడటానికి చిన్న పిల్లలని పట్టుకొని మహిళలూ థియేటర్స్ రావడం జరుగుతుంది. ఫ్యామిలీ ఆడియన్స్ ని థియేటర్స్ కి తీసుకొచ్చే సినిమాల్లో బాక్ మరో అడుగుముందుకు వేస్తోంది. మరో సూపర్ డూపర్ హిట్ ఇస్తున్న మా దర్శకుడు సుందర్ గారికి థాంక్స్. కోవై సరళ గారు మా సంస్థలో ఎన్నో చిత్రాలు చేశారు. చాలా సపోర్టివ్ గా వుంటారు. రాశి, తమన్నా చాలా కంఫర్ట్ బుల్ యాక్టర్స్. దర్శకుడు చెప్పింది అర్థం చేసుకొని చేస్తారు. వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి.. టీంలోని అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. కెమరా వర్క్ చాలా బ్యూటీఫుల్‌గా వుంది. హిప్హాప్ తమిళా బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారు.. అస్సామీ జానపదంలో బాక్ అనే దెయ్యం ఉండేదని డైరెక్టర్ స్క్రిప్ట్ రిసెర్చ్ లో తెలుసుకున్నారు. అసలు ఈ బాక్ కథ ఏమిటి, తను ఏం చేస్తుందనేది సినిమా చూస్తే తెలుస్తుంది. బాక్ చాలా మంచి ఎంటర్ టైనర్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా థియేటర్స్ లో అదరగొడు తుంది' అన్నారు.

# అనుపమకి మరో హిట్ పడిందంటే?



మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్.. ప్రస్తుతం ఫుల్ ఫామ్ లో ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన టిల్లు స్క్వేర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పటి వరకు అన్ని చిత్రాల్లో ట్రెడిషనల్ లుక్‌లో కనిపించిన బ్యూటీ.. ఈ సినిమాలో గ్లామరస్ గా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. కానీ తన యాక్టింగ్ తో క్రిటిక్స్ నుంచి కూడా ప్రశంసలు అందుకుంది అనుపమ. ప్రస్తుతం టాలీవుడ్ లో అనుపమ హవా నడుస్తోంది. వరుసగా ఆఫర్లు దక్కించుకుంటోంది. టిల్లు స్క్వేర్ సక్సెస్ ఆమెకు బాగా హెల్ప్ అవుతోంది. గ్లామర్ రోల్స్ కాకుండా డిఫరెంట్ రోల్స్ ను సెలెక్ట్ చేసుకుంటోందట. కచ్చితంగా హీరోయిన్ రోల్ కు మంచి స్కోప్ ఉన్న ప్రాజెక్టులకే గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని టాక్. అలా వివిధ చిత్రాలతో బిజీగా ఉంది అనుపమ పరమేశ్వరన్. కంటిన్యూగా షూటింగ్స్ లో పాల్గొంటోంది. హనుమాన్ తో పాన్ ఇండియా లెవెల్ లో గుర్తింపు సంపాదించుకున్న యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఆక్టోపస్ మూవీ చేస్తోంది. లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్ గా రాబోతున్న ఈ సినిమాలో లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీతో పాటు 'సినిమా బండి' డైరెక్టర్ ప్రవీణ్ కంద్రేగులతో పరదా చిత్రం చేస్తోంది. ఇటీవల ఈ మూవీకి సంబంధించిన ఆమె ఫస్ట్ లుక్ విడుదల అవ్వగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీవల అనుపమ మరో తెలుగు మూవీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు జోడీగా నటించనుంది. కౌశిక్ దర్శకత్వం వహించనున్న ఈ మూవీ హారర్ జోనర్ లో తెరకెక్కనుందని టాక్. కిష్కింధపురి అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉండనున్నట్లు సమాచారం. అనుపమ క్యారెక్టర్‌కు కూడా మంచి స్కోప్ ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అనుపమ మలయాళం సినీ ఇండస్ట్రీలో కూడా బిజీ అవుతోంది. ప్రస్తుతం జానకి స్టేట్ ఆఫ్ కేరళ అనే మూవీలో నటిస్తోంది. త్వరలో ఈ సినిమా రిలీజ్ కానుంది. ది పెట్ డిటెక్టివ్ అనే మరో డిఫరెంట్ కాన్సెప్ట్ ఫిల్మ్ కూడా చేస్తోంది. అలా తెలుగు, మలయాళ ఇండస్ట్రీల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. మేకర్స్ కూడా ఆమె కోసం పోటీ పడుతున్నారు. ఇక అనుపమ మరొక హిట్ కొడితే చాలు.. ఆమె రేంజ్ ఇంకా పెరిగిపోవడం ఖాయం. మరి అనుపమ కొత్త చిత్రాలు ఎలా ఉంటాయో చూడాలి.

# స్టైలిష్ లుక్లో ఈషా



2007 మిస్ ఇండియా ఇంటర్నేషనల్ టైటిల్ విజేత ఈషా గుప్తా హిందీ సినిమాల్లో ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది. సౌత్ లో కూడా అప్పుడప్పుడు ఈ అమ్మడు ప్రేక్షకులను పలకరించింది. వినయ విధేయ రామ సినిమాలో రామ్ చరణ్ తో కలిసి సందడి చేసిన ఈషా గుప్తా ఆకట్టుకుంది. నాలుగు పదుల వయసుకు చేరువ అయిన ఈ అమ్మడు అందాల ఆరబోత విషయంలో కొత్త హీరోయిన్స్ కంటే కూడా ముందు ఉంటుంది. ఈ మధ్య కాలంలో సినిమాల్లో ఈమె సందడి తగ్గిందేమో కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈమె జోరు ఏమాత్రం తగ్గలేదు అని ఈ ఫోటోలతో మళ్లీ నిరూపితం అయ్యింది. తాజాగా విభిన్నమైన హెయిర్ స్టైల్ తో చూడగానే కళ్లు పెద్దవి చేసే విధంగా క్లీ వేజ్ షో చేసిన ఈషా గుప్తా అందాల ఆరబోతకు అంతా ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉంటాం. ఈసారి అంతకు మించి అంటూ స్టైలిష్ గా ఈషా గుప్తా అందాల విందు చేసింది. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తున్న ఈషా గుప్తా మరో పదేళ్ల పాటు ఇండస్ట్రీలో బిజీగా ఉండటం ఖాయం అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. మళ్లీ ఈమె సినిమాలతో బిజీ అవ్వడం ఖాయం. రెగ్యులర్ గా ఈషా తన సోషల్ మీడియా పేజీల్లో ఫోటోలు షేర్ చేయడం పరిపాటి. అందులో భాగంగా ఈ ఫోటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా అందాలతో కవ్విస్తున్న ఈషా అందం ముందు ఇతర హీరోయిన్స్ దిగదుడుపే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ ఒక్కటీ అడక్కు

## అందరినీ అలరించే ఫ్యామిలీ ఎంటర్ టైనర్



కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతు న్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి అంకం విలేకరులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. 'ఆ ఒక్కటీ అడక్కు' ఈ కథకు యాప్ట్ టైటిల్. ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడా నరేష్ గారిదే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ వుం టాయి? కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? ఇలాంటి అంశాలని చాలా వినోదాత్మ కంగా చూపిస్తూనే ఎమోష నల్ కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. ఇందులో వుండే కంటెంట్ అందరూ కనెక్ట్ అయ్యేలా వుంటుంది. ఇది అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. హీరోని పెళ్లి గురించి అందరూ అడుగుతున్నప్పుడు ఆయన సమాధానంగా చెప్పే మాట 'ఆ ఒక్కటీ అడక్కు'. నిజానికి పెళ్లి గురించి అందరూ చాలా తేలిగ్గా అడిగేస్తారు కానీ.. తీసుకున్నవారు దాన్ని చాలా పెయిన్ ఫీల్ అవుతారు. ఆ కుటుంబంలో కూడా అదో బాధలా వుంటుంది. ఇందులో ఆ ఎమోషన్‌ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. ఇందులోని కామెడీ, ఎమోషన్ ఆడియన్స్‌ని హత్తుకునేలా వుంటాయి.

ప్రత్యేకంగా సందేశంలా వుండదు కానీ.. పెళ్లి ఎప్పుడు? అని అడగడం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం వుంటే చూసి పెట్టండనే ఆలోచనని రేకెత్తించేలా ఈ సినిమా వుంటుంది. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో కూడా చూపించే ప్రయత్నం చేశాం. నరేష్ గారిని అమ్మి రాజుగారి ద్వారా కలిశాను. అప్పటికే ఆయన నాలుగు సినిమా లతో బిజీగా వున్నారు. కామెడీ కథ అనేసరికి మొదట అంత ఉత్సాహం చూపించ లేదు. అయితే నేను కథ చెప్పడం మొదలుపెట్టాను. ఫస్ట్ హాఫ్ విని షేక్ హ్యాండ్ ఇచ్చి 'ఈ కథ మనం చేసేద్దాం' అన్నారు. నాలుగు సినిమాల్లో రెండు వెనక్కి పెట్టి ఈ సినిమా ముందుకు తీసుకొచ్చారు. అంతలా ఈ కథ ఆయనికి నచ్చింది. ఇందులో కామెడీతో పాటు చాలా మంచి ఎమోషన్ వుంది. నరేష్‌గారి క్యారక్టరైజేషన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్ష కులని అద్భుతంగా అలరిస్తాయి. ఫారియా పాత్ర ఇందులో చాలా కీలకంగా వుంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలువు తిరుగు తుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ వుంది. ఇందులో తన పాత్రని చాలా అద్భుతంగా చేసింది. సినిమాకు చాలా హెల్ప్ అయ్యింది. సమాజంలో జరిగే సంఘటనల స్ఫూర్తి వుంది. నా ఫ్రెండ్స్ లో కొంతమందికి పెళ్లి కాలేదు. వారంతా ఒక వేడుకకు వచ్చినవుడు వేదికపైకి రాలేదు. కారణం అడిగితే.. అందరూ పెళ్లి గురించి అడుగుతారు. వారికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక రాలేదని చెప్పారు. అది నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. వాళ్ళ పెయిన్ ని ఫీలయ్యాను. అలాగే మ్యాట్రిమోనీకి సంబధించిన సంఘటనలు, పేపర్ లో వచ్చే కొన్ని వార్తలు కూడా ఆశ్చర్యపరుస్తుంటాయి. వీటన్నిటికీ ఫిక్షన్ జోడించి ఈ కథ చేయడం జరిగింది.

# మే 31న గం..గం..గణేశా



బేబి వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా గం..గం..గణేశా. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఇవాళ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. మే 31న గం..గం..గణేశా సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. గం..గం..గణేశా రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. కొండ అంచున నిలబడి ఉన్న హీరో ఆనంద్ గన్ ఫైర్ చేసినప్పుడు ఆ గన్ నుంచి గులాబి రేకలు వస్తున్నట్లు పోస్టర్ డిజైన్ చేశారు. సరికొత్త కంటెంట్ తో ఈ సమ్మర్ లో అన్ని వర్గాల ఆడియెన్స్ ను గం..గం..గణేశా ఎంటర్ టైన్ చేయనుంది.

# 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్'లో మా ఊరి పొలిమేర 2

టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ ఫిలిం సిరీస్ గా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది మా ఊరి పొలిమేర. ఈ సిరీస్ లో వచ్చిన రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. 2023 నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకొచ్చిన మా ఊరి పొలిమేర 2 సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఈ సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇప్పుడీ సినిమా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ 2024లో మా ఊరి పొలిమేర 2 అఫీషియల్ సెలక్షన్ అయ్యింది. రేపు ఢిల్లీలో ఈ ఈవెంట్ ఘనంగా జరగనుంది. మా ఊరి పొలిమేర 2 సినిమాను గౌరు గణబాబు సమర్పణలో శ్రీ కృష్ణ క్రియేషన్స్



బ్యానర్పై గౌరీ కృష్ణ నిర్మించారు. ఈ సినిమాకు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రవి వర్మ, రాకేందు మౌళి, చిత్రం శ్రీను, సాహిత్య దాసరి ప్రధాన పాత్రల్లో నటించారు. ఊహించని ట్విస్టులతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఈ సినిమా థియేటర్స్ లో బ్లాక్ బస్టర్ కలెక్షన్స్ సాధించడమే కాదు ఆహాలో స్ట్రీమింగ్ అవుతూ అక్కడ కూడా మంచి ఆదరణ పొందింది.

# గుట్టు చప్పుడు టీజర్ లాంచ్



డాన్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై బ్రహ్మాజీ కుమారుడు సంజయ్‌రావ్'ఆయేషాఖాన్ జంటగా, హను'మేన్ చిత్రంతో పాన్ ఇండియా సంగీత దర్శకుడిగా మారిన గౌర హరి సంగీత సారథ్యంలో మణీంద్రన్ దర్శకత్వంలో డా లివింగ్స్టన్ నిర్మిస్తున్న రొమాంటిక్ మాస్ యాక్షన్ లవ్, ఎంటర్టైనర్ గుట్టు చప్పుడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం టీజర్ను తాజాగా సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ ఆన్లైన్లో విడుదల చేశారు. అనంతరం ప్రసాద్ల్యాబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ నటులు బ్రహ్మాజీ తన చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో బ్రహ్మాజీ మాట్లాడుతూ... టైటిల్కు తగ్గట్టుగానే ఈ చిత్రాన్ని గుట్టు చప్పుడు కాకుండా షూటింగ్ చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకూ పూర్తయినట్టు ఉంది. టీజర్ను సాయి దుర్గాతేజ్ ఆన్లైన్లోను, నేను ఆఫ్లైన్లోను విడుదల చేయడం సంతోషంగా ఉంది. మా అబ్బాయి నటిస్తున్న 3వ సినిమా ఇది. మంచి నిర్మాత, టెక్నీషియన్లు కుదిరారు. భారీ బడ్జెట్తో తీశారు. దర్శకుడు కూడా తీసిన కంటెంట్ను మళ్లీ చెక్ చేసుకుంటూ జాగ్రత్తగా ఈ సినిమా చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.